(శ్రీ) జె. వెంగళరావు:—వెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద 8,200 మంది అభ్యర్థుల సెలక్సన్ జరిగింది. దాంట్లో 15 మంది హైదరాబాదు,

సికింద్రాబాదు పట్టణాల నుంచి, 1700 వందల మంది 14 జిల్లాల నుంచి తీసుకోవడం జరిగింది. దీనికోసం 76 లక్షల రూపాయలు గ్రాంటు వచ్చింది. దాంట్లో 20 లక్షల రూపాయలు హైర్ పర్చేజ్ మెషనరీ కోసం కేటాయించడం జరిగింది.

(శ్రీ ఎ. శ్రీరాములు :—1971 వ సంవత్సరంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంటు కార్పొరేషన్ జాయింటుగా ఇంటెన్సివ్ కేంపేన్ ఒకటి హైదరాబాదులో కండక్టు చేశారు. దీనిఫలితంగా ఎవరికైనా హైర్ పర్చేజ్ మీద మెషినరీ ఏమైనా సప్లయి చేశారా? ఆ సమాచారం ఉందాండి ?

(శ్రీ జె. వెంగళరావు :—ఇది వేరే స్కీము దీని మీద కూడా సప్లయి చేశారు కొంత మందికి. ఎంతమంది చేశారు అనే లిస్టు నా దగ్గరలేదు.

(శ్రీ వి నాగేశ్వరరావు :—నిరుద్యోగులైన ఇంజనీర్లు ఆగ్రికల్చర్ చదివిన గ్రాడ్యుయేట్లు ఆగ్రో ఇండస్ట్రీస్‌లో ట్రాక్టర్ల కోసం పెట్టుకుంటే వాళ్ళ ఆప్లికేషన్స్ నిరాకరించిన మాట వాస్తవమేనా ?

(శ్రీ జె వెంగళరావు : — అది మాణిక్యరావు గారిని అడగాలి, నన్ను కాదు.

SETTING UP A PLANT FOR THE MANUFAGTUR OF SEAMLESS TUBES AT HYDERABAD

335—

*721 Q.—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether the Department of Atomic Energy is setting up a plant at Hyderabad for the manufacture ot seamless tubes ;

(b) if so whether the licence has been obtained ;

(c) whether the site has been selected ;

(d) the estimated cost of construction of the project ; and

(e) the employment potential of the project after completion ?

Sri J. Vengal Rao :—(a) Yes Sir.

(b) and (c) The Nuclear Fuel Complex located at Cherlapalli near Hyderabad, as a unit of the Department of Atomic Energy has already obtained the licence.

(d) The estimated cost of the project is Rs. 4.12 crores.

(e) 140 persons.

HANDING OVER OF SPINNING MILLS AT NIRMAL AND TIRUPATHI TO TEXTILE CORPORATION OF INDIA

336—

*900 Q.—Sarvasri Nallapureddi Srcenivasulu Reddy, and Vanka Satyanaaayana :—Will the hon. Minister for Industries be Pleased to state ;

(a) whether there is any proposal to hand over the spinning Mills at Nirmal and Tirupathi to the Texlile Corporation of India ;

(b) the reasons for the said proposal ;

(c) the amount of loss sustained by the said Mills every year ;

(d) the reasons for such losses ; and

(e) whether the said spinning Mills are running on Co-operative basis ?

Sri J. Vengal Rao :—(a) Yes Sir.

(b) The proposal is to enable re-opening of these mills which are closed now and which cannot be taken over and run efficiently by private management.

(c) Nataraj Spinning and Weaving Mills, Nirmal

Year	Rupees in lakhs
1965	0.40
1966	0.68
1967	2.90
1968	8.15
1969	5.40

Tirupathi Cotton Mills Limited, Renigunta.

Year	Rupees in lakhs.
1966	9.57
1967	18.53
1968	22.67
1969	18.91
1970	6.00

(d) Inefficient management was the main reason for the losses.

(e) No, Sir.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ఇన్ ఎఫిషియంటు మేనేజ్‌మెంటు అన్నారు ఆ మేనేజ్‌మెంటు మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసి ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

(శ్రీ) జె. వెంగళరావు :—ఆది ప్రయివేటు మేనేజ్‌మెంటు. మనకు సంబంధం లేదు. ప్రయివేటు మేనేజ్‌మెంటు, కూడా లోను తీసుకొని కొంత గవర్నమెంటు గ్యారంటీ కూడా ఉండి ప్రయివేటు మేనేజ్‌మెంటు వారు నడిపారు. వారు సరిగా మేనేజ్ చేసుకోలేదు. నష్టాలు వచ్చాయి. ఆది క్లోజు అయింది. గవర్నమెంటు ఎంక్వయిరీ కమిటీ వేశాము. కమిటీ వారు దాన్ని గవర్నమెంటు తీసుకోవాలని రిపోర్టు ఇచ్చారు.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ప్రభుత్వం గాని ప్రభుత్వం క్రింద ఉన్న సంస్థలు గాని దీనికి పెట్టుబడి అసలు పెట్టలేదా ? ఆ పెట్టుబడి పరిస్థితి ఏమిటి ?

(శ్రీ) జె. వెంగళరావు :— ప్రతి యూనిట్‌కి ప్రతి ఇండస్ట్రీకి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, బ్యాంక్స్ 60, 70 శాతము లోన్స్ ఇస్తాయి. గవర్నమెంటు కూడా కొంత గ్యారంటీ ఉంటుంది. ఆ ఇండస్ట్రీని ఎక్‌కరేజ్ చేయడానికి. డైరెక్టు పెట్టుబడి కాదు అది.

(శ్రీ) విజయశిఖామణి (తిరుపతి) :—తిరుపతి కాటన్ మిల్స్ ప్రతిసారి తీసుకుంటాము అంటున్నారే గాని పళ్ళ తరబడి అట్లాగే ఉంది. అది ఎప్పుడు తీసుకుంటారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—తీసుకోవాలనే ఆలోచన ఉంది. కాని మన స్టేటు గవర్నమెంటు వేరు 18, 14 లక్షల చాలా కట్టాలి. డబ్బు కోసం ఆలోచిస్తున్నాము. బడ్జెటు అయ్యాక అది డిసిషన్ తీసుకుంటాము.

(శ్రీ) వి. (శ్రీకృష్ణ :—సెక్ట్సయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళకు హాండోవర్ చేయదలచుకున్నాము. ఇది చాలా రోజుల నుంచి మూత బడింది. చాలమంది నిరుద్యోగులు అయ్యారు. ఇదివరకు తీసుకున్నవి బాగా ప్రాఫిట్ మీద నడుస్తున్నాయి. డి. ఐ. ఆర్. వరంగల్ ది కూడాను. కాబట్టి మనం ఇంకో చోట నుంచేనా డబ్బు తీసి వెంటనే నెల్లిస్తే అవి పనిలోకి వస్తాయి కాబట్టి ఎప్పుడో ఆలోచిస్తాము అనే బానికంటే ఇన్ని రోజుల లోపల చేస్తామని ఏదైనా వాగ్దానం చేయగలుగుతారా ?

(శ్రీ) జె. వెంగళరావు —ఎప్పుడో ఆలోచిస్తామని అనలేదండి. అది తీసుకోవాలి అని నిర్ణయం అయింది. నిర్మల్ నటరాజ మిల్స్‌కి కూడా తెలంగాణా రీజినల్ కమిటీ వారు 11½ లక్షలు రిలీజ్ చేశారు. వెంటనే నేషనల్ సెక్ట్సయిల్ కార్పొరేషన్‌కి ప్రపోజ్ చేశారు. బహుశా ఒక నెల రోజుల లోపల మేనేజ్‌మెంటు తీసుకోడానికి రెడీగా ఉన్నారు. తిరుపతి దానికి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుని అడిగాము. బడ్జెటు అయిన తర్వాత అది వస్తే నిర్ణయం తీసుకోవాలి. డబ్బు మనకు రావడంతోనే మనం వ్రాయడంతోనే వారు స్వాధీనం చేసుకుంటారు.

(శ్రీ) ఓంకార్ :—దాన్ని సెక్ట్సయిల్ కార్పొరేషన్‌కు అప్పగించిన తరువాత వరంగల్ అజంజాహి మిల్లు మాదిరిగానే పాత మేనేజిమెంటు వారికే తిరిగి మేనేజ్‌మెంటు అప్పగించారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—పాత మెనేజిమెంటుకి ఎందుకు యిచ్చారు. వారు వేరే ఐ. ఏ. ఎస్ ఆఫీసర్‌ను అప్పాయింటు చేసుకున్నారు.

(శ్రీ) డి. వెంకటేశం :—తిరుపతి కాటన్ మిల్స్ రివైవల్ చేయాలి అంటే సుమారు ఎన్ని లక్షల రూపాయలు పెట్టుబడి కావాలి ? మీరు సెక్ట్సయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారితో ఏమి సంప్రతింపులు జరిపారు ? ఇప్పుడు ఎంత పెట్టుబడి పెడితే అది రివైవ్ అయే అవకాశం ఉంది ? ప్రభుత్వం ఏమి పరిశీలన చేస్తున్నారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఏ ప్రయివేటు మేనేజిమెంటు మిల్లు అయినా మూతపడిపోతే ముందు ఏక్ట్ ప్రకారం మనం ఎంక్వయిరీ కమిటీ వేయాలి. ఇండియా ప్రభుత్వము ఎంక్వయిర్ చేసిన తరువాత దాన్ని ఎట్లా తీసుకోవాలో ఒక రిపోర్టు ఇస్తారు. ఆ రిపోర్టు ప్రకారం తీసుకోవాలి. దానికి పెట్టనియిల్ గాని మనం గాని 27 లక్షల 82 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాలి. దాంట్లో 49 శాతం మనం పెట్టాలి, 51 శాతం వాళ్లు పెట్టాలి. వారు తీసుకోడానికి సిద్ధముగా ఉన్నారు, బడ్జెటు అంతా కంప్లీట్ అయిన తరువాత మనం ప్రాను కోవాలి.

(శ్రీ) వి. సత్యనారాయణ :—మిస్-మేనేజ్ మెంటువల్ల 5 లక్షలు మొదలు 21 వరకు నష్టం వచ్చిందని చెప్పారు. ఇది కేవలం మిస్-మేనేజ్ మెంటువల్ల కాదా దీనిలో మిస్ అప్రొప్రియేషన్ కూడా ఏమైనా ఉందా ? 20 లక్షల రూపాయలు బకాయి ఉన్నప్పుడు కూడా కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా మీరు అక్కడ గరివిడి మైన్స్‌కి కనెషన్ ఇచ్చారు, అక్కడ కొన్ని వేల మంది వర్కర్స్ నిరుద్యోగులు అయ్యారు, వీళ్ళ విషయంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు.

(శ్రీ) జె. వెంగళరావు :—శ్రద్ధ వహించడం లేదండి. ఇక్కడ రెండు మిల్లులతో 15 వందల మంది నిరుద్యోగులు అయ్యారు దాని దృష్టితోనే గవర్నమెంటు డైరెక్టు రెస్పాన్స్‌బిలిటీ తీసుకొని చేక్ ఓవర్ చేయాలి. గరివిడిది అది పెద్ద కన్సర్న్. అందువల్ల ఒకసారి మేనేజిమెంటుకి చాన్స్ ఇచ్చి, వారు చేయక పోతే అప్పుడు దాన్ని ఆలోచిస్తాము. ఇది మేనేజిమెంటుకి చాన్స్ ఇచ్చినా నడపలేరని గవర్నమెంటు ఆఫ్ ఇండియా రిపోర్టు ఉంది. అందువల్ల మనం తీసుకోవచ్చును.

UPGRADING KUPPAM PANCHAYAT AS MUNICIPALITY

337—

*178 Q.—Sri D. Venkatesam : Will the hon. Minister for Municipal Administration be pleased to state ;

(a) what is the population of Kuppam, Major Panchayat in Chittoor District and its annual income ;

(b) whether the Kuppam Major Panchayat has got all facilities to be upgraded as a Municipality ;

(c) is it a fact, that the Government asked the opinion of the Kuppam Panchayat for upgrading the Panchayat into a Municipality; and

(d) if so, the reply of the Panchayat ?

The Minister for Municipal Administration (Sri M. Manik Rao)

(a) POPULATION : As per 1961 Census 10,162

As per the latest 1971 Census 10,813

INCOME : Average Annual Income. 1,31,239.50

(b) Besides lacking more urban characteristics for municipalisation, it mainly lacks in population requirements.

(c) and (d) The Collector, Chittoor has reported that the opinion of Kuppem panchayat is being called for and that it will be sent in dua couree.

(శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, 81 లోను పదివేలు చిల్లరి జనాభా అన్నారు. 1971 లో పదివేలు చిల్లర జనాభా అన్నారు. ఈ స్టేటస్టిక్సు చూస్తే మనకే ఆది యెంతవరకు క్లియర్ గా చేశారో; మనకే తెలుస్తోంది. ఎటువంటి జనాభు మీకే అర్థం అవుతుంది. ఎందుచేతనంటే 1961 లోను పదివేలు చిల్లరి జనాభా అన్నారు. 1971 లోను పదివేలు చిల్లరి జనాభా అంటున్నారు. ఇంత పాపులేషన్ అరికట్టిన ప్రభుత్వానికి ఎట్లా వందనాలు చేప్పాలో వాకు అర్థం కావడంలేదు. ఎందుచేతనంటే కలెక్టర్సు రిపోర్టు యిాజ్ ఎ వైడ్ అన్నారు. ఈ కలెక్టర్సు యొక్క రిమార్క్సులో యేమి చెప్పారు?

Sri M. Manik Rao :—We have to ask Collector s opinion if we want to change from Gram Panchayat to Municipalities. That is what we have asked.

(శ్రీ డి. వెంకటేశం :—కలెక్టర్స్ ఒపీనియన్ కాదు. అక్కడ ఉన్నటు వంటి గ్రామపంచాయితీ బోర్డు వారు పిట్లు ప్రపోజల్స్ పంపిస్తే అక్కరలేదని మునిసిపాలిటీస్ వారు వ్రాశారు. అది ప్రభుత్వానికి అందింది?

Sri M. Manik Rao :—Yes, Sir, we have received.

(శ్రీ డి. వెంకటేశం :—మనం ఎన్నో అవార్డులు యిస్తున్నాము. దానిలో దానిలో ఫామిలీ ప్లానింగు అవార్డు యేమైనా యీ పంచాయితీ స్టేటుమెంటు ప్రకారం యిస్తారా?

(శ్రీ యం. మానిక్‌రావు :—1971 కన్నా 81 లో యింకా తగ్గితే దీనికి అవార్డ్ యివ్వడానికి ఆలోచిస్తాము.

ALLOTMENT OF SITE AT RAJAHMUNDRY FOR R.T.C. BUS STAND

838—

* 644 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether any decision has been taken to allot the Municipal Stadium site at Rajahmundry, for R.T.C. Bus stand ;

(b) if so, whether some of the residents of Rajahmundry have conveyed their objection to the Government ; and

(c) the action taken thereon by the Government ?

Sri M. Manik Rao :—

(a) No, Sir.

(b) & (c) Does not arise.

(శ్రీ యమ్. వాగిరెడ్డి :—ఇమ్మడు ఎ.కు నో అన్నారు. డెసిషన్ తీసుకో లేదోమో కాని వాళ్ళ ఆర్.టి.సి. బస్‌స్టాండ్ కావాలనడం మునిసిపాలిటీవారు ఆబ్జక్షన్ పెట్టడం తర్వాత చేయడం యివి అన్నీ వాస్తవమా?

(శ్రీ ఎమ్. మాణిక్యరావు :—ఆది వాస్తవం ఉంది. కాని ప్రభుత్వం డిటైల్డ్‌గా ఎగ్జామిన్ చేసిన తర్వాత ఆర్. టి. సి. కావాలని చెప్పినప్పుడు వారు యీ సైటు తీసుకొని యింకొక సైటు యిస్తావన్నప్పుడు మునిసిపాలిటీ ఒప్పుకోలేదు. ఇవ్వడంలేదు.

Sri M. Manik Rao :—We are not giving that loan to the Corporation.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఇప్పుడు యీ మునిసిపాలిటీ పరియాప్‌లో ఉన్నటువంటి వేకెంట్ సైట్స్ యీ షైడ్ ఫీల్డు ఉంచకుండా ఉంచే భవిష్యత్తులోకూడా యివ్వకుండా ఒక స్టాండింగ్ ఆర్డర్ మీరు యిస్తారా? కారణం ఏమిటంటే స్పోర్ట్స్‌కు గాడ్యుయల్‌గా ప్రాముఖ్యం తగ్గిపోతుంది ఓపెన్ ఫీల్డు లేకపోవడంవల్ల. కాబట్టి ఓపెన్ ఫీల్డు ఎక్కడెక్కడయితే ఉన్నాయో ఆ ఆర్. టి. సి కాని యితర సంస్థలకు గాని యివ్వకుండా ఒక స్టాండింగు ఆర్డర్ యిస్తారా?

(శ్రీ ఎమ్. మాణిక్యరావు :— ఇప్పుడు మునిసిపల్ లిమిట్స్‌లోవున్న ఓపెన్ లాండ్స్‌ను పబ్లిక్ యుటిలైజ్ కోసం స్పోర్ట్సుకోసం పెట్టినాము.

Sri M. Manik Rao :—Some of the Municipalities have passed resolutions giving lease of 30-40 years. We have given some instructions to the Municipalities.

Export of Prawns to Foreign Countries

839—

* 683 Q.—Sri M. Nagi Reddy :— Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether prawns have been exported to foreign countries from our State during 1970-71 and 1971-72 ;

(b) if so, the total quantity of prawns exported and the amount of foreign-exchange earned during the above period ; and

(c) the Steps being taken by the Government for promoting the export of prawns ?

The Minister for Social Welfare (Sri M. V. Krishna Rao) :—
(a) Yes, Sir.

(b) & (c) A statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE VIDE ANWER TO CLAUSES (B) AND (C) OF L.A.Q.No. 683

(Starred) [* 839] By Sri M. Nagi Reddy, M.L.A.

(b) During the year 1970, a total quantity of 474.393 M. tonnes of prawns were transported to Madras and Kerala State for processing and export to foreign countries. No exports took place from any port in Andhra Pradesh. During the year 1971, a total quantity of 1072.283 M. tonnes of prawns were exported, out of which 50 tonnes were directly exported from Andhra Pradesh and the

ba'ance through Kerala and Madras States, The value of foreign exchange earned on account of these exports is estimated at Rs. 20 lakhs in 1970 and Rs. 50 lakhs in 1971. Rs. 11·54 lakhs represented the value of exports from our State during the year 1971.

(c) The following are the steps taken by the Government for promoting the export o prawns.

1. Recognising the scope for development of marine fisheries as an industry especially with an export orientation negotiations were carried on with reputed firms in trade and they were invited to establish industries in Andhra Pradesh.

2. To provide shore facilities for a larger number of fishing vessels. Government approached the United Nations Development Programme Organisation to take up extensive surveys of Andhra coast to examine the feasibility of constructing fishing harbours at suitable sites.

3. Government took up the proposal for construction of a big firheries harbour as an adjunct to the Outer harbour at Visakhapatnam and approached the Government of India for sanction. The matter is believed to be in an advanced stage.

4. Special schemes like (i) supply of indigenous fishing craft and nylon twine at subsidised rates have been formulated, (ii) inclusion of fisheries-issue of craft and nylon nets on loan under the small farmers' scheme in Visakhapatnam district. Other schemes (i) for supply of 45 mechavised boats with financial assistance from Agricultural Refinance Corporation and (ii) a special scheme for financing of supply of fishing craft and tackle by scheduled Banks (in Nellore District) have been formulated and are in an advanced stage for sanction and implementation (iii) The Department had introducedl nylon gill nets for catching prawns in northern districts of coasta-Andhra and is trying to extend to the southern districts also by demonstration and training for the benefit of fishermen there.

5. The processors were finding extremely difficulty to arrange their shipment from Andhra Ports regularly because vessels with refrigeration space do not call at these ports regularly. The Department have moved this matter with Ministries of Foreign Trade and Food and Agriculture in Government of India to arrange for ships with refrigerated space to call at Visakhapatnam and Kakinada.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ఈ స్టేటుమెంటులో మనకు యిక్కడ ఎక్స్‌పోర్టు ఫెసిలిటీస్ లేకపోవడంవల్ల మొత్తం ఆంధ్రా జిల్లాలోనే రొయ్యలన్నీ కూడా మద్రాసుకు కేరళకు ఎగుమతిచేసి అక్కడనుంచి మరల ప్రాసెస్ చేసినట్లు ఉంది. దానికి వీవో చర్యలు తీసుకుంటున్నాము అన్నా రేకాని స్పెసిఫిక్‌గా ఏమీలేవు కాబట్టి వెంటనే ఆ ఎక్స్‌పోర్టుకు కావలసినటువంటి ఫెసిలిటీస్ యిక్కడ ప్రోసెస్ చేయడానికి అని ఎగుమతి కావలసినటువంటి రెఫ్రిజరేటర్స్‌తో కూడినటువంటి స్టీమ్‌లాంచెస్ యివికూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :—విశాఖపట్టణం రేవులో యీ రెఫ్రిజరేటెడ్ ఫెసిలిటీస్ ఉన్నటువంటి షిప్ ఆగాలి అంటే రెండు వందల టన్నులు కావాలంటున్నారు. మనం 50 టన్నులకంటే ఎక్కువ పొడక్షన్ చేయలేకపోతున్నాము. అందుచేత ఆ రెండు వందల టన్నులు చేయడానికి యీ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ప్లాంటేషన్ ఫెసిలిటీస్ కూడా యింక్రీజ్ చేస్తున్నారు. ప్రైవేట్ కంపెనీలు చేస్తున్నాయి. ఈ మార్కెటింగ్ కమిటీస్ కూడా రెండు వందల టన్నులు కెపాసిటీ కలిగినటువంటివి పెట్టుకొని కట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది జరిగినప్పుడు మన షిప్స్ ఆపడానికి ప్రయత్నం చేస్తారు. మేము గవర్నమెంటు ఆఫ్ ఇండియనుకూడా అడిగాము. మాకు ఉన్నటువంటిది 50 టన్నులు అయినప్పటికి మేము షిప్ అక్కడ ఆపుచేసి 50 టన్నులు తీసుకు వస్తాయని చెప్పడం జరిగింది. దానిని గురించి కన్సర్న్డు మినిస్టర్ గారు తప్పకుండా పరిశీలన చేస్తామని అన్నారు.

(శ్రీ) సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా? యీ పార్ట్స్ ఎక్స్‌పోర్టు అనేది వందలకొలది టన్నులకొలది పంపుతున్నారు. అయితే యింటర్నల్ కన్‌సంప్షన్ దేశంలో వున్నవాళ్ళకు తినడానికి యిది ఏమైనా మిగిలిందా? ఆ తినడం యింటర్నేషనల్ కన్‌సంప్షన్ గూర్చి ఏమైనా ఆలోచనచేసి అది ఎక్స్‌ప్లోర్ చేశారా? ఆ ఎక్స్‌ప్లోర్ చేసిన దానిమీద సర్వులన్ వున్నదని ఎక్స్‌పోర్టు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నదా? లేకపోతే వాకు తెలిసిన విశాఖ జిల్లా నుంచి రెండు వందల టన్నులు పంపిస్తామంటున్నారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో మాకు కావాలంటే దొరికే స్థితే లేకుండా పోతోంది, యింటర్నల్ కన్‌స్పషన్ ఉందా? లేకపోతే ఎక్స్‌పోర్టు అనేదే ఉందా? ఈ విషయం ప్రభుత్వంవారు ఆలోచన చేస్తున్నారా?

(శ్రీ) ఎమ్ వి. కృష్ణారావు :—మనకు సముద్రంలో చాలా రొయ్యలు దొరుకుతున్నాయి. అయితే పట్టడానికి అవకాశాలు కావాలి. అందుకని అవి ఇంప్రూవ్ చేస్తున్నాము. అవి ఇంప్రూవ్ అయినకొద్ది అవి ఎక్కువ పెట్టుకోవచ్చును పట్టుకున్నా వాటిని ఇక్కడ ఉపయోగించవచ్చు, ఫారిన్ పంపుకోవచ్చు.

(శ్రీ) సి హెచ్. పరశురామనాయుడు :—ముందు ఇంటరనల్ కన్‌సంప్షన్, యిక్కడ వున్నవాళ్ళకు కాకుండా ఎక్కడకో పంపించి డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. ఫుడ్ చాలదు అంటారు. యిదంతా వుంది. ఇదిపుత్ లో భాగము దానిని ఎక్స్‌పోర్ట్ చేయడం పనా? లేకపోతే యింటర్నల్ కన్‌సంప్షన్ చూడడము పనా?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :— యిక్కడ అమ్మితే ఖరీదు తక్కువ. ఎక్స్‌పోర్టు చేయమని ఒకవైపు ఆందోళన, ఎక్స్‌పోర్టు చేస్తే ఖరీదు ఎక్కువ అయిపోతుందని మాకు దొరకడంలేదు అంటే ఎట్లాగ? అయితే మనం చేయవలసింది ఏమిటంటే —ఎక్కువ రొయ్యలు పట్టడానికి అవకాశాలు కలగచేయాలి. దాని కోసము యీ స్కీమ్సు యెక్కువ చేస్తున్నాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—యిప్పుడు కొన్ని ఈ ప్రైవేటు బ్యాంక్సుకు ఇన్వెస్ట్ చేసినట్లుగా యిక్కడ డెవలప్ మెంటు కోసం యిండస్ట్రీ అని చెప్పారు. వీళ్ళ అమ్మకం రేటు బట్టి వాళ్ళు విమానాలమీద ఎగుమతి చేసినాకూడా గిట్టుబాటు అవుతుంది. అంత ధర యితర దేశాలలో వున్నప్పుడు ప్రభుత్వం ఆ లాభం సంపాదించడానికి అవకాశం ఉందా ?

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ప్రభుత్వంకూడా పబ్లిక్ రంగంలో దానిని యింప్లిమెంట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. అయితే యిది క్రొత్తగా యింప్లిమెంట్ చేస్తున్నటువంటి యిండస్ట్రీ కాబట్టి మన ప్రైవేటువాళ్ళకు కూడా దానికి స్కోప్ యివ్వడం జరుగుతుంది. మనం కేపిటల్ పెట్టేటటువంటి స్థితిలో లేము. అందుచేత ప్రైవేటు వాళ్లను కూడా ఎంకరేజ్ చేయడం జరుగుతుంది అయినప్పటికి పబ్లిక్ రంగంలోకూడా వేరే కార్యక్రమాలు చేస్తున్నాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను అడిగిన ప్రశ్న ఎగుమతి విమానాల మీద ఎగుమతి చేసినా కూడా వారికి చాలా లాభాలు వస్తాయి. అది కూడా ఆలోచిస్తున్నారా ? విమానాల మీద ఎగుమతి చేయడానికి యిప్పుడు కూడా చేస్తున్నారా ? అందుకని ఎగుమతి విషయంలో ప్రభుత్వం తీసుకొని ఆ వచ్చే ఫారిన్ ఎక్స్చేంజ్ లాభం అంతా కూడా మన గవర్నమెంటు పొందడానికి ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా చేయడానికి అవకాశం ఉంటే దానిని పరిశీలిస్తాము.

(శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :— అధ్యక్షా, యీ ప్రాన్స్‌కు ట్విన్ సిటీస్ లో చాలా డిమాండు ఉంది. కాని యిక్కడ ప్రజలకు అందుబాటులో లేవు. కాబట్టి విశాఖపట్టణం నుంచి యిక్కడికు సప్లయి చేయగలుగుతారా మినిష్టర్ గారు చెప్పాలి.

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఎక్కడ కావాలంటే అక్కడ సప్లయి చేయడానికి ప్రొడక్షన్ పెరిగిన తొలది ఎక్కడ కావాలంటే అక్కడ సప్లయి చేయవచ్చు. దానికి అభ్యంతరం లేదు.

(శ్రీ జి. సూర్యనారాయణ :—ఉన్న ప్రొడక్షన్‌లో ట్విన్ సిటీస్‌కు అక్కడ నుండి పంపగల్గుతారా ?

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వస్తున్నాయి. అయితే డిమాండు ఎక్కువగా ఉంది. దాని డిమాండు మీట్ కావాలంటే మనం కేపస్ ఎక్కువ చేసుకోవాలి. అదీ చూస్తాము.

(శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—రాను రాను యీ ప్రాన్స్‌కు డిమాండు యెక్కువ అవుతున్న దృష్ట్యా అమెరికాలో యిది బ్రీడింగ్ చేయడానికి వాళ్లు ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నారు. ఆ విధంగానే యిన్‌లాండ్ బ్రీడింగ్ ఆఫ్ ప్రాన్స్. డాూూ మనం రీసెర్చి చేస్తామా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఇది సముద్రంలో అయితే మామూలుగా చాలా గ్రౌండ్స్ ఉంటాయి. ఆ గ్రౌండ్స్‌ని బట్టి చాలా రొయ్యలు, గొర్రెల మందలలాగా ఒక్కసారి వచ్చే పరిస్థితులు ఉంటాయి. మనం ఇక్కడ చిన్న చిన్న పాండ్స్‌లో చేయాలి అంటే కష్టం. చేపలు పెరిగితే పెరగవచ్చునుగాని రొయ్యలు పెరగాలంటే కష్టం. అయినా దానిని గురించి తీసెర్చి చేస్తాము.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం-ఏ) :—అసలు ఎవరైతే వృత్తిమీద ఆధారపడుతున్నారో వారికోసం ఉపయోగపడుతుంది అనేది ప్రభుత్వం యొక్క సంకల్పం. అయితే ఇక్కడ జరిగేది జాలరుదగ్గర కొనేది ఒక్క కే. జి. 30 రూపాయలు, కొన్ని చోట్ల 35, 40 రూపాయలు ఉన్నది. ఇది తిరుపతి వెళ్ళి 60 రూపాయలకు అమ్ముతున్నారు. రమారమి ఈ వృత్తిమీద ఆధారపడినవారు 15, 20 రూపాయలు సంపాదిస్తున్నారు. వలలు ఇస్తున్నారు. వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. తక్కువ ధరకి ఈ రొయ్యలను కొంటున్నారు. అది ప్రభుత్వానికి తెలుసునా ? దీనిమీద ఏమి ఏర్పాటు చేస్తున్నారు. ఇదివరకు రొయ్యలు ఒక రూపాయికి 5, 6 దొరికేవి. ఒకటి 1-25 కి, 1-50 కి ఒక రొయ్యి దొరికేది కూడా కష్టం అయింది. మన దేశంలో ఉన్న తిండి మనం తింటూ మనకు ఆదనంగా ఉంటే ఇతర దేశాలకు పంపించేటట్లు చూడడం ప్రభుత్వ కర్తవ్యం.

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—ఫిషర్‌మన్‌కి ఎక్కువ ధర కావాలని కదా మీరు అడిగేది. ఎక్కువ ధర వచ్చింది. ఇంకా ఎక్కువ ధరకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. సన్యాసిరావు :—ఫిషర్‌మన్ కాదండి. ఫిషర్‌మెన్ ఒక భాగం. దేశ ప్రజలు మరొక భాగం. ఈ రెండిటినీ సమన్వయం చేసే బాధ్యత ప్రభుత్వానికి లేదా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—రెండూ సమన్వయం చేయవచ్చు. దానికే ముంది.

శ్రీ సి. దాస్ :—రొయ్యలకు, కప్పలకు ఏమీ తేడా లేదనుకుంటాము. కప్పలకు ప్రయివేటు ఫర్మ్ వుంది. అది ఇప్పుడు ఏ కారణంచేతనో నిలిపివేసినారు. దాని ఎక్స్‌పోర్టువల్ల చాలా ఎక్స్‌చేంజి మనకు వస్తూఉండేది. ఎక్స్‌పోర్టు మినిస్టరు సోషల్ వెల్ఫేర్ మినిస్టరు శ్రద్ధచేసి దానిని నడిపేదానికి ప్రయత్నిస్తారా? ఇప్పుడు అది ప్రభుత్వం స్వాధీనంలో ఉంది.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కప్పల సమస్య లేదండి.

శ్రీ వెంకటరావు :—మా జిల్లాలో నిజాంపట్టణం అని ఉంది. అక్కడ చేపలువలె ప్రాను ఎక్కువ దొరుకుతుంది. ఆ క్కడ ఎగుమతి సదుపాయాలు లేక చందోలు అనే మార్కెటులో ఒక రూపాయల ప్రాను ప్రతి శుక్రవారం అమ్ముతున్నారు. రోడ్డు సరగాలేదు నిజాంపట్టణంనుంచి హైదరాబాదురోడ్డు వేయాలని ఆలోచనకూడా ఉంది. అటువంటిది చేసి సౌకర్యం కలగజేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అంతా సర్వే చేయడం జరిగింది. 40 లక్షల స్కీము ఒకటి ఇండియా ప్రభుత్వం పరిశీలనలో ఉంది. అది మంజూరు కాగానే అక్కడ డెవలప్ మెంటు చేపడతారు.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—రొయ్యలు ఎక్కువ ఉన్నాయని చెప్పారు. మార్కెట్ కి మేముపోతే రొయ్యలే దొరకవు. ఎప్పుడైనా దొరికినా ఒక కిలో గ్రాము పదిరూపాయలు. అదికూడా బ్లాకులో అమ్ముతున్నారు. ఇక్కడ వెనిగళ్ళ సత్యనారాయణగారు మినిస్టరుగా ఉన్నపుడు పిక్ స్కిమ్స్ ఎక్స్‌పోర్టు చేయాలని ఒక స్కీము తీశారు. ఆ ఉద్దేశము ఏమైనా ఉందా ? ఆ స్కీము పోయినట్టేనా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఏమోనండి. ఆ స్కీము ఏమిటో పరిశీలించాలి.

శ్రీ నాగిరెడ్డి :—ఈ స్టేటుమెంటులోనే ఇచ్చారు. Export orientation negotiations were carried on with reputed firm in trade and they were invited to establish industries in Andhra Pradesh అని. సవ్యసాచిరావు గారు చెప్పినట్లు ఒకపైపున విపరీతమైన లాభాలు మధ్య వాళ్లు కాజేస్తున్నారు. కాబట్టి ఇతరులను తీసుకురావడం కాకుండా ప్రభుత్వమే దానిని సెట్టి వేయవచ్చును. ఫారిన్ ఎక్స్‌చేంజిలోనుంచి ఈ వృత్తిలో ఉన్నవాళ్లకి ప్రభుత్వం ఏమి సహాయం చేస్తోంది.

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—ప్రభుత్వముకూడా దీని విషయంలో చాలా బాగ్రత్తగా కార్యక్రమాలు జరుపుతూ ఉందండి. కాని మనం దానికి కావలసినంతగా ఎక్స్‌పాండ్ చేయడానికి మనదగ్గర సోర్సెస్ లేకపోవడం మూలాన్న ప్రయివేటు వారికికూడా కొంత ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. మనకి వనరులు వచ్చినపుడు ప్రస్తుత పరచి ప్రయివేటువారిని తగ్గించవచ్చును.

శ్రీ డి. వెంకటేశం :—ఇప్పటికే రొయ్యలకొరత ఎక్కువగా ఉందని మంత్రిగారు సమాధానం చెప్పారు. ప్రభుత్వం దీన్ని డెవలప్ చేయడానికి ఏ ప్రణాళిక వేశారు. ఏ ప్రకారంగా దాన్ని డెవలప్ చేస్తారు. దాసుగారు కప్పలను గురించి అడిగితే సమాధానం చెప్పలేదు. కప్పలకు మంచి డిమాండు ఉందికదా వానివల్ల ఎంత ఎక్స్‌చేంజి వస్తోంది ? రొయ్యలను డెవలప్ చేసేదానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోంది ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఈ స్టేటుమెంటులో ఉన్నాయి దానికి ఇంకా వివరాలు కావాలంటే చెప్పగలం. ఫ్రాగ్ లెగ్స్‌నుగురించి సభ్యులు శ్రద్ధ చూపుతున్నారు కనుక దానిమీద పరిశీలన చేస్తాము.

శ్రీ సి. హెచ్. వెంకటరత్నం (సంపర) :—మధ్యదళారీలు ఎక్కువగా ఉండి వాళ్ల లాభాలు పొందుతున్నారు. డైరెక్టుగా జాలర్లకు ఏమీ లాభము అందడంలేదు, కనుక ఫిషర్‌మన్ ఉన్న గ్రామాల్లో మార్కెటింగ్ సొసైటీస్ పెట్టి వాటిద్వారా అమ్మిస్తే కొంచెం ఎక్కువ లాభం కలుగుతుందేమో ఆలోచిస్తారా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :—ఆలోచిస్తున్నామండి.

(శ్రీ) వి. సత్యనారాయణ :—ఎక్కువ రొయ్య మన సముద్ర తీరాల్లో ఉందని తెలిసింది. బిర్లాలు, టాటాలు, శ్రీరామ్ కంపెనీ వీటిమీద కోట్లకొలది సంపాదిస్తున్నారు. అందుకని సెంట్రల్ గవర్నమెంటుని మన ప్రభుత్వం ఒత్తిడి చేసి మన రాష్ట్రప్రభుత్వం ఈ ఎక్స్‌చేంజి సంపాది స్తే మనకు అడ్వాంటేజిగా ఉంటుంది కాబట్టి ఎక్స్‌పోర్టు మనప్రభుత్వంద్వారా చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :—చెప్పానుకదండి. అసలు మనప్రభుత్వం ద్వారా చెయ్యాలని కార్యక్రమం రూపొందించాము. మన దగ్గరఉన్న శక్తి చాలనందున ఇతరులు సహాయం చేస్తున్నారు. మనకు ఎప్పుడుఅయితే ఆర్థికస్థోమత కలుగుతుందో అప్పుడు మిగతావన్నీ వాటంతట అవి పోతాయి.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—చాళ్లు పట్టిన రొయ్యలలో 25 శాతము మనకు ఇవ్వవచ్చుకదా. ఆ కండిషన్‌మీదనే మన సముద్రతీరంలో వారు ఈ వేట ఆడడానికి పర్మిషన్ ఇస్తే మన స్టేటులోఉన్న కన్సమ్‌షన్‌కు ఉపయోగపడుతుంది. ఎగుమతికి ఉపయోగపడుతుంది. వాళ్ల కేచ్‌లో 25 శాతము రొయ్యలు మనం ఎందుకు డిమాండు చేయకూడదు ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :— వాళ్ల కేచ్‌లో మనం డిమాండు ఎట్లా చేస్తాము. కావలసిన టాక్స్ వేస్తున్నాము మనకు ఆదాయం వస్తుంది. మనకు వచ్చేభాగం ఎట్లాగూ వస్తుంది. ఫారిన్ ఎక్స్‌చేంజిలోకూడా మనకు వచ్చేది వస్తుంది. కేచ్‌లో తీసుకోవాలి అంటే అది వేరే సంగతి. వాళ్ళతో మనం పార్టనర్ కావాలి.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—స్టేటుగవర్నమెంటుకి అట్లాంటి ఆర్థికవనరులు లేకపోతే కేంద్రాన్నే ఇది తీసుకోమని చెప్పి మనం ఎందుకు ప్రతిపాదించకూడదు. ఫారిన్ ఎక్స్‌పోర్టుని వారు చెక్ చేయడానికి సెంటర్‌తో సంప్రతించారా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :—సంప్రతిస్తున్నామండి. నేనుకూడా వెళ్ళి సంప్రతించి వచ్చాను.

(శ్రీ) పి. వి. కె. రావు :—రొయ్యల మీద అందరికీ యిష్టం ఉన్నట్లుంది. ఇక్కడ అందరూ (శ్రీ) వైష్ణవులేనా ?

(శ్రీ) ఎం. వి. కృష్ణారావు :—పి. వి. కె. రావుగారు రోజూ కాకినాడలో రొయ్యలు తింటారని నాకు తెలుసును.

PRODUCTS OF EXPORT POTENTIALITIES OF THE STATE

340—

*939 Q.—Sri Vanka Satyanarayana :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether a detailed note on the products of export potentialities of the State was submitted to the Centre as required by it; and

(b) when did the Government send the note ?

Sri M. Manik Rao :—(a) The Government of India have not requested for any such note, nor the State Government have sent any such note to the Central Government.

(d) Does not arise.

(శ్రీ) వి. సత్యనారాయణ :—ఎక్స్‌పోర్టు పొటెన్షియల్ ఏ వస్తువులకు ఎంత ఉందో ప్రభుత్వానికి ఐడియా ఉందా ? లేకపోతే పరిశీలనచేసి ఎక్స్‌పోర్టు చేయడం కోసం ఫర్దర్ గా మార్గములను వెతకడానికి పిలవుతుందా ?

(శ్రీ) ఎం. మాణిక్ రావు :—గౌరవసభ్యులు అడిగిన రిపోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇండియన్ యినిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అండ్ ఎక్స్‌పోర్టు వారు సర్వే చేశారు. They have got highly technical people to survey. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రెండు లక్షల రూపాయల ఖర్చుతో సర్వే చేయించారు. We have surveyed the whele Andhra Pradesh. We have got two volumes.

(శ్రీ) డి. వెంకటేశం :—ఈ మధ్య కొంతమంది మంత్రులు విదేశాలు పర్యటించి వచ్చారు. వ్యవసాయానికి సంబంధించిన వస్తువులు మిర్చి, పసుపు, కొరియాండర్ వీటికి ఎగుమతి అవకాశం ఎంత ఉందో స్టడి చేశారు.

మిస్టర్ స్పీకర్ :—ఈ మధ్య ఎవరూ పోలేదు.

(శ్రీ) డి. వెంకటేశం :—నారపరెడ్డి గారు మంత్రిగా ఉండగా వెళ్ళారు. రిపోర్టు తయారు చేశారా ?

(శ్రీ) ఎం. మాణిక్ రావు :—ఆ రిపోర్టు తయారు అయినది. They have placed on the Table also. The copies are available in the Library. కె. వి. నారాయణరెడ్డిగారు విదేశాలకు పోయినారు. The whole report has been placed on the Table.

RICE MILLS ESTABLISHED UNDER CO-OPERATIVE SECTOR

341—

* 492 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Co-operation be pleased to state :—

(a) the District-wise number of Rice Mills established under Co-operative Sector in the State ;

(b) the capital made available by the Government to these mills for purchasing paddy ;

(c) the Mills that are functioning on profit; and

(d) the Mills that are running on loss?

The Minister for Co-operation (Sri B Subba Rao) :—(a) to (d) The answer is placed on the Table of the House.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు ఈ స్టేటుమెంటులో ఒక్కొక్క జిల్లాలో ఉన్నటువంటి కో–ఆపరేటివ్ రైస్ మిల్స్ గుంటూరులో 11, వెస్టు గోదావరిలో 11 యిట్లా యిచ్చారు. ప్రభుత్వం యిచ్చే వాటిలో చూస్తే పశ్చిమ గోదావరికి 87,50,000 రూపాయలు యిచ్చారు. అక్కడ 11 మిల్లులున్నవి. గుంటూరులో కూడా 11 మిల్లులు ఉన్నవి, అక్కడ 5 లక్షలు రూపాయలు మాత్రమే యిచ్చారు. ఈ విధముగా తేడాలున్నాయి. ఎందుకని అక్కడ కూడా ఎక్కువ చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం లేదు.... ...

మిస్టర్ స్పీకర్ :—అన్ని ప్రశ్నలు వేస్తే మంత్రిగారు ఏ విధముగా జవాబు చెప్పగలరు ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆ మిల్లు బిజినెస్ చేసిన దానినిబట్టి ఎక్కువ తక్కువలుంటాయి.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—ఈ 11 మిల్లులలో [గుంటూరులో] లాభం వచ్చినవి ఎన్ని ? మిగతా వాటికి ఏమి వచ్చినది ?

మిస్టర్ స్పీకర్ :—నష్టం వచ్చినవి.

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆ స్టేటుమెంటులో లాభం వచ్చినవి ఎన్నో, నష్టం వచ్చినవి ఎన్నో చూపబడినవి.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—గుంటూరులో నష్టం వచ్చినవా, పని చేయడం లేదా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—అధ్యక్షా, తక్కినవి మూత పడిన కారణం చేత చూపబడలేదు.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—ఆది కరెక్టు అన్నరు కాదు.

(శ్రీ) బి. సుబ్బారావు :—పని చేయనివి లిస్టులో తెలుపబడినవి.

(శ్రీ) వై. వెంకటరావు :—అధ్యక్షా, దాదాపు కో–ఆపరేటివ్ సెక్టారులో 140 మిల్లు కట్టించారు. 10–12 కంటె ఎక్కువ పని చేయడం లేదు. అన్నీ క్లోజ్ అన్నమాట. లక్షల ఖర్చు పెట్టి కట్టినది మూత వేసుకోడానికి కాదు. వాచ్‌మన్‌ను పెట్టి కాపలా కాయించకపోతే వస్తువులు పోతాయి. దాని గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నారు ?

(శ్రీ) బి. సుబ్బారావు :—అది మొట్టమొదటిలో మిల్లు పెట్టడం అప్పట్లో టెక్నికల్ సర్వే సరియైనది జరగకపోవడం, ఎక్కువ ధాన్యం ఎక్కడ పండుతుందో అలాంటి స్థలం చూసి పెట్టకపోవడం జరిగింది. అందువల్ల లాస్ జరుగుతున్న మాట వాస్తవం. దీని గురించి ఎస్. సి. డి. సి. స్టడీ టీము పంపించవలసినదిగా కోరినాము. వారు త్వరలో పంపిస్తున్నారు. పంపించిన తర్వాత వారు రిపోర్టు యిస్తే అది వచ్చిన తరువాత జాయంటు రిజిస్ట్రారుమ వేసి సూచనలమ అమలుపరచడానికి నిర్ణయం తీసుకుంటాం.

(శ్రీ) పి. రామచంద్రారెడ్డి :—81 మూసివేసినారు 44 నష్టం వచ్చినవి అన్నారు. మిగతా 600 సంగతి చెప్పలేదు. అవి ప్రారంభించక పోవడానికి కారణాలు ఏమిటి ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఎన్ని మిల్లు ఉన్నాయి, ఎన్ని పని చేయడం లేదు అనే వివరాలు స్టేటుమెంటులోనే తెలియపరచబడినవి. కొన్నిచోట్ల ధాన్యం దొరక్కపోవడం, పవరు సప్లయి లేకపోవడం మొదలైన కారణాలవల్ల పని చేయడం లేదు.

(శ్రీ) పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— పవరు సప్లయి ఉన్నప్పటికి చిట్టాపురంలో 2 లక్షలు ఖర్చు పెట్టినప్పటికి కనెక్షను తీసుకువచ్చినప్పటికి పని ప్రారంభించలేదు. దాని గురించి చర్య తీసుకుంటారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—తప్పనిసరిగా రిపోర్టు తెప్పించి పని జరిగేటట్లు చూస్తాను.

(శ్రీ) పి. వి. రమణ (అనకాపల్లి) :—ఎ. లో విశాఖపట్నంలో మూడు మిల్లులు యిచ్చారు. బి. సి డి. లు ఏమీ లేదు. ఎందుచేత ? ఆడినవా ? పొడక్షను జరుగలేదా ? ప్రొపోజబు స్టేజిలో ఉన్నవా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆ వివరాలు ప్రస్తుతం లేవు. ప్రత్యేక ప్రశ్న వేయండి.

(శ్రీ) పి. (శ్రీ)రామమూర్తి (నాగరికటకం) :— (శ్రీ)కాకుళం జిల్లాలో 6 మిల్లు స్థాపించడం జరిగింది. రెండు ప్రయివేటు మిల్లులు మిగతావి కూడా కనస్ట్రక్షను అయిపోయినవి. సివిల్ సప్లయిస్‌వారు ప్రయివేటు మిల్లువారినీ ఎంకరేజి చేస్తున్నారు. ఇదేదో ప్లాటులాగ ఉంది, మిగతా మిల్లును ఎందుకు ప్రారంభించకూడదు ?

(శ్రీ) బి. సుబ్బారావు :—అదే మనవి చేశాను. జాయంటు రిజిస్ట్రారు రిపోర్టు రావలసి ఉంది. స్టడీ టీమును కూడా కోరడం జరిగింది. అది వస్తుంది. వచ్చిన తరువాత వారి రిపోర్టు మీద ఏమి చేయాలో చర్య తీసుకొనడానికి ఆలోచిస్తాం.

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, గౌరవసభ్యులు (శ్రీ) రామమూర్తిగారు చెప్పివది ఒక విషయం కరెక్టు కాదు. సివిల్ సప్లయిస్‌వారు ప్రయివేటు మిల్లును ఎంకరేజ్ చేస్తున్నామన్నారు. అది సరికాదు. పొడ్యూసర్సు లెవీ మాశేశారు. మిల్లు లెవీ యివ్వలేక చాల మిల్లు క్లోజు అయినవి. ప్రయివేటు మిల్లును ఎంకరేజి చేస్తున్నామనే మాట నిజం కాదు.

(శ్రీ) ఎ. భాస్కరరావు :—సహకార మిల్లుల పట్ల ప్రొక్యూరుమెంటు లేదంటున్నారు. లెవీ లేదంటున్నారు. సహకార మిల్లులు ప్రయివేటు వ్యాపారస్థుల పోటీకి నిలవ లేకుండా ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దానికి ఏమి ఎరేంజిమెంటు చేస్తున్నారు ? లేక దానిని పాంతం వైండ్ అప్ చేసే విషయం ఆలోచిస్తారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ప్రభుత్వ దృష్టికి వచ్చింది. పరిశీలిస్తున్నాం.

(శ్రీ) వి. సత్యనారాయణ (పెనుగొండ) :— పశ్చిమ గోదావరి జిల్లాలో 11 మిల్లు ఉన్నాయి. దానిలో కేవలం నష్టం మీద నడిచినవి 2 ఉన్నాయి. లాభం మీద నడిచినవి 4 ఉన్నాయి. మిగతా 5 మిల్లు కనిపించడం లేదు.

(శ్రీ) బి. సుబ్బారావు :—ఇంకా పని చేయడం లేదు.

(శ్రీ) వి. సత్యనారాయణ :—30 లక్షలు నష్టం వచ్చిన మాడరన్ రైస్ మిల్ తాడేపల్లిగూడెంను తీసుకుపోయి నల్గొండలో చూపిస్తున్నారు. మాకు అర్థం కాకుండా ఉండడానికి అలా చేస్తున్నారనుకుంటాను.

(శ్రీ) బి. సుబ్బారావు :—పూర్తి వివరాలు తెప్పించి మరొకసారి మనవి చేస్తాను.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ (నుంగళగిరి) :—అధ్యక్షా, వివరాలు నిమయము కాదు. వెస్ట్ గోదావరి డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటి నుంచి నడిచే మిల్లు తాడేపల్లి గూడెం. ది నల్గొండ జిల్లాలో ఎందుకు పెట్టారు అని వంకా సత్యనారాయణగారు అడుగుతున్నారు.

(శ్రీ) బి. సుబ్బారావు :—పొరపాటున ప్రాయడము జరిగి వుంటుంది.

(శ్రీ) కె. వి. యస్. రాజు :—అధ్యక్షా, విశాఖపట్టణము జిల్లాలోని 3 మిల్లులు కూడా నడవడము లేదు. దిమ్మిలి మిల్లును ప్రయివేటు వారికి లీజుకు యిచ్చుకొనడానికి పర్మిషన్ యివ్వాలని గవర్నమెంటుకు అప్లికేషన్ పెట్టుకుంటే పెర్మిషన్ యివ్వాలేదు. కరెంటుకు మినిమం చార్జెస్ సొసైటి లోని డబ్బు ఆ మిల్లుకు జమ కడుతున్నారు. ఇట్లా 10 సంవత్సరములు వుంటే ఆ సొసైటి దివాళా తీస్తుంది. ధాన్యాన్ని ఆడించడానికి అవకాశము వుంటే ఆడించడము, లేకపోతే ప్రయివేటు వారికి యివ్వడము మంచిది. దానిమీద శ్రద్ధ తీసుకుంటారా?

(శ్రీ) బి. సుబ్బారావు :—తప్పకుండా తీసుకొంటామని మనవి చేశాను. దీనికి సంబంధించిన వుద్యోగులను పంపించి రిపోర్టును తెప్పించిన తరువాత ఏ చర్య అవసరమో అది తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ప్రావర్ ఎకనామిక్ సర్వే లేకుండానే ఈ మిల్స్‌ని కొన్ని చోట్ల పెట్టడము జరిగినట్టు మంత్రిగారు కమిట్ అయినారు. ఎకనామిక్ సర్వే చేయకుండా, సరియయిన జాగ్రత్త తీసుకోకుండా ఫేవరటిజమ్‌కి తావు యిచ్చి కొన్ని జిల్లాలలో మిల్లులను ఎస్టాబ్లిష్ చేసినందుకు కన్సర్నడ్ ఆఫీసర్ల మీద యాక్షను తీసుకొంటారా? ముందు ఇలాంటి తప్పు పనులు జరగకుండా వుండే దానికి చర్య తీసుకొంటారా?

(శ్రీ) బి. సుబ్బారావు :—జరిగిన లోటుపాట్లు తెలుసుకొని బాధ్యులయిన వారి పైన యాక్షన్ తీసుకొంటాము. ముందు జరగకుండా చూస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, మంత్రి గారు యిచ్చిన స్టేట్ మెంట్ ప్రకారము లాభము కంటే నష్టములో నడిచే మిల్స్ ఎక్కువ కనిపిస్తున్నవి. నష్టములో వుండే దానికి కారణాలను దర్యాప్తు చేయిస్తారా ? దర్యాప్తు చేయిస్తే ఆ ఎంక్వయిరీ రిపోర్టును బల్లమీద పెడతారా ?

(శ్రీ వి. సుబ్బారావు :—లాస్‌లో నడవడానికి కారణము మిల్లులకు ధాన్యము సరియయిన సరఫరా లేకపోవడము, పవర్ సప్లయి లేకపోవడము. సరియయిన దర్యాప్తు చేస్తున్నాము. ఆ రిపోర్టును అందరికి యిస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, దాదాపు 44 మిల్స్ లాస్‌లో నడుస్తున్నవి. లాస్‌లో వుండడానికి గల కారణాలను స్పెసిఫిక్‌గా ఎంక్వయిరీ చేయించారా ? ఆ ఎంక్వయిరీలో తేలిన అంశాల యొక్క వివరాలు యిక్కడ వుంచుతారా ? దానిలో మిస్ అప్రోప్రియేషన్ వున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవా ?

(శ్రీ వి. సుబ్బారావు :—వచ్చినవి. దానికోసమే జాయింట్ రిజిస్ట్రార్‌ని ఇన్‌స్పెక్షన్‌కు పంపాము. ఆ రిపోర్టు అందిన తరువాత పూర్తి వివరాలు సభ ముందు పెడతాను.

(శ్రీ వి. ఎల్లారెడ్డి (ఖందుర్తి) :—అధ్యక్షా, హుజూరాబాదు తాలూకా ఉప్పల గ్రామములో సహకార రైస్ మిల్లు వుంది. అది ప్రాఫిట్ వచ్చిన దానిలోను కన్సించడము లేదు. లాస్ వచ్చిన దానిలోను కన్సిండము లేదు. మాయమై పోయినదా ? లేక అమ్మాలనే ఆలోచన వున్నదా ? ఆ మిల్లును దీనిలోకి ఎందుకు తీసుకురాలేదు.

(శ్రీ వి. సుబ్బారావు :—అన్ని వివరాలతో స్టేటుమెంటు సభముందు ఉంది. ఏమి పని చేస్తున్నది తెలుపబడినవి. కొన్ని కట్టడము జరిగింది. కొన్ని పని చేయడము లేదు. పూర్తి వివరాలు అంద చేస్తాను అని మనవి చేశాను.

(శ్రీ వి. ఎల్లారెడ్డి :—కరీంనగర్ జోన్‌లో వున్న మిల్లు ప్రాఫిట్ లోను వుంది, లాస్ లోను వుంది. అంటే అక్కడ రెండు మిల్స్ వున్నవా ?

(శ్రీ వి. సుబ్బారావు :—చూస్తాను.

Sri V. Srikrishna :—"Beside the Government stood guarantee to the Food Corporation of India for a loan of Rs. 2 crores made available to the Andhra Pradesh State Co-operative Marketing Federation Ltd., for procurement of pady during 1970-71." అని ఇచ్చారు. దానిలో ఒక కోటి రూపాయల వరకు కృష్ణా జిల్లా లోనే యిచ్చారు. గవర్నమెంటు నిర్ణయించిన రేటుకు ధాన్యాన్ని ఆ కోటి రూపాయలతో కాని ఆ మిల్స్‌కు యిచ్చారా ? ఆ మిల్స్‌లో ఆడిన బియ్యాన్ని సేకరించి సొక డిపో లలో అమ్మిస్తారా ? ఆ డబ్బును ఎట్లా వినియోగించారు ?

(శ్రీ) బి. సుబ్బారావు :—పూర్తి వివరాలు లేవు. మరొకసారి మనవి చేస్తాను.

(శ్రీ) యస్. వెంకటరత్నానాయుడు (రాపూర్) :—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో 11 సహకార రైస్ మిల్స్ వున్నట్లు చూపించారు. ప్రొఫిట్‌లో రన్ అవుతున్నట్లు గాని లాస్‌లో రన్ అవుతున్నట్లుగాని చూపించడములేదు. అంటే నో లాస్, నో ప్రొఫిట్ పైనరస్ అవుతున్నావా ? లేక యిది మూసివేయబడినదా ?

(శ్రీ) బి. సుబ్బారావు —స్టేటుమెంటులో అన్ని విషయాలు ఉన్నవి అంతా అదనముగా వివరాలు కావలసివుంటే తెప్పించి యిస్తాను.

(శ్రీ) కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—అధ్యక్షా, కో-ఆపరేటివ్ రైస్ మిల్స్ ఎక్కువ నష్టము మీదనే వున్నట్లు కనిపిస్తున్నవి. ప్రయివేటు మిల్లర్స్ ఎక్కువ లాభాలు పొందుతున్నారు. ఏ కొద్ది మంది చేతుల్లోనో యీ ప్రజాభ్యనాన్ని వుంచి వారి పెత్తనాన్ని కొనసాగించే దానికంటే యీ మిల్స్‌ని ప్రయివేటు వ్యక్తులకు లీజుకు యిచ్చే దాన్ని గురించి ఆలోచిస్తారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—కొన్ని చోట్ల యివ్వడము జరిగింది. నష్టము ఎందుకు వస్తున్నదీ తెలుసుకోడానికి సరియయిన ఎంక్వయిరీ జరుగుతున్నది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత సభ ఎదుట పెడతాను అని మనవిచేశాను.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి (మునగోడు) :—అధ్యక్షా, నల్గొండలో ఊరు బయట సహకార రైస్ మిల్లును కట్టారు. అది అసలు నడవడములేదు. చాల డబ్బును యిన్వెస్ట్ చేశారు. డి. సి. యమ్. యస్. లు, కో-ఆపరేటివ్ సొసైటీలు నాన్ ఆఫీషియల్స్ పైన బాధ్యత పెట్టి నష్టము వస్తున్నవి అంటున్నాము. డెప్యూటీ రిజిస్ట్రారుకు తిక్కువ కేడర్ కాని ఆఫీసర్‌ను రెస్పాన్సిబుల్ చేసి వాటిని నడపడానికి ప్రయత్నము చేస్తారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—సహకార సంఘాలు అంటే నాన్ ఆఫీషియల్స్‌తో కూడిన సంస్థలు. సక్రమముగా జరగపోతే పరిశీలన చేద్దాము.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి :—పాలసీ మేటర్స్, ఫైనాన్సెస్ వరకు నాన్ ఆఫీషియల్స్ మీద వుంచి ఆడ్మినిస్ట్రేషన్ అంతా ఆఫీషియల్స్ మీద బాధ్యత పెట్టి నడపడానికి ప్రయత్నము చేస్తారా ? లేకపోతే కో-ఆపరేటివ్ సంస్థలు అంతా బూటకము, ఏమీ లేదు అనుకోనేది చిరస్థాయి అవుతుంది. అందువల్ల ఆఫీసర్లను రెస్పాన్సిబుల్ చేస్తారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆలోచిస్తాము.

Misappropriation of Funds in Different Branches of Chittoor Marketing Society

342—

*971 Q.—Sri D. Venkatesham :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that a sum of nearly five lakhs rupees was misappropriated by the Godowa supervisors of different branches of Chittoor Co-operative Marketing Society, Chittoor.

(b) whether it is a fact that surprise checks were made by the Officers of the Bank, at V. Kota' Kuppam, Kalikiri, Punganur, Nagiri and Chittoor branches of the society, and if so, the result of the surprise cheks and the amounts found to have been misappropiated in each Branch ;

(c) the names of the person responsible for the fraud and the action taken to recover the amounts ;

(d) who are the present Directors of the Society and the name of the Official Directors during the last ten years; and

(e) whether it is a fact that the present President and Vice-President of the societ have resigned their post. and if so, whether they have been accepted ?

The Minister for Co-operation (Sri B. Subba Rao) :—

(a), (b), (c), (d) and (e) The answer is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE–VIDE CLAUSES

(a), (b), (c), (d), and (e) OF L. A. Q. No. 971 (STARRED)[* 342]

(a) During 1971-72, a total amount of Rs 5, 73, 964-82 was found to be to recoverable from the Godown Inspectors concerned in respect of not only misappropriations but also towards value of deficits of stocks found in the branches and unauthorised credit sales of stocks.

(b) Sursgrise checks were made by the President and Business Manager of the District Co-operative Marketing Society, Chittoor, and not by the officers of the Bank at V. Kota, Kuppam, Kalikiri, Punganur branches of the Disttict Co-operative Marketing Society, Surprise checkrs were not made on the Nagiri and Chittoor branches. The result of the surprise checks is as follows:—

S. No. Name o branch	Result of surprise check			Total
	Misappropriations detected.	Value of deficits in stocks detected.	Unauthorised credit sales detected.	
	Rs. ps.	Rs. ps.	Rs. ps.	Rs. ps.
1. V. Kota ..	28,919-70	1,37,606-07	86,934-45	2.53,460-22
2. Kuppam ..	1,872-39	2,016-67	Nil	3,889-06
3. Kalikiri ..	Nil	68,287-49	Nil	68,237-49
4. Punganur ...	Nil	85,620-81	Nil	85,620-81
5. Srikalahasti	15,000-00	Nil	71,395-20	86,395-20
6. Chittoor ..	Nil	Nil	76,362-04	76,362-04
Total:—	Rs. 45,792-09	9,934,81-04	234.691-69	573,964-82

Further another case of misappropriation was detected at Srikalahasti branch at the time of regular stock verification.

(c) The names of the persons responsible for the fraud and the action taken are as follows:—

S. No.	Name of the person responsible for the fraud.	Action taken to recover the amount.
1.	Sri B. Chandrasakhara-Naidu, Godown Inspector, V. Kota and Kuppam branches.	An arbitration reference for recovery of the amount and an application for conditional attachment of his properties were filed on 12-4-1922. Properties were attacted on 27-5-1972. A revised arbitration reference was filed on of 7-6-1972 for total amount of Rs. 2,57,349,p8 and it is under trial.
2.	Sri W. NarasimhaChari, Godown Inspector, Kalikiri branch.	Arbitration references for recovery of the amount and application for conditional attachment of his properties were filed on 27-11-1971, 31-3-1972 and 3-5-1972. His immovable properties were attached. A sum of Rs. 28,000/-was also recovered from him leaving a balance of Rs. 40, 237-49 to be collected. The arbitration reference is under trial. A criminal complaint has also been filed on 28-2-1972.
3.	Sri G. Siddiah Naidu, Godown Inspector Punganur branch.	Arbitration reference and application for conditional attachment of his properties were filed on 28-8-1971. His immovable properties were attached on 4-9-1971. The arbitration reference is under trial. A criminal complaint has also been filed on 1-9-1971.

(d) The following are the present Directors of the society who were elected on 30-12-1970 :

SARVASRI :

1.	M. Krishnama Naidu ..	President.
2.	Chinna Swamy Naidu Sarvasri ..	Vice-President.
3.	V. Subbanaidu	Director
4.	K. Jayachandra Naidu	-do-
5.	R. Nadumuni Reddy	-do-
6.	K. Venkataramana Reddy	-do-

7. R. Venugopal Naidu -do-
8. K. Pattabhirama Rao -do-
9. N. P. Srinivasulu Naidu -do-
10. G. Atchutha Naidu -do-
11. Divisional Co-operative Officer, Chittoor — Nominee of Registrar of Co-operative Societies.
12. Deputy Director of Agriculture, Chittoor. -do-

Names of the official Directors during last 10 years are :

Period From	Period To	Names of official Directors
16-12-1962	31-12-1966	There were no official Directors.
1—1—1966	31-12-1967	1. Revenue Divisional Officer, Chittoor. 2. Deputy Registrar of Co-operative Societies, Chittoor.
1—1—1968	31-12-1970	1. Deputy Registrar of Co-operative Societies, Chittoor. 2. Deputy Director of Agriculture, Chittoor.
1-1-1971 on wards term expires on 31-12-1973.		1. Divisional Co-operative Officer, Chittoor. 2. Deputy Director, Agriculture, Chittoor.

(e) Yes, Sir. The resignations of the present President and Vice-President of the Society have been accepted.

(శ్రీ) డి. వెంకటేశం :—అధ్యక్షా, 2 గంటలు టైము యిచ్చినా ఈ గోడౌన్స్ గురించి చెప్పగలను. యల్.ఎ.క్యు. 125 న్ అస్టార్డ్ క్రింద ఆన్సరు యిస్తూ డి.సి.యమ్.యస్. ఆడిట్ చేస్తే 1969-70 లో 5 లక్షల 88 వేలు లాస్ అని చెప్పారు. ఈ రోజున గోడౌన్స్ సర్ ప్రైజ్ చెక్ చేస్తే రు. 5,73,964 లాస్ అని నోట్‌లో యిచ్చారు. వివరముగా చూస్తే లాస్ ఎన్ని లక్షలో తెలియదు? నోట్ ప్రకారము "Who are the persons responsible" it is stated that Sri B. Chandra sekara Naidu, Godown Inspector, V.Kota and Kuppam Branches and two other Godown Inspectors are responsible. అని యిచ్చారు. What are the properties attached of the said persons, the Godown Inspectors.

(శ్రీ) వి. సుబ్బారావు :—ప్రాపర్టీ ఎట్టాచ్ చేయడం జరిగింది. ఆప్రాపర్టీ విలువ తెలియపరచలేదు. వెంటనే దాని విలువ తెలియపరచవలసినదని వారికి

వ్రాయడం జరిగింది. పోలీసువారికి కూడా వ్రాయడం జరిగింది. సివిల్ సైడ్ ఆస్థి జప్తు చేయడం జరిగింది. డెప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసులో ఆర్బిట్రేషన్ పెండింగ్ లో వుంది.

Sri D-Venkatesam :—How can you say only godown inspeetor is responsible for huge amount- Is it not with the connivance of the higher officer it was done- గోడౌన్ ఇన్స్పెక్టరు 2 లక్షల చిల్లర తించే సై ఆఫీసర్స్ ఏమి చేస్తున్నారు ? వారిపై ఏమి చర్య తీసుకున్నారు ? The P-A- to the Collector (Cooperation) was asked to investigate. Immedistely telephonic orders were issued by the government trans ferring him from the district- The Collector also protested against his transfer and requested for his retention- పి ఎ.టు కలెక్టరు కోపరేషన్ సర్ ప్రయిజ్ విజిట్ 6 గోడౌన్స్ మాత్రమే చేశారు కాని 80 గోడౌన్స్ చేయ లేదు. అవికూడా చేసే ఇంకెన్ని లక్షలు వుంటుందో తెలుస్తుంది. వీటిలో ఫ్రాడ్ ను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? మిగిలిన గోడౌన్సు ఎప్పుడు ఇన్స్పెక్ట్ చేయిస్తారు ?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఇది జరిగినవెంటనే ప్రొసిడెంటు, అక్కడ వుండే కోపరేటివ్ డెప్యూటీ రిజిస్ట్రారు అక్కడ బిజినెస్ మేనేజరుగా వుంటున్న ఆయన ఇద్దరూ కలసి తనిఖి చేసి లోట్లు వున్నాయని తెలుసుకున్నారు. క్లాజు 51 క్రింద ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే రెస్పాన్సిబుల్ పర్సన్స్ను పనిష్ చేయడం జరుగుతుంది.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—ఈ స్టేటుమెంటులో చంద్రశేఖరనాయుడుగారు 2,57,949 రు.లు, నరశింహాచారి దగ్గర 40 వేల చిల్లర, సిద్దయ్యనాయుడు దగ్గర 88 వేల చిల్లర ఇలా మొత్తం వేలు, లక్షల మీదనే వున్నది. ఏదో ఫార్మల్ గా ఆస్థి ఎట్టాచ్ చేశామంటున్నారు. ఎట్టాచ్ చేసిన ఆస్థి విలువ మిస్ ప్రొప్రియేషన్ జరిపిన మొత్తానికి సమానంగా వున్నదా ? అలా లేకపోతే ఇతరులకు పాఠం వేర్పటానికి ప్రాసిక్యూషన్ కేసు పెడతారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—కేసు పెట్టటం, ఆస్థి జప్తుచేయడం జరిగింది. ఎంత ఆస్థి వున్నదో తెలియదు. ఆ వివరాలు తెలియవర్చవలసిందని ఆఫీసర్స్కు వ్రాయడం జరిగింది. మిస్ ఎప్రొప్రియేషన్ జరిపింది 60 వేలకే చూపిస్తున్నారు. మిగిలింది ఆప్పులు యిచ్చినట్లుగా చూపిస్తున్నారు. మిస్ ఎప్రోప్రియేషన్ జరిగినట్లు దానిలో లేదు. పూర్తి వివరాలు పంపమని వ్రాయడం జరిగింది. ఎంత ఆస్థి వున్నదోకూడా తెలుపమని వ్రాశాము.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సులో అఫీషియల్స్, నాన్ అఫీషియల్స్ వున్నారు. ఆర్.డి.వో., చిత్తూరు, డెప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ చిత్తూరు, డెప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్, డివిజనల్ ఆఫీసర్ వీరంతా వున్నారు. వీరు ఏమి చేస్తున్నారు ? వారిపై డిసిప్లినరి ప్రొసీడింగ్స్ నడుపుతారా ?

(శ్రీ) బి. సుబ్బారావు :—డిలే జరగటానికి వారి లోటుకూడా వుందని భావించబడింది. దీనికి సంబంధించిన ఆఫీసర్స్‌పై చర్య తీసుకోబడుతుంది.

(శ్రీ) ఎన్. శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రాజీనామా చేసినప్పుడు తమ రాజీనామా పత్రాలలో ఏ కారణాలు చూపారు? సర్‌ప్రైజ్ విజిట్స్ ఎప్పుడెప్పుడు జరిగాయి?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఎందుకు రాజీనామా చేశారనే వివరాలు తెలియవు. 1971-72లో యిది జరిగింది. జరిగిన వెంటనే దానికి సంబంధించిన డెవ్యూటి రిజిస్ట్రారు, ప్రెసిడెంటు తనిఖీచేసి కనిపెట్టి ప్రాపర్ యాక్షన్ తీసుకొన్నారు. ఒక ప్రక్క పోలీసువారికి తెలియపర్చడం జరిగింది. మరోప్రక్క ఆస్థి జప్తుచేయడం జరిగింది. ధరోగా ఇన్‌ప్రెక్ట్ చేసి దానికి భాద్యులైనవారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటాము.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—రాష్ట్రంలో వుండే సోపల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో జరిగే అవకతవకలను విచారణ చేయడానికి కౌన్సిల్ నుండి ఒక కమిటీ వేశారు,చెంగల్ రెడ్డిగారి అధ్యక్షత క్రింద. అట్లాగే ప్రతి జిల్లాలో వుండే మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీలలో జరిగే వ్యవహారాలను విచారించటానికి ఎసంబ్లీ సభ్యులతో ఒక కమిటి వేస్తారా?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆలోచిస్తాము.

(శ్రీ) పై. వెంకట్రావ్ :—ప్రతి రోజుకూడా కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్‌లో మిస్ ఎప్రాప్రియేషన్స్ గురించి ప్రశ్నలు వస్తున్నాయి. దానికి కారణం ఫిజికల్ వెరిఫికేషన్ జరుగకపోవడం. వారి డ్యూటీస్ వాగు నిర్వర్తించక వారూ వీరూ లాలోచి పడటంవల్ల ఇవి జరుగుతున్నాయి, కనుక ఫిజికల్ వెరిఫికేషన్ ఎప్పటికప్పుడు జరిగేట్లు చూస్తారా?

(శ్రీ) బి. సుబ్బారావు :—సభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. తరచు ఇన్‌స్పెక్ట్ చేయించటానికి ప్రయత్నిస్తాము.

(శ్రీ) డి. వెంకటేశం :—లక్షల రూపాయల ఫ్రాడ్లు జరిగిందని ప్రెసిడెంటు తమకు చెడ్డపేరు వస్తుందని వారి టరమ్ 78 వరకూ వున్నా వారు రాజీనామా చేశారు. ఇంత పెద్ద మొత్తం ఫ్రాడ్ జరిగింది కనుక ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేసి, ఎ.సి.బి.కి ఎందుకు రిఫర్ చేయకూడదు?

(శ్రీ) బి. సుబ్బారావు :—ఆఫీసరును వేయడం జరిగింది. సెక్షన్ 61 ప్రకారం తనిఖ చేస్తున్నాడు. ఎవరు భాద్యులో వారిపై చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను. బోత్ ఆఫిషియల్స్ అండ్ నాన్ ఆఫిషియల్స్.

(శ్రీ) డి. వెంకటేశం :—పి.ఎ.టు కలెక్టర్, కోవురేషన్ కనిపెడితే ప్రభుత్వం అడ్డుపడి అతన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. Mr. Anjaneyulu who was P.A. to Collector was transferred because he made surprise visit to these godowns. He was transferred even though the Collector protested. This is the sort of administration. What is the use of brining it

before the House when the hon. Minister gives this sort of answers? ఆఫీసర్స్‌ను పోషిస్తాము. వారు రిపోర్టు అనుకూలంగాయిస్తే సంబంధించి అంటారు. అనుకూలంగా ఇవ్వకపోతే ట్రాన్స్‌ఫర్స్ చేస్తారు. ఇటువంటి ప్రాడ్ జరిగింది : మరి appoint a special officer and see that A.C.B. report is called for.

శ్రీ బి. సుబ్బారావు :—అలాగే చేస్తానని చెబుతున్నాను. ఆఫీసర్‌ను పోషిస్తాము. పోషిస్తే తరువాత ఎవరు ఫార్వర్డ్‌లో తేసిన తరువాత వారిపై చర్యలు తీసుకోవచ్చు. పి.ఎ.ను ఈ సందర్భంలో ట్రాన్స్‌ఫర్ చేయలేము.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :—ఇది డిస్కస్ చేసిన పి. ఎ. గారిని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు ?

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయం దానిలోలేదు. వారి జవాబులో అది రాలేదు.

Sri Ch. Parasuram Naidu :—Anyhow it is now before the House. The matter is very important. It is affecting the entire structure of investigation. These godowns have been surprisingly checked. So much discovery has been made. After all the Inspector is a small man.

అందుచేత ఎప్పటికప్పుడు సర్‌ప్రైజ్ చెక్ చేసేటటువంటి డ్యూటీ ఎవరి మీద అయితే వుందో వారు ఎక్కువగా భాధ్యులు. వారి మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడమనేది ప్రభుత్వానికి అలవాటు లేకుండా వున్నది. ఎందుకంటే అముగుర వ్యవహారాలో వారిని పడుతారు. అందుచేత యీ విధానము మార్చాలి, మరి పి. ఎ. ను ట్రాన్స్‌ఫర్ చేసి యీ తప్పుడు పని ఎందుకు చేశారో చెబుతారా ?

శ్రీ బి. సుబ్బారావు :—దానికి ప్రాపర్ యిన్‌స్ట్రక్షన్—లేకపోతే దానిని ఎందుకు చేయలేదో వారి మీద యాక్షన్ తీసుకోవడం అవుతుంది. పి. ఎ. యిన్‌స్పెక్ట్ చేసి పట్టుకోవడము కాదు, పట్టుగున్నవారు పొసైటీ ప్రెసిడెంటు దానిలో పని చేసే డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్.

శ్రీ పి. శ్రీకృష్ణ :— మిస్‌ప్రొప్రియేషన్ ఆనరల్ ప్రాక్టీస్‌గా కనబడుతోంది. ఎక్కువగా సొసైటీస్‌లో వుంది. కోట్లు నష్టము కలిగింది. భవిష్యత్తులో అయినా జాగ్రత్తగా వుండడము అవసరము గాబట్టి దీనిని పరిశీలించి, శాసనసభ్యులు రాజకీయాలలో భాధ్యత కలిగిన వారుదా వున్నవారు ఎక్కువ సంఖ్యలో వున్నారు, ఎంత సంఖ్య ఎవరు, ఏ పార్టీవారు తిని వేశారు అనేది పట్టుకోడానికి పెద్ద స్థాయిలో పరిశీలించి, అలాంటివి చెక్ చేసి సూచనలు యివ్వడానికి వీలైనా ప్రివిలేజ్ కమిటీ వేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు :—అది ఆలోచిస్తాము.

HOUSE SITES FOR HARIJANAPETAS IN CHINCHINADA VILLAGE, NARASAPURAM TALUK

343—

*3-K. Q.—Sri M. Omkar:—Will the hon. Minister for Socia Welfare be pleased to state:

(a) whether it is a fact that even after the D. D. was notified regarding the house sites of four harijanpetas in Cninchinada village, Narasampet taluk, West Godavari district, the Chief Minister has issued stay orders in the last stage;

(b) if so, the reasons therefor; and

(c) whether steps will be taken for the immediate vacation of those stay orders?

Sri M. V. Krishna Rao:- (a) and (b) There are four Land Acquisition cases pending in Chinchinada Village, viz, Vipparthivari-peta (2) Arundhatip ta (3) Arapadu and (4) P daharijanapeta. In items 1 and 2 Declaration under section 6 of the Land Acquisition Act has been issued and item 3 a d 4 Notification under section 4( ) of the Land Acquisition Act has been issued. Thereupon, Government have received objections in three cases i.e., item Nos. 1, 2 and 4 from the affected parties. Pending disposal of objection petitions in these three cases further Land Acquisition Proceedings have been stayed. In item 3 Notification under section 4(1) has been issued and the Draft Declaration i awaited from the Collector.

(శ్రీ) యస్. వెంకట్రావు (గోపాలపురం) :—అధ్యక్షా, వ్యవసాయశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సుతో పరిపూర్తిస్తూ నేను కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా, మనది వ్యవసాయిక దేశం. సుమారు నూటికి 70 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి వున్నారు. నూటికి 85 మంది వ్యవసాయకూలీలు వ్యవసాయంపై ఆధారపడివున్నారు. ఇంకా అనేక రకాలైన నీటివసతులుగలిగి, చక్కని భూములు కలిగివుండికూడా అహోరపదార్థాలు ఉత్పత్తి చేసుకోవడంలో 25 సంవత్సరాలు గడించినప్పటికి మనం స్వయంసమృద్ధి సాధించలేకపోయినాంఅంటే—అన్నీవుండికూడా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా వుంది మన ప్రభుత్వవిధానం. కాబట్టి, అధికదిగుబడి వంగడాలను ప్రవేశపెట్టి యీ ఆహారసమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్దేశంగా కనబడుతున్నది. ఈ అధికదిగుబడి వంగడాలు చాలా తేలిగ్గా నష్టానికి, తెగుళ్లకు గురిఅవుతున్నవి; ఈ తెగుళ్ళకు గురిఅయ్యే అధిక దిగుబడి వంగడాలకు కావలసిన—సస్యరక్షణకు యితడమైన పర్చాట్లు ప్రభుత్వం చేస్తున్నప్పటికికూడ అవి రైతులకు సకాలంలో అందక, ఇంచుమించుగా రైతు ఏ ఉద్దేశాన్ని ఆశించి యీ అధికదిగుబడి వంగడాలను పండిస్తున్నాడో దానికి వ్యతిరేకంగా పంటలను నష్టపోతున్నాడు. ఇప్పుడు కొత్తగా ఐ ఆర్ 19-991 మొదలయిన అనేక వంగడాలను పరిచయంచెట్టడం జరిగింది. కాని, ఇవి రైతులకు ఏమాత్రము అందుబాటులో లేకపోతున్నవని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కాబట్టి, యీ అధికదిగుబడి వంగడాల విషయమై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సకాలంలో రైతులకు సస్యరక్షణ పర్చాట్లు చేయవలసినదిగా మరొక సారి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక పైలట్ ప్రాజెక్టుస్కీమ్సు అని కొన్ని ముఖ్యమైన జిల్లాలలో యివి పర్చాటుచేయడం జరిగింది. ముఖ్యంగా, పశ్చిమగోదావరి జిల్లాలో యీ పైలట్ ప్రాజెక్టుస్కీము చాలా ఘనయవంతంగా నెరవేరినది. కాని, డెల్టా పరియాస్‌లోమాత్రం యివి చాలా నష్టాలను పొందుతున్నవి. కారణమేమంటే—ఒకే పంటకు మిక్స్‌డ్ క్రాప్ యిది—వరి,

కంది, ఉలవ, జొన్న, పెసర కలిపివేస్తే, అవి మెరక ప్రాంతాలలో పండేవితప్ప, డెల్టా ఏరియాస్‌లో పండేవికాదు. ఈ సైలట్ ప్రాజెక్టుస్కీము కేవలం మెట్ట ఏరియాస్‌కు పరిమితం చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక, రసాయనిక ఎరువుల విషయమున్నది. ఎరువులు నిరుడు ప్రభుత్వం 9.78 లక్షలు ఖరీదుచేస్తే యీ సంవత్సరం 12.50 లక్షలు ఖరీదు చేసినది. ఈ ఎరువులన్నీ ఏమవుతున్నాయి? ఇప్పుడు సింధ్రీ, సైదేలి, నంగల్, కోరమాండెల్ ఫేర్టిలైజర్స్‌నుంచి, యితర దేశాలనుంచికూడా అనేక రకాల ఎరువులు దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది. కాని, యీ విషయంలో ప్రభుత్వంనుంచిగాక, వాటిని ప్రభుత్వంనుంచి పొందే అవకాశం లేదుగాని, ప్రైవేట్ వ్యాపారస్థుల నుంచి కావలసిన ఎరువులు సప్లయ్ అవుతున్నాయి. ఈనాడు మార్కెట్లో అమోనియా సుమారుగా ఫిక్స్‌డ్ రేట్ రూ. 56 వుంటే, అది వాస్తవరూపాయిలు కాల్షియమ్ నైట్రేట్ రూ. 25 వుండేది రూ. 85 లు; ఎ.యస్.యం-85 వుండేది రూ. 45 లకు పెరిగింది. యూరియా రూ. 47 నుంచి రూ. 56 అమ్ముతున్నారు. ఇవి వారికి ఎక్కడనుండి దొరుకుతున్నాయి? కాబట్టి ప్రభుత్వం ఈవిషయంలో ఫెడరేషన్ వారినుంచిగాని, యితర ఏజెన్సీస్ నుంచిగాని వచ్చే యీ బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ తీసుకుని రైతులకు లాభించే విధంగా చేయవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే, యీ ఎరువులలో అడల్టేరేషన్ చాలా ఎక్కువగా జరుగుతున్నది. ప్రభాకరరావుగారు చెప్పారు; కామన్‌సాల్ట్ కొద్దిగా కలుపుతున్నారన్నారు, కొద్దిగాకాదు, చాలా ఎక్కువగా కలుపుతున్నారు, అదేగాక, సున్నంకూడా కలుపుతున్నారు. దానివల్ల భూమికివుండే సహజలక్షణంకూడా పోయి, అక్కడ మొక్క మొలిచే పరిస్థితిపోయి, భూమియొక్క సహజలక్షణమేపోయి, భూమంతా చవుడుబారిపోయి, రైతు ఒక కూలీగా మిగిలిపోయే వ్యవస్థ తప్పనిసరిగా వస్తుందనే భయంమాత్రం నాకు కలుగుతున్నది. ఇది నా స్వానుభవంలో నేను చూస్తున్న విషయం. కాబట్టి, గ్రీన్ మెన్యూర్స్‌లో సైలట్స్ ఎక్కువగా వుంటాయికాబట్టి, గ్రీన్ మెన్యూర్స్ ఎక్కువగా వేసే పథకాలను చేపట్టవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకో సస్యరక్షణ విషయముంది. హైబ్రిడ్ వెరైటీస్ చాలా తేలిగ్గా తెగుళ్లకు లోనవుతాయి. బ్లయిట్స్, బ్లయిట్ మొదలయినవి....వేరుకనగ చెరుకు, వరి మొదలయినవాటికి ముఖ్యంగా వస్తున్నాయి. దీనివిషయంలో సబ్సిడీస్ యిస్తున్నారని మంత్రిగారు చెబుతున్నారు. పేపర్‌లో చూస్తున్నాం. ఈ సబ్సిడీ ఎంతవరకు రైతాంగానికి అందుతున్నది? ఈ పెస్టిసైడ్స్ ఎంతవరకు మనకు అందుబాటులోకి వస్తున్నాయి? వెస్టు గోదావరిలో సుమారు పదివేల రూపాయల విలువైన పెస్టిసైడ్స్ ఉద్యోగులు మింగేయడం జరిగిందితప్ప, రైతులకు ఒక్కరూపాయి విలువైనదికూడా అక్కడ అందలేదని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే-రైతులకు కావలసిన ప్రధానమైన సస్యరక్షణ

కార్యక్రమం ఎరువులు సప్లయ్ చేయడం ; అవైనా సక్రమంగా అందనప్పుడు పంటలను పండించడానికి రైతు ఏ విధంగా ముందుకువస్తాడు? అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇకపోతే, వ్యాపార పంటలు, ముఖ్యంగా పొగాకు, అరటి, చెరుకు, నూనెగింజలు మొదలయినవి మన వ్యాపారాన్ని పెంపొందించే పంటలు. ఈ పంటల విషయంలో తగిన ప్రోత్సాహం లేదు అని నేను ఖచ్చితంగా చెప్పగలను. కారణమేమంటే—మా ప్రాంతంలో అధికోత్పత్తి చేసే రైతులు ఉన్నారు ; ఇవి ఆ రైతుల అభిమానాన్ని చూరగొన్న ముఖ్యమైన పంటలు. ఇన్సూటికి వాటికి సంబంధించి తగినంత ఇన్ సెంటివ్ లేనందువల్ల, రైతులు వాటిని ఎక్కువగా పండించడానికి అవకాశం లేకపోతున్నది. కాబట్టి, ప్రభుత్వం యీ విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను సాయిల్ టెస్టింగు యూనిట్లు కొద్ది ప్రాంతాలలో మాత్రమే ఉన్నాయి. రైతు అనువైన భూములలో పైరులు వేసుకోవాలి. ప్రతి భూమిలోనూ ప్రతిపంటా పండదు. ఏ భూమిలో ఏ పంట పండుతుందనేది చెప్పింగు యూనిట్లుద్వారా తెలుసుకోవాలి. కాబట్టి ప్రతి తాలూకాకుకూడా ఒక టెస్టింగు యూనిట్టు పెట్టాలని కోరుతున్నాను.

పశుపోషణ ఉన్నది. వ్యవసాయంలో పశువులు ప్రధానపాత్ర నహిస్తున్నాయి. అవి లేకపోతే వ్యవసాయం చేయడం చాలా కష్టం. పశువుల గడ్డి చెత్త, పెంట ఎరువులక్రింద ఉపయోగపడతాయి. వెటరినరీ హాస్పిటల్సు ఉన్నాయి కానీ వాటిలో మందులేమీ కనిపించవు. పశువులకు దొమ్మ, వణుకుడు తెగులు ముఖ్యంగా వస్తుంటాయి. ఆ రోగాలనరికట్టడానికి అనేక పథకాలున్నాయని చెబుతున్నారు. కానీ వెటరినరీ హాస్పిటల్సుకు వెళ్ళితే ఒక వేళ డాక్టరులున్నా మందులుమాత్రం లేవంటారు. తగిన మందులు సరఫరా చేసినట్లయితే పశుసంపద ఎక్కువగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. (కోరంగంట ప్రమోగింప బడెను.) మిల్కు ప్రాజెక్టు విషయంలో మన ప్రభుత్వం చేసిన కృషి బాగానే ఉన్నది. ముఖ్యమైన పట్టణ ప్రాంతాలలోతప్ప పాలు ఉత్పత్తియయ్యే ప్రాంతాలలో యీ ప్రాజెక్టు రావడంలేదు. పశువులకు కేంద్రమైన పల్లెప్రాంతాలలో పాల పరిశ్రమ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే ఎక్కువ అభివృద్ధికి రావడానికి అవకాశం ఉంటుంది. పాల ప్రాజెక్టు విషయంలో మంత్రిగారు ఎక్కువగా శ్రోక్యం చేసుకొని ఉద్యోగస్థులను ఎక్కువగా యిబ్బందులు పెడుతున్నట్లుగా ప్రజలు చెప్పుకొంటున్నారు. అది మా వరకుకూడా వచ్చింది. వారు చాలా వరకూ ఆ శ్రోక్యం తగ్గించుకొన్నట్లయితే యింకా ఎఫిషియంటుగా పనిచేయడానికి దోహదం చేస్తుందని మనవి చేస్తున్నాను.

అన్ రిజర్వు అనీ రిజర్వు అనీ రెండురకాల ఫారెస్టులు ఉన్నాయి. వాటిని ప్రయివేటు వ్యాపారస్థులకే యివ్వడం జరుగుతోంది తప్ప గిరిజనులకు, హరిజనులకు తగిన సదుపాయాలు లేవు. ఇండ్లు కాలిపోయిన పరిస్థితులలోకూడా

వీరు ఒక పెద్దరుమిక్క్ కొట్టుకోడానికికూడా వీలులేని పరిస్థితులున్నాయి. అడవుల విషయంలో గిరిజనులకూ, హరిజనులకూ తగిన సదుపాయాలు చేయాలని చెబుతూ నేను మీ నుంచి సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) కె. నారాయణ (జనగామ్) :—అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. 6వ పర్యంటు జనాభా ఆధారపడివున్న వ్యవసాయం చాలా ముఖ్యమైనది. అధికంగా పంటలు పండించడానికి మెకనైజ్డు కల్టివేషన్ చేయాలని ప్రభుత్వం ఒక ప్రక్క చెబుతున్నది. తగినంత పంటలు పండించడానికి యీ రెండు పృక్పథాలనూ తీసుకోవడం చాలా సంతోషదాయకమైన విషయం. కానీ కార్యనిర్వహణలో కొన్ని వైఫల్యాలు వస్తున్నాయి. వాటిని స్పష్టంగా అర్థం చేసుకొని తొలగించవలసిన అవసరమున్నది. వ్యవసాయానికి సంబంధించినంతవరకూ మన దగ్గరవుండే చిన్న రైతులు మెషిన్లు కొనుక్కొవడం సాధ్యం కాదనే ఉద్దేశంతో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు నేను సంతోషిస్తున్నాను. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను నివేదికగానీ, మంత్రిగారు ఇచ్చిన నివేదికలు గానీ చూస్తే వీటిలోనే వైఫల్యం చెందినట్లు స్పష్టంగా చూపబడింది. అందరికీ ఉపయోగపడేట్లుగా, ఆ సంస్థలను బాగుచేయడానికీ, పునరుద్ధరించడానికి యీ నివేదికలలో చూపించకపోయినందుకు నాకు విచారంగా ఉన్నది. ఇంతకు ముందు ఎందరు గౌరవసభ్యులు చెప్పినట్లుగానే యీ ఆగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషనుకు సంవత్సరానికి 22 లక్షల రూపాయల లాస్ వస్తున్నది. ఇది రైతులకు ఉపయోగపడేది కాదు, కానీ వారిపేరుమీద ఖర్చు చేయబడేది. అది స్పష్టంగా రిపోర్టులోనే ఉన్నది. 5 కోట్ల రూపాయలు పెట్టాముకానీ అది రైతులకు ఉపయోగపడేది లేదు. బుల్‌డోజర్సు ఉన్నాయంటే వాటి ధర పెరిగింది. ప్రయివేటుగా స్వయంగా డబ్బు ఖర్చు పెట్టి వాటిని బాగు చేయించుకునే పరిస్థితి లేదు. భూములను బాగు చేసి ఎరువులు వేస్తే గానీ పంటలు అధికంగా పండవు. సివిల్ సప్లయిస్ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఉన్నదాంట్లో పంపకాలు చేసుకుంటే ఆత్మ విమర్శ తప్ప కడుపు నిండే సమస్యలేదు హైదరాబాదులో హోకా ఉండె. అది యీ నాడు లిక్విడేటర్సు స్వాధీనంలో ఉన్నది. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను కూడా యిట్లా వదిలితే దీనిని కూడా లిక్విడేట్ చేసే పరిస్థితి వస్తుంది. అది స్పష్టంగా నివేదికలోనే ఉన్నది. ఇందులో ఒక ఐటం ఉన్నది. ఆర్. ఎస్. ట్రాక్టర్సు ఉన్నాయి. అవి మన దగ్గర పనికి రావని ఇంజనీర్సు ఒపినియన్ ఇచ్చారన్నారు. వాటిని యింతవరకు పంపించేయలేదు. వాటికి కోట్ల రూపాయలు, యింటరెస్టు లక్షల రూపాయలు అట్లా పెరుగుతూ ఉంటే అది లిక్విడేట్ అయిపోతుంది కానీ పునరుద్ధరించడం సాధ్యం కాదు. ట్రాక్టరులు రైతులకు కావాలనే తలంపు రావడం చాలా అభినందనీయం. పదికాలాలపాటు వుండి ప్రజలకు ఉపయోగపడే విధంగా వుండే పథకాలు ఆలోచించాలి కానీ దీనివల్ల లాభంలేదు. ఫెడరేషను ఉన్నది. దాని లైసెన్సులో కూడా యీ ట్రాక్టరులు గానీ, మెషీనరీ గానీ తెప్పించడానికి వున్నది. అది ఉండగా కూడా ఒక శాఖ పెట్టాము. హోకా సంస్థను

పునరుద్ధరించలేదు. అనవసరమైన, అవసరం లేని సిబ్బంది ఉన్నది. అది నివేదిక లోనే ఉన్నది. ఇది 69 లో పర్వతింది. ఇప్పుడు 72 లో ఉన్నాము. అనవసరమైన స్టాఫును పెట్టుకొని నష్టాన్ని పెత్తిన వేసుకోవడం కంటే ఆ అనవసరమైన సిబ్బందిని వెంటనే తొలగించవలసివుండె అనవసరమైన సిబ్బంది పనికిరాని మిషినరీ వల్ల లాసెస్ వస్తున్నాయని చెప్పారు. సిబ్బందిని తొలగించడంగురించి కానీ, పనికిరాని మెషినరీని గురించిగానీ వీటిని పరిధంగా పరిష్కారం చేయబోతున్నారో చెప్పలేదు ఈనాడు వ్యవసాయ శాఖకు మెషినరీ చాలా అవసరం. ఈ మెషినరీలేన్ని కల్టి వేటర్సుకు అందుబాటులో ఉండేటట్లు చేయాలి కానీ పనికిరాని విధంగా కాదు. దానివల్ల కడుపు నిండదు. ఎగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషనువల్ల మాన్యుఫాక్చరు ఏమీలేదు. ప్రయివేటు ఫ్యాక్టరీలు తయారు చేసేవాటిని యీ సంస్థ అమ్ముతుంది అయిల్ ఇంజన్సు, కరెంటు మోటార్సు 18 పెద్ద సంస్థలవారు యిందులో సభ్యత్వం కలిగి షేర్సు తీసుకొని ఉన్నారు. వారి మోటార్సు, ఆయిల్ ఇంజన్స్ మన సంస్థ అమ్మాలి. వారు పది శాతం కమిషను యీ కార్పొరేషనుకు యిస్తారు. ఈ కార్పొరేషనుద్వారా కాకుండా ప్రయివేటు కంపెనీలనుంచి రైతు కొనుక్కుంటే అతనికి 500 రూపాయల తక్కువకు మెషినరీ వస్తుంది. కానీ అప్పు కావాలంటే యీ కార్పొరేషనుద్వారా ముడిపెట్టి ఎక్కువ ఖరీదుకు మెషినరీని తీసుకోమని చెప్పడం జరుగుతున్నది. ఎవరైనా అప్పు తీసుకోడానికి వస్తే ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను నుంచి మెషినరీ తీసుకోమంటారు. ఒక్కొక్క ఆయిలు ఇంజనుకూ 500 రూపాయలు ఎక్కువ పడుతుంది. ఈ భేదాన్నికూడా ప్రభుత్వం తగ్గించాలి. ధరలు నిర్ణయించడంలో ఎగ్రో-ఇండస్ట్రీస్ వారి పెత్తనం లేదు, ఆ అధికారం ప్రయివేటు కంపెనీలదే. రైతు బయట కొన్నా, మన కార్పొరేషను దగ్గర కొన్నాకూడా ఒకే ధరకు యిచ్చే పరిస్థితి వున్నప్పుడే వారిని కొనమనడం న్యాయమవుతుంది కానీ లేకపోతే కాదు. ఖారు చేయగా అమ్ముకోడానికి అవకాశం ఉంది. వారివద్దకొన్నవారికి తక్కువ మన వద్ద కొన్నవారికి ఎక్కువ అతే అటువంటి ధర న్యాయంకాదు. ఎరువుల విషయంలో కత్తి లేకుండా అందరికి అందించాలనే పాలసీని ప్రభుత్వంవారు తీసుకున్నారు. పూర్వకాలంలో పశు సంపద అధికంగా ఉండేది. పశుసంపదద్వారా గొర్రెలు మేకలు ద్వారా ఎరువు ఆ రోజులలో చేకూరేది. ఇప్పుడు వీళ్లులేకుండా పోయాయి. పశువులు తగ్గిపోయాయి. ఎక్కువగా రసాయనిక ఎరువులమీదనే ఆధారపడవలసి వస్తున్నది. ఈ విషయంలో మనం ప్రవేటు వ్యాపారస్థులకు లొంగిపోయామా అనిపిస్తున్నది. ఇదివరలో ఫెడరేషన్ ద్వారానో డి.సి.ఎమ్.ఎస్ ద్వారానో సప్లయి చేస్తే. ఎక్కడైనా తరుగు వస్తే వచ్చేదేమోకాని ఈనాడుండే తిప్పలు ఆనాడుండేవి కావు. కలెక్టర్ల స్వాధీనంలోను జిల్లాపరిషత్తుల స్వాధీనంలోను పంపకం ఉండేది. ఈ నాడు అంతా సుద్ద,సున్నం అని సభ్యులు చెప్పినమాట నిజం. పంచనామాలు చేయించి ప్రభుత్వదృష్టికి కూడా తెచ్చారు. అందువల్ల తటపటాయించకుండా ఎరువులు ప్రభుత్వమే స్వాధీనం

చేసుకుని తమ ఏజెంట్లద్వారా తమ సంస్థలద్వారా డి.సి ఎమ్.ఎస్ ల ద్వారా ఫెడ రేషనుల ద్వారా — ఏదోవిధంగా నడిపించవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం భారం మోసే అవసరంకూడా లేదు. ఇదివరకే కావలసినంత సిబ్బంది, మెషినరీ ఉంది. ప్రవేటువారికి భాగ్యవంతులకు ప్రభుత్వం అందించవలసిన అవసరం లేకపోయినా, సామాన్య రైతుకు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ఎరువుల సప్లయిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి. ఇదివరకు జరిగిన కొన్ని లోపాలను దృష్టిలో పెట్టుకుని భయపడుతున్నారు. ఆనాడుకూడా లోపాలు పంపకంలో జరుగలేదు. ప్రైవేటు వ్యాపారస్థులకు అనుకూలమైన ధోరణి ప్రదర్శించడంవల్ల జరిగింది. దావాల వరకు పోయింది. పెండింగ్‌లో ఉన్నాయి కేసులు. డి.సి.ఎమ్.ఎస్ లకే ప్రభుత్వం ఐదారు లక్షలు ట్రాన్స్‌పోర్టేషన్ బాపతు ఇవ్వవలసి ఉంది. ఇటువంటి లోపాలుంటే ఒకటి రెండు నెలలు కూర్చుని ఆలోచించి పరిష్కారం చేయాలికాని కోట్ల రూపాయిలలో పెట్టిన వాటిని లిక్విడేషన్‌లోనికి తెచ్చుకుంటే సంతోషం కాదు. సైకోర్టుకు పోయి లిటిగేషన్ పెంచడం గౌరవం కాదు. కేసులు త్వరగా పరిష్కరించి బాసులపై అవసరమైన చర్య తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు):—అధ్యక్షా, గౌరవనీయులైన వ్యవసాయశాఖ, పశుగణ, మత్స్యశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండులను నేను బలపరుస్తున్నాను. ఆ శాఖలకు సంబంధించిన కొన్ని సాధకబాధకాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట నా కర్తవ్యంగా భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఐదులక్షల ఎకరాలమేరకు నీటిపారుదల, చెరువులద్వారా కాని జల ప్రవాహాలద్వారా కాని, పర్నాడి ఉన్నది. మత్స్య పరిశ్రమకు సంబంధించి కేటాయించిన ధనం చాలా తక్కువగా ఉంది. కాకినాడలో పిపింగ్ హార్బరు నిర్మించడానికి మంచి అవకాశం ఉంది. పిపింగ్ హార్బరులేనందువల్ల ఇతర రాష్ట్రాలనుంచి ఎంతో ఖర్చుచేసి మనం తెచ్చుకోవలసి వస్తున్నది. ప్రతి జిల్లాలో జాలర్లకు ఇటువంటి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. మత్స్యపారిశ్రామికులు మెకనైజ్డ్ బోట్ల ఖరీదును వాయిదాలపై చెల్లించే విధానంలో చాలా లోటు ఉంది. వారికి 50 పర్సంటు ఇంజను మీద 20 పర్సంటు హల్లరుమీద ఇస్తున్నారు. ఇప్పుడు బోట్లధరలు చాలా ఎక్కువైనాయి. 50 లక్షల పైచిలుకు కావడంవల్ల హల్లరుపైకూడా 50 పర్సంటు సబ్సిడీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. వాయిదాలు ఆరుసంవత్సరాలలో తీర్చాలని నియమం చేసినారు. వాయిదాలను ఇంకా పెంచవలసిందిగా కోరుతున్నాను. డీసిల్ ఆయిల్‌పైకూడా సబ్సిడీ విషయంలో కేంద్రప్రభుత్వం వారు అనుమతి ఇచ్చారు కనుక దానిని అమలులో పెట్టాలని కోరుతున్నాను. సర్వీసింగ్ స్టేషన్స్ లేనందువల్ల మేకనైజ్డ్ బోట్లకు రిపేర్లు చేయడం చాలా ఇబ్బందిగా ఉంటున్నది. అటువంటి ఏర్పాట్లుకూడా అవసరమని మనవిచేస్తున్నాను. రెండున్నర పర్సంటువరకు బోటు ఇన్స్యూరెన్సు ఉంది. రూ. 1000 ల నుంచి రూ. 7,500 ల వరకు ప్రీమియం చెల్లించవలసి ఉంది. వారు కట్టడానికి చాలా బాధపడుతున్నారు కనుక ప్రీమియంరేటును తగ్గించేవిషయం ఎల్.ఐ.సి వారితో చేసుకో

చేయాలని కోరుతున్నాను. ఐస్ కోల్డ్ స్టోరేజి ప్లాంటు ఒకటి ప్రతి జిల్లా కైలైలోమ పెట్టాలని కోరుతున్నాను. కాకినాడలో 20 టన్నుల ఐస్ తయారుచేసే స్టోరేజి ప్లాంటు నిర్మించాలని ప్రభుత్వమును కోరుతున్నాను. విశాఖపట్టణం హార్బర్‌ను పోర్టు ఆఫీసర్లు కమర్షియల్ హార్బరుగా ఉంచడంవల్ల షిప్పింగ్ చేసుకోడానికి జాలరులకు అవకాశం కలగడం లేదు. అందువల్ల వారికి ఆ అవకాశం ఇప్పించాలని కోరుతున్నాను. మద్రాసు కలకత్తాల మధ్య రైళ్లలో ఫ్రీజైర్ కంపార్టుమెంటు పెట్టించవలసిన అవసరం వుంది. ఆంధ్రపాంతంలోని రొయ్యలు, చేపలు మొదలయినవి యితర రాష్ట్రాలకు పంపాలంటే వ్యవసాయపోవడంవల్ల వ్యాపారం కుంటుపడుతోంది. ఫ్రీజైర్ కంపార్టుమెంటు ఏర్పాటు చేస్తే చాలా ప్రయోజనం వుంటుందని మనవిచేస్తున్నాను బోట్లు కేటాయించడం విషయంలోను డ్రైవింగ్ బోట్ మెన్‌కు బోట్లు ఇవ్వడం విషయంలోను రు 8000 లు సాల్వెన్సీ ఉండాలని నియమం పెట్టారు. దీనివల్ల వారికి కేటాయించిన బోట్లు ఇతరులకు ఇవ్వడం, వారు డ్రైవర్లుగా అందులో పని చేయడం జరుగుతోంది. అందువల్ల సాల్వెన్సీని పొగానికి తగ్గిస్తే వారికి అనుకూలత ఉంటుందని మనవిచేస్తున్నాను. మత్స్య పారిశ్రామికులకు నివాస సౌకర్యాలు చాలా కష్టంగా వున్నాయి. వారి నివాసం చాలా మురికివాడల్లో ఉండడంవల్ల సరైన మంచినీరు, విద్య, వైద్య సౌకర్యాలు, రవాణారులు, లైటింగ్, ఇలువంటి సౌకర్యాలు ఏవీ లేకుండా వుంటున్నారు. పది లక్షలకుపైగా జాలర్లు ఈరకంగా నివసిస్తున్నారు. వారికి ఈ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ప్రపంచ సంస్థనుంచి ప్రభుత్వం నాలుగుకోట్లు మంజూరుకు అనుమతి అడిగినట్లు తెలిసింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. కాని దానిని ఆమలుచేస్తే చాలా ప్రయోజనం ఉంటుందని మనవి చేస్తున్నాను. లైజన్ ఆఫీసర్లను ఏర్పాటుచేస్తే వారికి ప్రభుత్వానికి మధ్య కల సంబంధం మంచిగా ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. రక్షణ ఏర్పాట్ల విషయంలో గాలులలోను తుపానులలోను చిక్కుతున్న బోట్లను సంరక్షించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మెకైజ్డు బోట్లు చాలా తక్కువగా వున్నాయి. వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మహారాష్ట్రలో 2500, గుజరాతులో 1874, కేరళలో 1505 వుంటే మన రాష్ట్రంలో 200 బోట్లుమాత్రమే వున్నాయి. త్వరగా ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అడవుల విషయంలో 258600 హెక్టార్ల భూమిని రిజర్వేషనునుంచి తప్పించారు. చాలా సంతోషకరమైన విషయం. అడవులను ఎక్కువగా కొట్టివేయడంవల్ల వాతావరణంలో కాలెన్స్ ఆఫ్ నేచర్ సరిగా ఉండకపోవడం తటస్థిస్తుంది. కాలెన్స్ ఆఫ్ నేచర్ మైంటేన్ చేయడానికి తెలంగాణాలో రాళ్లు రప్పలతో కూడిన వాస్ట్ పేస్ట్ లాండ్‌ను వార్ ఫుటింగ్‌మీద కేటు, మారుజాతి వృక్షాలతో ప్లాంటేషన్స్ వేసినట్లయితే, ప్రభుత్వానికి కొంత ఎడిషనల్ ఖర్చు ఉన్నప్పటికి అటవీ సంపదవల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడం మాత్రమే కాక నేచరులో వాతావరణం మైంటేన్ చేయడానికికూడా ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. అటవీ శాఖలో ఎన్. జి. ఓ. ల విషయం చాలా

శోచనీయంగా వుంది. వారు వుండడానికి ఇంటి సౌకర్యం లేనందువల్ల చాలా బాధ పడుతున్నారు. వీరి జీతాలు పెంచి వారికి సౌకర్యాలు కల్పించాలని మనవి చేస్తున్నాను. పశు సంపద వృద్ధి చేయడానికి తీసుకున్న చర్యలు శ్లాఘనీయం. ఇంకా ఎక్కువమంది వెటర్నరీ డాక్టర్లు అవసరమని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری شفیع الرحمن - اردو بولنے والوں کا ایک جلوس آرہا تھا - لیکن پولیس والوں نے اسے راستے میں روک دیا - چیف منسٹر صاحب نے ان سے ملنے سے انکار کردیا - عوامی خواہشات کا اگر خیال نہ کرینگے تو ان کے بیشرو کا جو حشر ہوا انکا بھی وہی حشر ہوگا -

మిస్టర్ డిప్టీ స్పీకర్ - ఆప్ కిసీ قانون اور قاعدہ کے تحت بولیں تو ٹھیک ہوگا -

(శ్రీ) డి. శంకరయ్య (కొండపి):—అధ్యక్షా, గతపారి ఈ పద్దు క్రింద రూ.1,40,72,000లు కేటాయించారు. అందులో ఖర్చు పెట్టినది రు. 1,19,78,500లు మాత్రమే. అంటే 81.60 శాతం ఖర్చు పెట్టారన్నమాట. దాదాపు కేటాయించిన డబ్బులో 20 శాతను ఖర్చు పెట్టలేదని స్పష్టముగా అర్థం అవుతోంది. రాయలసీమ అభివృద్ధి ప్రత్యేక పథకంక్రింద 18.550 కేటాయిస్తే ఖర్చు అయినది. 9.887 అంటే 89.18 శాతము మాత్రమే ఖర్చుపెట్టారు. దానికి అసలు కేటాయించినదే తక్కువ. అందులో ఎందువల్ల ఖర్చు పెట్టలేకపోయినారో అర్థం కావడంలేదు. దీనివల్ల ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా అర్థం అవుతోంది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం, అందులో కేటాయించినదే తక్కువ. దానిలో ఖర్చు పెట్టలేదంటే అది ప్రభుత్వంయొక్క అసమర్థతనే అర్థం అవుతుంది. వ్యవసాయం అభివృద్ధి కావాలంటే ఎరువులు ముఖ్యం. కాని ఎరువులు కన్నుబొడుచుకున్నా కంట్రోలు రేటుకు చిక్కడంలేదు. బ్లాక్ మార్కెట్‌దారుల దగ్గరకు పోవలసివస్తున్నది. సకాలంలో అందించలేకపోవడం జరుగుతున్నది. ఐ.ఎం.ఎస్. లోన్సు ఉన్నాయి. బి డి ఓ, సమితి ప్రెసిడెంటు వ్యాపారస్తునికి కేటాయిస్తారు. అక్కడకు పోతే సల్ఫేటు కావాలంటే ఫాస్ఫేటు ఉందంటారు. ఫాస్ఫేటు కావాలంటే సల్ఫేటు ఉందంటారు. అలాంటి పరిస్థితులలో వేసే కొనుక్కోమని చెప్పే పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితి తొలగించి ప్రతి 10 గ్రామాలకు గవర్న మెంటు డబ్బుతో మార్కెట్లు చేసి తద్వారా రైతులకు సౌకర్యం కలుగచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుల విషయం మాస్తే రైతాంగం 15% మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. తక్కిన 85% కేవలం వడ్డీ వ్యాపారస్థుల మీద ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. అయితే లాండ్ సీలింగ్ వచ్చిన తరువాత వ్యాపారస్థుడు ఒక పైసా కూడా యివ్వలేని పరిస్థితి ఉన్నది. అందుచేత వ్యవసాయాభివృద్ధి కోసం బ్యాంకుల ద్వారా ఎక్కువ అప్పులు యివ్వవలసిన పరిస్థితి ఉంది. బ్యాంకులు 10 ఎకరాల లోపువారికి యివ్వడం లేదు. గ్రామాలలో రెండు మూడు ఎకరాలున్న రైతులకు బ్యాంకుల నుండి అప్పులు యిప్పించి తద్వారా వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈనాడు రైతు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఉత్పత్తిచేస్తే తగిన కిట్టుబాటురేటు దొరకడం లేదు. కిట్టుబాటు ధర ప్రభుత్వంవారు చూపించి తద్వారా రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పంటల కోసం ఎంత ఖర్చు పెట్టినప్పటికీ పంట వస్తుందనే నమ్మకం రైతుకు లేకుండా పోయింది. అందుకని భీమా పథకము ఏర్పాటుచేసి తద్వారా రైతులను కాపాడాలని కోరుతున్నాను. రైతులకు బావులకు సబ్సిడీ యిస్తున్నారు. కాని బావి ప్రవ్వితే నీరుండడంలేదు. అందుకని రిగ్స్, పంప్ సెట్సు ఏర్పాటు చేసి యిరిగేషను డెవలప్ చేయాలి. మన రాష్ట్రంలో చిన్నతరహా మధ్యతరహా స్కీములు (శ్రీ)కాకుళం, విశాఖపట్టణం, నల్గొండ జిల్లాలలో ఏర్పాటుచేశారు అవి మోస్టు బ్యాక్‌వర్డు పరియాస్ అన్నారు. అన్ని జిల్లాలలో యిలాంటివి చేసి తద్వారా చిన్నతరహా రైతాంగం వ్యవసాయ కూలీలను రక్షించాలని విజ్ఞప్తిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):—అధ్యక్షా ! వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండు సంతోషదాయకం. ముఖ్యంగా ఆంధ్రదేశంలో 10 సంవత్సరాలనాడుండిన పరిస్థితి నేటిపరకు జరిగిన అభివృద్ధి అవలోకించినట్టయితే ఎంతవరకు మనం వ్యవసాయంలో అభివృద్ధి చెందామనే విషయం తేటతెల్లంగా అర్థంకాకతప్పదు. ఉదాహరణకు యివ్వాళ మన అగ్రికల్చరులో ఉద్యోగస్థులు ఎంతోమంది పరీక్షలు పాసయి చెప్పుచేసే అనేకమైన ఎక్కువ యీల్డ్ యిచ్చే విత్తనాలను తయారుచేసి యిచ్చారు. అంతేకాకుండా మహత్తరమైన తెగుళ్లు వచ్చిపడ్డాయి. అన్ని తెగుళ్లను నివారణ చేయడానికి రాత్రింబవళ్ళు కృషి చేసినటువంటి ఉద్యోగులకు అభినందనలు తెలియచేస్తున్నాను. రాత్రింబవళ్లు అగ్రికల్చరు అభివృద్ధి కోసం తాపత్రయం పడినవారిగురించి ఒక్కమాట కూడా చెప్పక పోవడం వారి కృషిని ప్రోత్సహించినట్లు కాదు. అగ్రికల్చరు ఏమీఅభివృద్ధి కాలేదనే పదాన్ని వాడడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. వ్యవసాయం అభివృద్ధి చేయడానికి ఉద్యోగులు మంత్రిగారు చేసిన కృషిని ఎవరూ కాదనలేరు. ఉదాహరణకు 1964 లో మా పెద్దలు చెబుతూండేవారు. ఒక తెగులు వస్తే రక్షించలేక భూములను పోగొట్టుకునే పరిస్థితిని అనుభవించేవారు. ఇప్పుడు రైతాంగం మహానందం అనుభవిస్తున్నారు. ఇప్పుడు ఎక్స్‌పర్ట్సు చేసిన కృషి ఫలితంగా అన్ని తెగుళ్లను నాశనం చేస్తున్నారు. అంధ్రదేశ వ్యవసాయానికి వారు అచంచల భక్తి విశ్వాసంతో చేసిన కృషికి వారిని తప్పకుండా మనం అభినందించాలి. ఇది మరుపు రాని విషయం. మెర్యూర్సు విషయంలో లోపాలున్నా అక్కడక్కడ ఉండవచ్చు. మెన్యూర్సు కల్తీ జరిగినవి, మందులలో కల్తీ జరిగింది అంటే నూటికి ఒకటో అరో జరిగితే జరుగవచ్చు, దానిని తొలగించాలి. అంతమాత్రంచేత అందరూ అంచగొండి ఉద్యోగులే అంటా కల్తీయే అనడం హాస్యాస్పదం. ఎక్కడయినా ఉంటే ఉండవచ్చు జనబాహుళ్యంలో లోపాల్ని పరిశీలించి సవరించాలి. వారు ఎంతో కష్టపడిన పెద్దమనుష్యులు, వారి కృషిని మెచ్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. చెరుకు ధర గురించి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. చెరుకు మొదటి దుక్కి నుంచి ఫ్యాక్టరీకి చేర్చేవరకు ఎంతో ఖర్చవుతుంది. అందుచేత

వారికి కనీస ధర నూరు రూపాయల చొప్పున టన్నుకి యివ్వాలని కేంద్రానికి సలహా యివ్వడం శ్రేయోదాయకం. దానిగురించి కేంద్రానికి తెలియచేయాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. పాడిపరిశ్రమ చాలా సంతోషదాయకంగాను ఆనందదాయకంగానూ ఉంది; అని చెప్పడమే తప్ప తూర్పు గోదావరిలో ఏమీ లేదని చెప్పడానికి విచారంగా ఉంది తూర్పు గోదావరి జిల్లాలో పాడి పరిశ్రమ పెట్టడానికి మంత్రివర్యులు యింకా ఎందుకు ఉద్యుక్తులు కారో అర్థంకావడంలేదు. అక్కడ ఒక పథకం పెట్టండి. ఎక్కడో పంజాబు నుంచి ఎ తెంతో పాలు యిస్తే పళ్ళవులను తీసుకువస్తారట. వాటిని అన్ని జిల్లాలలోను పెడుతున్నారు. మేము ఆ పళ్ళవులను చూసి ఆనందించే అవకాశము మాకు దొరకదాఅని మా జిల్లా రైతులు అంటూ వుంటారు. ఎటువంటి అపవాదు రాకుండా వుండేదానికి మాకు కూడ అటువంటి అవకాశాన్ని కలుగచేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రములో వ్యవసాయాభివృద్ధి రావాలంటే రైతులలో వున్న లోపాలను సవరించాలి. అధిక ోత్పత్తిని ఎట్లా సాధించాలి, ఎప్పుడు ఏ రకమైన ఎరువులు వాడుకోవాలి అని తెలుసుకోడానికి వీలుగా రైతు బిడ్డలు వ్యవసాయ పట్టభద్రులు అయ్యే అవకాశమును కలుగచేయాలి. ప్రతి రైతు బిడ్డ అగ్రికల్చరల్ యూనివర్సిటీకి వెళ్ళి ఫ్రీగా ఆ విద్యను నేర్చుకోవడానికి అవకాశము కల్పించాలి. పంజాబులో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లే వ్యవసాయము చేస్తున్నారు. కాని ఇక్కడ ఫస్టు ఫారమ్ పాస్ కాగానే ఉద్యోగము కొరకు వెతుకుతారు. ఏ రకమైన విత్తనాలు ఎప్పుడు ఉపయోగించాలి, ఏవిధంగా అధికోత్పత్తిని సాధించాలని వ్యవసాయదారుడు తెలుసుకోవడానికి వీలుగా రైతు బిడ్డలకు అగ్రికల్చర్‌లో ఫ్రీ ఎడ్యుకేషను యిప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ):— అధ్యక్షా! మత్స్య పారిశ్రామిక, మార్కెటింగ్, వ్యవసాయ, అటవీ శాఖామంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తున్నాను. మార్కెటింగ్, శాఖా మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు, లా గ్రాడ్యుయేట్స్, భవిష్యత్తులో సమర్థులని నిరూపించుకోగలరు. కాని వారికి తగిన పోర్టుఫోలియో లేదేమో అనిపిస్తున్నది. అడవులు, వన్యమృగాలను పెంచడములో అపాయ్యత చూపించిన రాజవంశీకులు రాజా సాగిమూర్యనారాయణ రాజుగారు సమర్థులు. వ్యవసాయములో కాకలుతీరిన వెంకటరత్నంగారు వ్యవసాయ శాఖకు వుండడము మన అదృష్టము. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు వారికి బాగా తెలుసు. సాంఘిక సేవలో అత్యంత ఉత్సాహముతో వున్న యమ్. వి. కృష్ణారావుగారిని అభినందిస్తున్నాను. వారు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇచ్ఛాపురం నుంచి బందరు పరకు 800 మైళ్ళ సముద్రతీరప్రాంతంలో వున్న 10 లక్షల మంది జాలర్ల పరిస్థితి హరిజన, గిరిజనుల పరిస్థితి వలె వున్నది. ప్రత్యేకముగా శ్రీకాకుళం జిల్లాలోనే 3 లక్షల మంది జాలర్లు వున్నారు. వారి పరిస్థితిని గురించి ఆలోచించినపుడు హృదయము కరిగిపోతుంది. డొంకలూరునుంచి కాసిబుగ్గ వరకు 2 లక్షల మంది వున్నారు. సోంపేట తాలూకా మొత్తము అటు సముద్రానికి, ఇటు ట్రంక్ రోడ్డుకి మధ్య వున్న 800 గ్రామాలలోనివారు అగ్నికుల

ఉత్పత్తియలే. వీరికి ప్రత్యేక సదుపాయాలు ఇప్పటికే లేవు, దానికి కేంద్రముగా బారువ వుంది. బారువలో 12 వేల జనాభా వుంది. బారువకు ఆనుకొని కొన్ని వందలమంది మత్స్యపారిశ్రామికులు వున్నారు కళింగపట్నం, ఇచ్ఛాపురము, సోంపేట, నరసంపేటలో హాస్పిటల్స్ వున్నవి. నరసంపేట, సోంపేట, ఇచ్ఛాపురములలో వున్నవి గవర్నమెంటు హాస్పిటల్స్ అయినవి. మత్స్యపారిశ్రామికులతో కూడుకొని వున్న, లక్ష ప్రజలతో ఆనుకొని వున్న బారువలో యల్. యఫ్. డిస్పెన్సరీవుంది కాని గవర్నమెంటు హాస్పిటల్ లేదు. వెనుకపడిన ప్రాంతాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని దానిని గవర్నమెంటు హాస్పిటల్‌గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నాను. అక్కడ వున్న హైస్కూల్సులో సూటికి 30 మంది మత్స్యపారిశ్రామికుల పిల్లలే. అక్కడ 660 మంది పిల్లలు వున్నారు. అక్కడ గవర్నమెంటు కాలేజి పెట్టాలని కోరినప్పటికి ఇంతవరకు పని జరగలేదు. వెనుకపడిన జాతులవారికి అవకాశము కలుగచేయడానికి వీలుగా శ్రీకాకుళం ప్రాంతములో ఒక కాలేజీని పెట్టాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. దామోదరరావు (బుగ్గారం) :—అధ్యక్షా, మనది వ్యవసాయ దేశము. మన రాష్ట్రములో సూటికి 70 మంది వ్యవసాయము పైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ గురుతర బాధ్యతను వ్యవసాయ మంత్రిగారు తీర్చిదిద్దవలసి వుంది. వ్యవసాయమంత్రిగా కాకానిగారు వచ్చినందుకు మేము సంతోషపడ్డాము. పెద్ద మనిషి, వయోవృద్ధుడు, నిష్పాక్షికముగా వ్యవహరిస్తారనుకొన్నాము. వయోలోపమో, భావలోపమో అర్థము కాలేదు. తెలంగాణాలో ప్రతి పండించిన రైతులకు తీరని అన్యాయము చేశారని అనకతప్పదు. ఆంధ్రప్రాంతములో 7 ప్రత్తి కొనుగోలు కేంద్రాలు స్థాపించి తెలంగాణాలో ఒక్కటి వుంచకపోవడము విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. రామగుండంలో స్పిన్నింగు మిల్ వున్నప్పటికి ప్రభుత్వ పక్షాన ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని వుంచకపోవడము చాల విచారించవలసిన విషయము స్పిన్నింగు మిల్సు వారు పత్తిరకు కొంటున్నారు? ఏమి ధర నిర్ణయించాలనే రెస్ట్రిక్షన్సు లేకుండా చాలని మాపైన లూటీకి విడిచి పెడుతున్నారు ఇంత పక్షపాతముతో వుండవలసిన అవసరము ఏమి వచ్చినది?

(శ్రీ) కె. వెంకటరత్నం :—అధ్యక్షా, ఒక్కనాపైనా పిటిషను పంపించి, ఇక్కడ కూడ ప్రత్తి వుంది. కొనుగోలు కేంద్రాలు కావాలని అడిగితే మేము ఏమైనా చెప్పగలము. కాని వారు ఇక్కడ చెబుతున్నారు.

(శ్రీ) కె. చామోదరరావు :—తుమించాలి. క్వింటాలుకు 400 రూపాయలు యిప్పిస్తామని ప్రోత్సహించి ప్రత్తిని పండించమంటే పండిస్తున్నాము. అన్యాయము జరుగుతున్నది. ధర రాపడము లేదు. అని కలెక్టరుగారిని అడుగుతూ వుంటే ప్రభుత్వాన్ని అడుగుతున్నట్లు వారు చెబుతున్నారు. వారికి తెలియము అంటే కేవలము మమ్ములను మోసగించే ఉద్దేశ్యము తప్ప వారి ఉద్దేశ్యము వాస్తవము కాదని మనవి చేస్తున్నాను. ఇన్ని రోజులనుంచి తెలుసుకొనలేదు అంటే ఏమి చేస్తున్నట్లు? బాధ్యతా రహితముగా ప్రవర్తిస్తున్నట్లే అంటున్నాను. కాకి జవాన్,

కైె కిసాన్ అన్నారు. ఎవరిని సంతోషపెట్టడానికి ఇది. అక్కడ జవానుకి ఏమి ఆయుధాలు యిస్తారో తెలియదు కాని ఇక్కడ కిసాన్ కి మాత్రము రీసెర్చి స్టేషన్సులో తయారయ్యే విత్తనాలను మాత్రము అందించారు. దానికి కారణం ఏమిటి ? ఏ కైె మ్‌కు ఇవ్వాలో ఆ కైె మ్‌కు అందించడంలేదు. ఎరువుల పరిస్థితి గురించి సోదరులు చాలా మంది చెప్పారు. స్వంత పూచీపై పంట పండించుకుంటున్న రైతులపై ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. వైా ఈల్డు వెరైటీస్ కి నైట్రోజన్ ఎరువులు ఎక్కువగా ఇస్తూవుంటాము కనుక ఎక్కువగా రోగాలు వస్తూవుంటాయి. దానిని కంట్రోలు చేయడం వేప రైతులకు స్వాధీనం కావడం లేదు. ఎరువులలో కల్తీ వుంటున్నది. వాటిని పరిశీలించాలి. పంటలు రోగం వచ్చి పాడైతే ప్రభుత్వం రేమ్యునరేషన్ ఏమీ ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వం పై ఆశలు పెట్టుకొని వుంటే వారికి ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:—I now adjourn the House to meet again at 4.00 p.m.

(The House then adjourned till Four of the clock)

(The House re-assembled at Four of the clock)

(Mr. Speaker in the Chair)

Discussion on the Soaring Prices of Food-grains and scarcity of Kerosene.

(శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా ! మన మంత్రిగారు యిచ్చినటువంటి యీ వివరణ పరకంగాను యీ సమస్య మీద వారి అభిప్రాయము తెలియజేసేదిగాలేదు. దీనిలో కావలసినటువంటి సమాచారము, మా అభిప్రాయాలను చెప్పడానికి వీలుగా లేదు. ముఖ్యంగా మనకు వున్నటువంటి పంట, ప్రొడ్యూసర్స్ సీడ్స్ పోగా మార్కెటులోకి వచ్చేది ఎంతో ప్రభుత్వానికి తెలియదేమో దానిగురించి చెప్పలేదు. అందువల్ల మేము యిచ్చే సూచనలు, యితర డేటా ప్రకారముగా యివ్వవలసి వుంటుంది. ఆహార సమస్య గురించి చాలా సీరియస్‌గా అభిప్రాయపడుతున్నట్లు మన దేశానికి ప్రధాన మంత్రిలుగా వచ్చినటువంటివారు చెబుతూ వచ్చారు. మన రాష్ట్రపతిగా వున్నటువంటి శ్రీ రాధాకృష్ణన్ గారు Food supply is a most elementary thing. If we have life we can then develop life. అని చెప్పారు. నెహ్రూగారు చెప్పారు. It is really a folly to talk of culture and even of God when human beings starve and die. అని. తరువాత ప్రధాన మంత్రిగా వచ్చినటువంటి లాల్ బహద్దూర్ శాస్త్రిగారు, ప్రధానమంత్రి అయిన మొట్టమొదట ప్రెస్ కాన్ఫరెన్స్‌లో, ధరలను అదుపులో పెట్టడమే నా ప్రధాన ధ్యేయము అని చెప్పారు. ఇందిరాగాంధీగారు అధికారములోకి వచ్చిన తరువాత కేబినెట్ సబ్ కమిటీని వేశారు, పెద్ద ప్రయత్నము చేస్తున్నామని దేశానికి వాగ్దానము చేశారు. అయినప్పటికి ధరలు ప్రభుత్వము అదుపులో లేకుండా ఎప్పటికప్పుడు పెరుగుతూ వస్తున్నాయి. తగ్గడం లేదు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, ప్రణాళికా విధానము ప్రారంభించిన తరువాత

కూడా— ఎప్పుడు ధరలు తగ్గడము లేదు. వివరాల్లోకి ఎక్కువగా పోనుగాని మంత్రిగారు యిచ్చినటువంటిదానిలో ధరలు ఎందుకు పెరుగుతున్నాయనేదానికి యిచ్చే అర్గ్యూమెంట్స్ చాలా హాస్యాస్పదంగా వున్నాయి. మార్కెట్టులో డిమాండు అండ్ సప్లయి వల్ల ధరలు పెరుగుతున్నాయన్నారు. మన రాష్ట్రములు సర్ప్లస్ అయినప్పుడు ధరలు పెరగడానికి డిమాండు అండ్ సప్లయి ఎట్లా కారణమో అర్థము కావడము లేదు. స్పీడ్‌కు మించి ప్రొడక్షన్ వున్నప్పుడు ధరలను ఎందుకు అదుపులో పెట్టలేకపోతున్నారు? మన దేశము జోలె పట్టుకొని పరాయి దేశాల చుట్టూ తిరిగి 1956 నాటికి 2 కేజీ 500 కోట్ల విలువచేసే ధాన్యాలను దిగుమతి చేసుకున్నది ఆ తరువాత 8 కేజీ 500 కోట్ల ధాన్యము దిగుమతి చేసుకున్నారు. ఇంత దిగుమతి చేసినా దానిని మార్కెట్టులోకి రిలీజ్ చేసి కంట్రోలు చేసి ధరలను అదుపులో పెట్టలేక సప్లయి అండ్ డిమాండు ఆర్గ్యూమెంట్ చెబుతున్నారంటే ఫస్ట్లూకాస్‌గా పెద్ద వ్యాపారస్తులు దొంగ వ్యాపారస్తుల తరపున ప్రభుత్వము వకాల్తా పుచ్చుకొని ఆర్గ్యూమెంటు చేస్తున్నవన్నమాట. అది మీనమో యించి ఆలోచించాలి. ఫేర్ ప్రైస్ షాప్స్ పెట్టాలని ప్రయత్నము చేశారు, కో ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ అని ప్రయత్నము చేశారు, బఫర్ స్టాకు పెట్టి ప్రయత్నము చేశారు, తరువాత చెక్ పోస్టులు అని చెబుతున్నారు, చీటికి మాటికి జోన్స్ అటు యిటు మారుస్తూ తుగ్లక్ పరిపాలన కొన్నాళ్ళు కొన సాగిస్తూ వచ్చారు. ప్రొడ్యూసర్స్ లెవీ మిల్లర్స్ లెవీ అనే మెథడ్ చెట్టారు. ప్రొక్యూర్‌మెంట్ అన్నారు. యిన్ని రకాల పద్ధతులు పెట్టి యీ పీరియడులో యీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వము విఫలం అయిందంటే యిందులో కొంత దీర్ఘంగా ఆలోచించవలసిన విషయము వుంది. ఈ సమస్యను పరిష్కారము చేయడానికి చూడాలి. దీనిలో అదేమీలేదు, ఏదో కొంత డేటా యిచ్చారు, అవసరమైన డేటా లేదు. ముందుచెప్పినట్లు దీని సాల్యూషన్ కొరకు ప్రయత్నము చేస్తున్నారనేది ఏమీలేదు. ఓపెన్ మైండ్‌తో వుంటే మేము చెప్పేది విని ఆ తరువాత పరిశీలించి ఆలోచించి చేస్తే బాగుంటుంది.

(శ్రీ చల్లా సుబ్బారాయుడు:— ఓపెన్ మైండుతో వున్నానని చెప్పాను, అందరి సలహాలు తీసుకొని నిర్ణయము చేస్తాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ:— చర్చించి ఆ తరువాత నిర్ణయాలకు వద్దాము. ధరలు పెరుగడానికి కారణం ఏమిటి? నేను ప్రొడక్షన్ విషయములోకి పోవడము లేదు. దేశము మొత్తము మీద చూచినప్పుడు ప్రణాళికా టార్గెట్సులో పార్టుఫాల్ వుంది. అది ఒక కారణము, కాని మన రాష్ట్రము అట్లా గాదు. మనది సర్ప్లస్ స్టేటు. ప్రొడక్షన్ విషయము పోనీ, అనేక సందర్భములలో మాట్లాడుతున్నాము. ఎవేలబుల్ ఫుడ్ వుండి పీపుల్‌కు అందించడం లేదనేది, స్వాతంత్ర్యము రాకముందు నుండి, రెండవ ప్రపంచ యుద్ధకాలము నుండి నేటివరకు ప్రతిఒక్కరు గుర్తించిన విషయము. ఉన్నటువంటి ఫుడ్ స్టఫ్‌ను హోర్డు చేసి మార్కెట్టులోకి రాకుండా ధరలు పెంచే శక్తులు సంఘములో వున్నాయనే విషయము అందరు అంగీకరించిన విషయము. దానిని మొనట దృష్టిలో పెట్టుకోవాలి. వారు నిల్వ చేయడానికి

ఎవరు అవకాశము కలిగిస్తున్నారు? అంటే బ్యాంకుల నుండి వారికి అడ్వాన్స్‌లు యిచ్చి—ప్రతి సంవత్సరము ఫుడ్ గ్రేన్స్ కొరకు 200 కోట్ల రూపాయలు పెడ్యూల్డు బ్యాంక్సు అడ్వాన్స్ యిస్తున్నాయి. వాని పట్టుగిట్టం చేసి హోర్డింగ్ ఆపుజేసే పని చేయడము లేదు. డైరెక్టుగా ప్రొడ్యూసర్‌కు యిస్తున్నారా అంటే అదీ లేదు. పరకంగాను చిన్న రైతులకు అవకాశము లేదు. పెద్ద రైతులు, రైస్ మిల్లర్స్ ఫుడ్ గ్రెడర్స్ వేర హోర్డు చేయిస్తున్నారు. హోర్డర్సు. వారికి అసిస్టెన్స్ యిచ్చే బ్యాంక్సు, మూడవది గవర్నమెంట్ యిసెడిక్వేట్ అండ్ యినెఫిషియంట్ అండ్ రాంగ్ పాలసీస్, యీ మూడు కలసి దేశములో తిండి సమస్య మీద చాలా చిక్కులు తెస్తున్నాయి. ఈ మూడింటిని గమనించి ఏదైనా పరిష్కార మార్గము ఆలోచించాలి. ఇతర కారణాలు చెప్పకండి. అవి పిట్టి గ్రౌండ్సు, ఎవరు కారణము? 15 ఏండ్ల నుండి 20 ఏండ్ల నుండి ప్రయత్నము చేస్తున్నారు, యీ మూడు కారణాలను తొలగించడానికి ప్రయత్నము చేస్తేనే ఏదైనా చేయడానికి వీలు వుంటుంది. ఇప్పుడు మన రాష్ట్రం సర్ప్లస్ రాష్ట్రం. దేశం మొత్తంలోని ఇంక్రెడిబుల్ నేషనల్ ఫుడ్ పాలసీ ఉండాలన్నారు. అది ఇంకెవరకూ లేదు. భువనేశ్వరులో తీర్మానాలు చేశారు, ఇంతకుముందూ చేశారు; తరువాత చేశారు. భారతదేశంలో హోల్ సేల్ ఫుడ్ ట్రేడ్ స్వాధీనము చేసుకుని నిర్వహిస్తే తప్ప ప్రభుత్వం ప్రజలకు సక్రమంగా ఆహార ధాన్యాలు అందించలేదు, ధరలు అదుపులో పెట్టలేదు అని అనేకసార్లు కాంగ్రెసు వేదిక నుంచి ఫుడ్ కమిటీలు సూచనలు చేశారు. యీ బేసిస్ యిన నేషనల్ ఫుడ్ ఒడ్డటు పెట్టాలని హోల్‌సేల్ ట్రేడు ప్రభుత్వం చేతిలోకి తీసుకుని నిర్వహించడానికి ప్రయత్నం చేయాలంటే కేంద్రీప్రభుత్వంకాని రాష్ట్రీప్రభుత్వంకాని పూనుకోవడంలేదు ఇది కేరళ రాష్ట్రం వారు చేశారు. అది డిఫిసిట్ రాష్ట్రం అయినప్పటికి వారు చేసినప్పుడు సర్ప్లస్ రాష్ట్రమయిన మనకి చాలా సులువు. అది ఆ పాలసి మనం చేసినట్లయితే మనం ధరలను అదుపులో పెట్టడానికి సావకాశం ఉంటుంది. రిజర్వు బాంకువారి స్టడీలో 90% of the rise in prices of other commodities is only due to rise in price of food stuffs." అని ఉంది. ఇతర ధరలు పెరగడానికి ఫుడ్ స్టఫ్స్ ధరలు పెరగడం 90 శాతం వరకూ కారణమని రిజర్వు బాంకువారు వారి సర్వేలో చెప్పారు. ఇప్పుడు మన రాష్ట్రంలో 2.5 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశారు. హైదరాబాదు, సికింద్రాబాదు ట్విన్ సిటీస్‌లో నెలకు 12 వేల టన్నులు ఆహార ధాన్యాలు కావాలి. వైజాగుకు 6 వేల టన్నులు కావాలి. సంవత్సరానికి 2.16 లక్షల టన్నులు హైదరాబాదు, సికింద్రాబాదు, వైజాగులకు కావాలి. ప్రభుత్వం సమగ్రశక్తి సామర్థ్యాలు వినియోగించి తమ విధానం అమలుచేస్తే యీ పట్టణాలకు కావలసిన ఆహార ధాన్యాలు చేతిలో పెట్టుకుంటే మిగిలిన 28000 గ్రామాలకు ఆహార ధాన్యాల సరఫరాకు ఎవరి దయాదాక్షిణ్యాల పయిన వదిలిపారా మరి. ఇంకొక 2 లక్షల 50 వేల టన్నులు దగ్గర పెట్టుకుని రూరల్ సైడు డిస్ట్రిబ్యూషనుకు గాని బఫరు స్టాకు 10 లక్షల టన్నులు పెట్టుకుని రేషనింగు ద్వారా పట్టణాలలో సప్లయి చేయడానికి పది లక్షల టన్నులు చేతిలో ఉంటే మొత్తం మార్కెటు కంట్రోలు చేసి మార్కెటు ధరలకు సప్లయి చేయడానికి అవకాశము ఉంటుంది. ఇది

ఎలా చేయాలో పరిశీలించాలి. ప్రభుత్వము ఇద్దరకు భయపడకుండా ఉండాలి. మిల్లర్సుకు, గ్రామ ప్రాంతాలలో సర్‌ప్లస్ స్టాకు ఉన్న పెద్ద రైతులకు లొంగకుండా ధైర్యంగా వ్యవహరిస్తే ఇది సాధ్యం అవుతుంది. లేకపోతే సాధ్యం కాదు. 1965-66 లో అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషను వేస్తే వారు సమాచారం యిచ్చారు. మన రాష్ట్రంకూడా పరిశీలించారు. స్టీప్లీ గ్రేడెడ్ లెవి పెట్టమన్నారు. మూడున్నర ఎకరాల డెల్టా ప్రాంతంలో ఉన్న వాళ్ళమీద లెవీ వేయవద్దు అన్నారు. 50 బస్తాలు పండించేవాళ్ళమీద లెవి వేయవద్దు అన్నారు. స్టీప్లీ గ్రేడెడ్ లెవి కనుక పెడితే అయిదు ఎకరాలుకనుక ఉంటే ఎకరాకు ఇంత అని, పది ఎకరాలు ఉంటే అంతకంటె కొంచెం ఎక్కువ అని ఇంకా ఎక్కువ ఉంటె ఇంకా కొంచెం ఎక్కువ స్టీప్లీ గ్రేడెడ్ లెవి ఉంటె ఎమిమిదిన్నర లక్షల టన్నులు రాష్ట్రం మొత్తంమీద ప్రొక్యూరు చేయడానికి అవకాశం ఉంటుంది, అని అంచనా వుంది. ఇది కాకుండా ఓపెన్ మార్కెట్ పర్చేజ్ ప్రకారంగా ఇన్‌సెంటివ్ యిచ్చి రెండున్నర లక్షలు సేకరిస్తే మన రాష్ట్రప్రభుత్వం పదిలక్షల టన్నులు చేతిలోకి తీసుకోవచ్చు అన్నారు. 1965-66 లో ఇది చెబితే ఇప్పటివరకు ప్రభుత్వం పరిశీలించ లేదు. ఊరికే తుగ్లక్ మాటలు చెబితే ప్రయోజనం లేదు. 15 వేల టన్నులు కేంద్రప్రభుత్వం తయారుచేసిన ఉప్పుడుబియ్యం ఎందుకూ పనికిరాకుండా చేశారు. ఇన్‌సెంటివ్ ప్రొక్యూర్‌మెంట్ అని శాశ్వతంగా పొరపాట్లు చేస్తున్నాము. పది లక్షల టన్నులు రావడానికి మార్గం అన్వేషించాలి. ప్రొక్యూరుమెంటుకు సోర్సు ఏమిటి లెవి విధ్వంయించి స్టీప్లీ గ్రేడెడ్ లెవి నిర్ణయించి ఫుడ్ కార్పొరేషను ద్వారా ప్రొక్యూరు చేయవచ్చు తరువాత కరవ్షను తగ్గించాలి. కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్ మార్కెటులో ఎంటర్ అయేట్లుగా చేసి రైతులకు కీజనబుల్ రేటు యివ్వాలి. వానికి యింకొక రెండు రూపాయలు అవసరమయితే యివ్వండి మాకు అభ్యంతరం లేదు. బస్తా 40 రూ. లు అయితే రెండు బస్తాలు 80 రూ. లు ఇచ్చివా 100 శాతం వరకూ రైస్ వస్తుంది. రూ. 80 లు అంటే అందులో మిల్లింగ్ చార్జెస్, చిట్టు, తవుడు పోతే ఇన్‌సెంటివ్ చార్జెస్ 65 పైసలు మేరు యిచ్చే అవకాశం వుంటుంది. అది రైతులకు యివ్వవచ్చు. మీడియేటర్సు లాభం పొందకుండా చూడాలి, డిస్ట్రిబ్యూషను మెకానిజము కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారాగాని ఫెయిర్ ప్రైస్ షాప్స్‌ద్వారాగాని పెట్టవచ్చు. ఇది నిజంగా జరగడంలేదని మంత్రిగారు అంగీకరించారు. దానికి ఒక పాపులర్ కమిటీ వేసి విజిలెన్స్‌గా కంట్రోలు పెట్టి కన్స్యూమరుకు అజమాయిషి వుంటే డిస్ట్రిబ్యూషను సరిగా జరిగే అవకాశం వుంది. పోతే మరొక విషయం ఉంది. రైతులు మా దగ్గరనుంచి రూ. 40 లకు తీసుకుంటారు, మాకు కావలసిన సరుకులమాట ఏమిటని అడుగుతున్నారు. ప్రభుత్వ ముకు ఇంటిగ్రేటెడ్ ప్లాన్ ఉంటె రైతులకు కావలసిన క్రెడిట్, ఫెర్టిలైజర్సు, సీడ్సు, ఇంప్లిమెంట్సు, సోప్స్, కిరోసిన్, సైకిల్సు, వెటిటబుల్స్, పల్సెస్ ఇవన్నీ మీకు చేశాడు, మీ అసమర్థత్వం అంటె చెప్పలేనుకాని అవసరమయితే స్టాఫ్‌ను వేసి ఒక ఇన్‌స్టిట్యూషనును పెట్టి వారికి కావలసిన సీడ్స్ వారు పంటలో ఏపర్సంటేజి ధాన్యం యిస్తారో ఆమేరకు వారికి సప్లయిచేస్తే బాగుంటుంది. వారికి ఇన్‌సెంటివ్

పర్చడుతుంది. ఇలాంటి సౌకర్యాలు రైతు పండించే సర్ ప్లస్‌నుబట్టి వారికి కో-ఆపరేటివ్ సొసైటీస్‌గాని ఫుడ్ కార్పొరేషనుగాని పెట్టి వారికి సప్లయి చేస్తే బాగుంటుంది. ఆ ప్రయత్నం ప్రభుత్వం చేయాలి. తరువాత జి. పార్థసారధి, జి. సుబ్బారావుగారలు ఒక సర్వే చేశారు. వెస్ట్ గోదావరి జిల్లాలో కొన్ని గ్రామాలు ఎవరివో అని మూడున్నర ఎకరాలున్నవారినుంచి ధాన్యం తీసుకుంటారనే బాధ మీకు అక్కరలేదు. వారు మార్కెటు సర్ ప్లస్ గురించి సర్వే చేసి డాటా తీశారు. ఒకటినుంచి అయిదు ఎకరాల రైతుకు మొత్తం ప్రొడక్షను 50 శాతం వుంది. మార్కెట్ సర్ ప్లస్ 8 శాతం వుంది, వారు న్యాయంగా కళ్లంలో అమ్ముకుంటారు. మధ్యతరగతివారు అయిదునుంచి పదిహేను ఎకరాలున్న వారు ప్రొడక్షను 82 శాతం ఉంటే మార్కెట్ సర్ ప్లస్ 35 శాతం వుంది, వారికి గ్రేడెడ్ పద్ధతిలో ఇన్ సెంటివ్ యివ్వాలి. 15 ఎకరాలకు పైన డెల్టావానినుంచి మొత్తం 52 శాతం పండిస్తున్నారు, వారి మార్కెటు సర్ ప్లస్ 57 శాతం ఉన్నది. మొత్తం ప్రొడక్షనులో 25 శాతం 10 లక్షల టన్నులు వారినుంచి మనకు వచ్చే అవకాశం ఉంది. పెద్దవారు ప్రభుత్వ ముకు వ్యతిరేకత చూపుతారని భూస్వాములకు భయపడి ప్రభుత్వం చర్య తీసుకోకుండా ఉంటే ప్రభుత్వము ఏమీ చేయలేదు. ధైర్యసాహసాలు ప్రభుత్వానికి ఉంటే యిది సాధించవచ్చు. లేకపోతే డివాల్యుయేషకు పైములో 1960 లో ఏ ఫలితాలు ఎదుర్కొన్నారో ఇప్పుడు ఆ పరిస్థితే రావచ్చు. లోయస్ట్ గ్రూప్‌కు తక్కువ ధరలు యిస్తున్నారు. ఈ చిన్న రైతులనుంచి కొని నిలవచేసి, మిల్స్‌లో వాటాదారులుగా ఉండి, బాంక్సులోనున్న సంపాదించి అవసరమయితే తడిసిపోయిన ధాన్యం కేరళకు ఎగుమతిచేసి లక్షలు సంపాదించి ప్రభుత్వానికి రెండున్నర కోట్ల రూ. లు ముడుపులు చెల్లించేవారలకు ప్రభుత్వం లొంగకుండా యీ సమస్య ప్రభుత్వం జాగ్రత్తగా పరిష్కరించాలని యిది ఒకటే మార్గమని మనవిచేస్తున్నాను. అసలు ధర చూడండి. హైదరాబాదు, సికింద్రాబాదు, వైజాగులలో స్టాట్యుటరీ రేషనింగున్న వచ్చినప్పుడు అవి బ్లాక్‌మార్కెట్‌లోకి తరలించడానికి అనకాశము లేనప్పుడు క్వింటాలు ధర రూ. 118 లు ఉంది. కొంచెము ఎక్స్ పెరిమెంటు చేసి తెచ్చుకోమన్నారు. 1970, 71, 72 వచ్చేటప్పటికి ధరలు బాగా పెరిగిపోయాయి. ఎప్పడయినా నీడ్సు ఉన్నచోటికి సర్ ప్లస్ ఉన్నచోటనుంచి వెళ్లడానికి అవకాశం ఇచ్చి పంపించామంటే అక్కడ వుండే నీడ్సుని ఆధారం చేసుకొని స్టాకును విత్‌హోల్డు చేసి వాళ్ల కక్కుర్తిని పెంచి మెట్టప్రాంతాలకు ఈ రకంగా పైసెన్స్ పెంచి మార్కెటు అంతా డిస్ట్రాయి చేసేటటువంటి పద్ధతులలో చేస్తారు. ఎప్పడయినాసరే అలాంటి ఫ్రీ మూవ్‌మెంటుకు అవకాశం ఇవ్వవద్దు. పంజాబీసు దేశం అంతటా కావాలని అడుగుతున్నారు. ఎందుకంటే—వాళ్లంతా ఇతరచోట్లకు తీసుకొనిపోయి ఇష్టంవచ్చిన ధరకు అమ్ముకోవడానికి అడుగుతున్నారు. దానిమీద చర్చకూడా జరిగింది. గవర్నమెంటు జోనల్ సిస్టమ్‌కాని ఇంకొకటిగాని మొత్తంమీద అది చేతిలో పెట్టుకొని సఫిషియంటు స్టాఫ్‌ను కంట్రోలులో పెట్టుకొని మార్కెటులో పైసెన్స్‌ను సరయిన పద్ధతులలో అదుపులో పెట్టడానికి ధైర్యమయినటువంటి ఒక స్టెప్ తీసుకోనడానికి కావలసిన మెకానిజం మనం ఏర్పాటు చేసుకోకపోతే ఫుడ్‌గ్రెయిన్

రకంగామాత్రం దీనిని చేయలేరు. దానినిమాత్రం ప్రభుత్వం పట్టితో పెట్టుకొని చేయమని మనవిచేస్తున్నాను. **Mill levy is a miserable failure.** ఇది ఫార్స్. దీనిలో ఎందుకు చెప్పలేదో, దీనిని ఎందుకు తీసుకొనిరావడంలేదో, నాకు అర్థం కావడంలేదు. ఇదిమాత్రం ఈ హౌసులో డిక్లేర్ చేయాలి—ఇది ఫార్స్, ఇదిమాత్రం మనం చేయకూడదని. మిల్లర్సుదగ్గరకు వెళ్ళి నీవు మిల్ చేసినటువంటిదానిలో నాకు 50 % కొన్నిచోట్ల, 25 % కొన్నిచోట్ల, 75 % కొన్నిచోట్ల జోన్సులో యిమ్మని అడుగుతున్నారు. మిల్లరు 1000 బస్తాలు కొంచె 200 బస్తాలు అయినా అక్కౌంటు గవర్న్ మెంటుకు చూపిస్తాడా ? మన మంత్రిగారిని చెప్పమనండి. ఆది చూపించరు. దీనిలో 800 బస్తాలు మళ్లీ ఇష్టంవచ్చినట్లు చేసుకుంటున్నారు. రెండవది-రూ. 35 లు రేటులో ఉండేటటువంటి పద్ధతులలో మనం బియ్యాన్ని అడుగుతున్నాము. రూ. 57 లకు మార్కెట్టులో కొన్నటువంటి మిల్లరు నీకు ఇచ్చినదానిలో వచ్చేటటువంటి 50 లక్షలు, 60 లక్షలు నష్టం అంతాకూడా ఎక్కడ భర్తీ చేసుకుంటాడు అంటే ఫ్రీ మార్కెట్టులో దాన్ని అంతా కలిపి కన్స్యూమర్ మీద తెచ్చుకొంటున్నాడు. ఇది ఇమ్మోరల్, ఫ్రాడ్యులెంటు, చిటింగు ది పబ్లిక్. ఈ మాటల కంటె తక్కువ అని అనడానికి వీలులేదు ఇక్కడ నుంచి డిక్లేర్ చేసి ఆ పాలసీని తప్పించాలని చెప్పాలి. మిల్లర్సు మీద ఆధారపడే పద్ధతి మంచిది కాదు. నేడు కూడా మాట్లాడాను. మిల్లర్సుకూడా సిద్ధమే. ఈ గుంజాటంలో కంటె వాళ్ళ ఇష్టం వచ్చినట్లు మనం చేయాలి. మనం ప్రొక్యూర్ చేసినటువంటి ధాన్యంలో మిల్లర్సుకు ఒక న్యాయమైనటువంటి పద్ధతులలో ఇంతో అంతో మిల్లింగు ఛార్జెస్ ఇవ్వండి. ఇంత దిగుబడి ఇమ్మని మిల్లరగ్గరనుంచి తీసుకోండి. ఆ దిగుబడి లెక్కల ప్రకారం నిర్ణయించి తీసుకొని ఆ రైసును దగ్గర పెట్టుకొని దానిని సక్రమంగా పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ చర్యలు తీసుకోకుండా మాత్రం సాధ్యం కాదు. అన్నిటికంటె ముఖ్యమైనది **Popular Food Committees at the State level, district level and at the Co-operative Society level**—వీటిని చేసి ప్రొక్యూర్ మెంటులో వచ్చే అన్యాయాలు, ఈ డిస్ట్రిబ్యూషనులో వచ్చే అన్యాయాలు, లంచాలు ఇవన్నీ లేకుండా చేయాలంటే, దొంగ మార్కెట్టును అదుపులో పెట్టాలంటే, సక్రమంగా పంపిణీ జరగాలంటే, ప్రభుత్వం తీసుకున్న మేరకు ప్రజలకు ఉపయోగ పడేట్లు చేయాలంటే ఈ రకమైనటువంటి పాపులర్ కమిటీలను వేయడానికి వెంటనే నిర్ణయం తీసుకొని అమలు పరిస్తే సాధ్యం అవుతుంది. మొన్న కాంగ్రెసు సభ్యులతో సమా మాట్లాడిన ప్రతి ఒక్కరు ఈ సంస్థమీద ఆవేదన ఆందోళన వెలిబుచ్చారు. ఇది పంట వచ్చే తరుణం. చివరికి నవంబరు వచ్చేటప్పటికి ఏ పరిస్థితి వస్తుందో ఆలోచించి దానిని సీరియస్‌గా ఉభయ పక్షాలనుంచి అందరి యొక్క అభిప్రాయాలను తీసుకొని అవి మనస్సులో ఉంచుకొని ఈ సమస్యయొక్క ప్రాధాన్యతను తీవ్రంగా అర్థం చేసుకొని దానిని ఇప్పటినుంచి ప్లాను చేసుకుంటే తప్ప సాధ్యం కాదు. తిరిగి లీన్ మంత్సు వచ్చిన తరువాత—చేయి కాలిన తరువాత ఆకుముట్టుకున్నట్లు లేక కొంప అంటుకున్న తరువాత జావి త్రవ్వినట్లు —ఇలాంటి

పనులు చేయకుండా వెంటనే ఈ సంస్థమీద నిర్దిష్టమైన చర్యలు తీసుకొనడానికి ప్రయత్నం చేయాలి. ఈ రకంగా ఆలోచిస్తే తప్ప మరొక రకంగా పరిష్కారం చేయలేరని నేను ఖచ్చితంగా చెబుతున్నాను.

Sri M. Narayana Reddy :—Sir, the long note given by the Hon'ble Minister for Civil Supplies listed many constraints and difficulties in the matter of procurement as well as more rice to the fair price shops. While appreciating the difficulties listed here on account of natural circumstances or the circumstances beyond his control, I would like to suggest few measures to be taken. That it is to say, it is no use supply will be all right if production is more. We are only tackling the end result without attempting to tackle at the root cause, that is production. You will kindly notice from the statistics furnished that the entire area under rice in our State which is considered to be the grannery of India for rice is hardly 65 lakhs acres but under normal conditions in the preceding years, it was 80 lakhs acres under rice. What is the total production that we have made consistently ? It is 40 to 41 lakhs acres. If we look at these figures, you will surely conclude that there is much under-production in the average yield from each acre. Hardly half ton of rice is being produced from our lands in this State where the peasants are use to produce paddy from many many decades. It is there we have to tackle the problem. Unfortunately there does not appear to be adequate and proper coordination between the Agriculture Minister and the Advisory Institution, i.e., Research Institution of the Agriculture University. Three years ago I was a member of the Delegation which visited on behalf of the Central Government Punjab and Hariyana. We were asked to find out about the real reasons for the production that they had in wheat in a period of three to four years. We were there for three to four days and we were glad to find out that every kisan accepted or acknowledged the services rendered by the Ludiana Agriculture University. But unfortunately our University has not played a role that is expected of it. Therefore, I would suggest that there should be a Co-ordination Committee between the Civil Supplies and the Agriculture Department and the University. All the three of should sit together and see how they can produce more rice so as to make it available either for the buffer stock as suggested by the Hon'ble friend or for giving it for Central pool or for giving it to the fair price shops without any subsidy whatsoever.

As you know,we must all realise that rice is a commodity which is in short supply not only in India but also in the world market. Whoever produces more rice will give it to central pool. We did not seem to have realised or given sufficient importance. Therefore, if we produce more rice and given to the central pool, we will not only be surplus but also giving bonus and also feeding those areas in which rice in short supply. In this regard what is to be done first? We did not tackle in the beginning. In the districts like the East Godavary District and West Godavary District the average yield appears to be more. This Co-ordination Committee should identify the areas district-wise or block-wise in three regions. Which are the areas which are really ow productive, i.e., the average yield per acre of paddy is much low

After identifying those areas, we must immediately take measures about the importance in the increase in the yield and importance in their conditions. Now whatever inputs that are necessary to increase the yield, we have to supply them in a coordinated programme to those areas because the ryots who are used to produce more have become sufficiently conscious to get the inputs even otherwise. Therefore, it is here the ryots either or not fully conscious or unable to muster or mobilise resources by way of inputs, there our advice and help is necessary. Unless that is done, the situation would go on like this from year to year. Taking adhoc measures from time to time would not solve the problem.

The second suggestion is, some four years ago, West Bengal also supplied surplus rice to the Central Pool. Soon after the price was fixed, I came to know that they quoted Rs. 5 more per quintal for supply to the Central Pool. They said "unless the Central Government gave Rs. 5 more per quintal, we are not going to supply anything to the Central Pool. We are starving our own people only to maintain our commitment to the Central Pool." Then the Food Minister had to agree to the extra price. That can also be done here with better results and better earnings. I would also beg of him to consider this aspect to increase the quota for Central Pool. By this way we can pass on that incentive not only to the rice millers but also the producers who would come forward and give levy of their own accord.

Then, Sir, it is mentioned that there is some sort of helpless on the party of the Ministry, on the part of the Government with regard to the fixation of levy price because it is referred that the price is fixed by the Agricultural Price Commission. We must realise that our State is on a different footing altogether than other States. That is to say ours is purely agricultural economy and agricultural State, where 70% to 80% people have to depend on land. When we have no control or any ceiling or freezing of prices, on inputs, fertilizers, agricultural implements, seeds and so on and so forth on all these requirements, how can we freeze the levy price and at the same time expect lakhs of tons for the Food Corporation of India, for the Central Pool and for the buffer stocks? That is not practical or realistic, Sir. We must fight for the increase in the heavy price; We must even if necessary call for a conference of those States which are in surplus in rice so that a concerted effort can be made with the Government of India to see that the levy price of paddy is increased to attract more levy or more paddy which is in short supply, Sir. It is very much necessary. There need not be any helplessness on our part. We must fight for the right of our own people and increase the surpluses. That is necessary for the Central Pool as well as for the FCI and fair price shops.

Then, Sir, about the Food Corporation of India. Less said, it is better for the FCI. We need not appreciate, because the agricultural concentration of FCI is in my own district where they have constructed a RCC godown, a very huge establishment costing Rs. 80 lakhs or Rs. 1 crore. With what cost they have constructed, we are surrendering our rice at Rs.81 and purchasing the same rice from them at Rs. 109. A difference of Rs. 28. A difference of Rs. 28 when we are curbing the private trade for making a profit of Rs. 2, 3 or 4,

We ourselves run the orga isation and it is charging 28 rupees. It is high time that the existing structure of the FCI operations are subject d to strict scrutiny and verification. This is something which I cannot stomach, Sir. Rs. 28 in a quintal from a public undertaking organisation, that too within our own State to whom we give and just take after a month or two. Even after a few days, they add charges. This mat er merits immediate examination and consideration of the Government. If they do not come round, we can even do away with the agency of FCI and strengthen our own organisation i.e., Federation of Marketing Society. Federation of Marketing Society is financed by different financial institutions. It is running in losses. Therefore, if a formula or machinery is evolved by the Civil Supplies Department, in collaboration and consultation with the Federation of Marketing Society, I do not think there would be any difficulty in mobilising the supply from rice millers and others.

కష్టపడేవారు పెరిగారు. తక్కువకాకనేకాదు. ఆహారధాన్యాలు తక్కువ ఐపోయినా పనిచేసేవారికి పనియివ్వడములేదు తినేవారికి తిండిలేకుండా చేస్తున్నారు 1963 లో 47 లక్షల టన్నులపట్ట వుండేది దివాలకోరు ప్రభుత్వ విధానాలవల్ల ఈనాడు 4. లక్షలటన్నులు అని చెబుతున్నారు ఈప్రభుత్వానికి సిగ్గులేదాఅని అడుగుతున్నాను. ఆదేరీతిగా 1967-68 లో కోర్స్ గ్రెయిన్స్ ఎందుకూ పనికిరానివని గౌరవసభ్యులు చెప్పారు పూర్వం గంటలు తినేవారం, ఇప్పుడు బియ్యం తింటున్నాము బియ్యం తినటమే కాదు, ఇందిరాగాంధిగారి పుణ్యమా అని ఇక్కడ కూర్చుంటున్నాము నిజానికి ఈనాడు ఆ కోర్సు గ్రెయిన్స్‌కుకూడా నోచుకోలేదు 20 లక్షల టన్నులు వున్నది 15 లక్షలకు దిగిపోయింది. దానికి సిగ్గుపడక్కర్లేదా, ఎందుకు దిగిపోయిందో చెప్పనక్కరలేదా? అంతే మనయొక్క ఎగ్రికల్చరల్ విధానము ఈ ధోరణిలో వుందన్నమాట. ఇక పల్సెస్ విషయము చూస్తే అవికూడా తగ్గిపోయాయి 8 లక్షలనుండి 2 లక్షలకు తగ్గిపోయాయి. మీ దిక్కున్నచోట చెప్పుకోండి అని మాముఖాన ఈ ప్రభుత్వం పారేసింది సుబ్బారాయుడుగారు ఇంత ఘనకార్యం చేశారన్నమాట ఇంకో ఘనకార్యం ఏమి చేశారంటే రెండు బ్లాకులని నాలుగు బాకులు చేశారు. అసంతా బుద్రలేనివని అంటారు. ఈనాడు రెండు బ్లాకులుగా చేస్తే ఒరిగిరది ఏమిటో నాకు అర్థం కావటంలేదు. దాని తాత్పర్యం ఏమిటంటే ఎగ్రికల్చరల్ విధానం పడిపోవటమే గాక ఈనాడు మిల్లర్స్‌చేత బ్లాక్‌మార్కెటు చేయించటానికి పూనుకొన్నారు. అందువల్లనే మన పాలకవర్గం 2 కోట్లు సంపాదించుకొన్నది. మిల్లు లెవి 75 పర్సంటు అంటే దేనిమీద 75 పర్సంటు? పండిన పంట అంతా మిల్లులోకి వస్తుందా అంటే రాదు. మిల్లులోనికి వచ్చిందంతా లెక్కలోకి వస్తుందా అంటే అదీ లేదు అతను ఇచ్చే లెక్క ఒక లెక్కా? అంటే నీయిష్టం వచ్చినట్లు బ్లాకుమార్కెటులో అమ్ముకోమని చెప్పటం అన్నమాట ఒకప్రక్క భూమిని పాడుచేశారు. మరోప్రక్క మిల్లర్స్‌ను బ్లాక్‌మార్కెటీర్స్‌గా తయారు చేశారు. ఇక ప్రొక్యూర్‌మెంటు టార్గెట్ చూస్తే 67-68 లో 7 లక్షలు ప్రొక్యూర్ చేస్తే ఈనాడు రెండువ్వర లక్షల టన్నులు చేశారు. సిగ్గులేదా? ఇదంతా మాయ, మోసం, మ్యాజిక్. దేశంలో 41.25 లక్షల ఆహార గింజలు వున్నాయికదా! ఎందుకు ప్రొక్యూర్ చేయలేదు? ఇక ప్రొక్యూర్‌మెంటు ప్రైయిస్ చూద్దాము. అధ్యక్షులవారు ఏమి తింటారో నాకు తెలియదు. మేము లాంగ్ బోల్ట్ వెరైటి తింటాము. అది 69-70 లో 74 రూపాయలు ప్రొక్యూర్‌మెంటు ప్రైయిస్ వుండేది. అప్పుడు రు. 80-85 లకు అమ్ముతున్నారు. గవర్నమెంటు తన బుద్ధి కుశలతను ఉపయోగించి, ఆధారం చేసుకొని మాయూలుచారు తినే బియ్యం క్వింటాలు రు. 80-85 లకు అమ్ముతున్నది. మాని ఈనాడు మధ్యతరగతివారికి ఉద్యోగులకు ఆ ధరకు పుట్టుమన్నా అంటే లేదు. 69 సైజులు కిలో అమ్మే బియ్యం ఈనాడు రు. 1-35 సైజులకు అమ్ముతున్నారు, అంటే అది వచ్చి అబ్బరం రు. 1-50 సైజులకు అమ్ముతున్నారు. అంటే ప్రజలకు క్వింటాలో 150 రూపాయలకు అందుతున్నది. ప్రజలు మామూలు మాటిపోతున్నారు, వాడికి పడుకు పట్టలయి చేయించండి అని చెబుతున్నాము. పొరపడిపోయాడాయా బియ్యం పట్టలయి పోతున్నది, తల్లి, మోసం

కుట్ర. మేము ఇక్కడ వున్నందువల్ల మాకు అడిగే బాధ్యత వుంది. ప్రభుత్వం చేసే పాపాలను మేము మోయాలి ప్రజలు మలమల మాడిపోతున్నారు. ఇలా ఒక రోజు, ఒక నిమిషం సాగితే విస్ఫోటనమైన పరిస్థితులు వస్తాయి, మనం తుడుచు పెట్టుకుపోతామని మనవిచేస్తున్నాను. ప్రజలపై సాము చేయటానికి వీలు లేని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి (శ్రీ సిపాచ్. సుబ్బారాయుడు) :—అధ్యక్షా! గౌరవ సభ్యులు 11 మంది మాట్లాడారు. చాలా అమూల్యమైన సలహాలను ఇచ్చారు. ధరల పెరుగుదల విషయంలో దేశం మొత్తంపైన ఈ పెరుగుదల జరుగుతున్నదని, ఒక స్టేజికి మించిపోతే దాని ఫలితం చెడుగా ఉంటుందని ప్రతి ఒక్కరికీ తెలుసు. ధరల పెరుగుదల అనేది గౌరవసభ్యులు శ్రీరాములుగారు చెప్పినట్లు డెవలపింగ్ ఎకానమీలో ఫుడ్ గ్రెయిన్స్ మిగిలిన వస్తువులలోపాటు పెరగటం అనేది జరుగుతూ వుంది. మన ప్రధానమంత్రి చెప్పారు. చవాన్‌గారు చెప్పారు. అర్థిక శాస్త్రవేత్తలు సెలవిచ్చారు. శ్రీకృష్ణగారు ప్రతి సంవత్సరం ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. దానిగురించి ఇప్పుడే మనవిచేశాను. సర్ ప్లస్ స్టేటు అయినప్పుడు ధరలు ఎందుకు పెరగాలి అని గౌరవసభ్యులు మనవిచేశారు. ఉత్పత్తిని గురించి లెక్క మేముకుంటె నారాయణరెడ్డిగారు చెప్పినట్లు పంజాబులో గోధుమలు ఆయితేనేమి యీ మధ్యన మూడు నాలుగు సంవత్సరాలుగా బియ్యానికి సంబంధించినంతవరకుకూడా ఉత్పత్తి చాలా ప్రభ్యోండంగా పెరిగినమాట నిజమే. ఇతర రాష్ట్రాలతో పంజాబు మొదలైన రాష్ట్రాలతో పోల్చి చూచినప్పుడు ఈ రాష్ట్రములో ఉత్పత్తి పెరుగలేదనేది నిజంగా విచారించవలసిన విషయమే. మిండేగారుకూడా మేము అప్పుడప్పుడు ఢిల్లీ వెళ్లినప్పుడు చర్చల సందర్భములో చెబుతూ వచ్చారు. "There is something wrong somewhere in Andhra Pradesh" అనే మాట వారుకూడా అనడము జరిగింది. ఇంకొకటి వుంది. పంజాబుకు మనకు బేసిక్‌గా ఒక డిఫరెన్స్ వుంది. నూటికి 44 వంతులు అక్కడ ఎస్యూర్డ్ వాటర్ సోర్సెస్ వున్నవి, 15 శాతము ట్యూబ్ వెల్స్ ప్రభుత్వ సోర్సెస్ వున్నవి, మిగతా ప్రైవేటు ఇరిగేషన్ సోర్సెస్ వున్నవి. మన రాష్ట్రములో కృష్ణా, గోదావరి డెల్టాతప్ప మిగతా ఎస్యూర్డు సోర్సెస్ లేవు. దానికితోడు డెల్టా ఏరియాలోకూడా కొన్ని డిస్‌టిలిటీస్ వున్నవి, మురుగు పారుదల సమస్య వుంది. పోతే 67 మంచి లెక్క తీసుకుంటే ఒక సంవత్సరము ఒక ప్రాంతములో వరదలు వాటివల్ల ధాన్యము దెబ్బతినడము, అంటే ఉత్పత్తి పెరగకపోవడానికి యిదొక కారణము. పంజాబులో ఆగ్రికల్చర్ పైన చాలా పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడము జరిగింది. ఎరువుల విషయములో అయితేనేమి మిగతా విషయాలలో అయితేనేమి చాలా సిస్టమేటిక్‌గా చేస్తున్నారు, చాలామంది మనము ఎంతో నేర్చుకోవలసిన అవసరము వుంది. ఉత్పత్తి పెరిగితేతప్ప యివి అన్ని పరిష్కారము కావడానికి అవకాశాలు వుండవు. ఉత్పత్తి పెరగడానికి కావలసినటు వంటి ప్రయత్నాలు అన్నీ చేయాలని మనవిచేస్తున్నాము. ఉత్పత్తితోపాటు ధరలు పెరిగినప్పుడు—రైతుకు ప్రొక్యూర్ మెంటు ప్రైస్ ఇవండి...

(శ్రీ) వీరప్ప :—ఇప్పుడు రైతు పరిస్థితి ఏమిటి? ఉత్పత్తి గురించి చెబుతున్నారు, ఉత్పత్తి ఉంటే క్రమక్రమంగానే వుండగు, ఇప్పుడు పరిష్కార మార్గము చూపించాలి, ఉత్పత్తి వస్తే చేస్తామనే మాట గాదు...

(శ్రీ) సి. వి. కె. రావు :—ఉత్పత్తి ఎక్కువ అయితే యీయన ఎందుకు?

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—(శ్రీ)రాములుగారు చెప్పారుగదా, 1970-71 లో 120 మిలియన్ టన్స్‌కంటే ఎక్కువ ఉత్పత్తి జరిగినా ఆ సంవత్సరముకూడా ధరలు పెరిగాయి, మరి మీరు చెప్పే సూత్రము ఎట్లా వర్తిస్తుంది?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—అది ఆల్ ఇండియా ఉత్పత్తి. మనకు సంబంధించినంతవరకు...

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గుతాయి అంటున్నారు, 80 మిలియన్ టన్స్ నుండి 110 మిలియన్ టన్స్‌కు పెరిగితే ఆ సంవత్సరముకూడా ధరలు పెరిగాయి, దానికి ఏమి చెబుతారు?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—దానికే మనవిచేశాను. ఉత్పత్తి పెరగాలంటే ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర వుండడము ప్రథమసూత్రం. అగ్రికల్చరల్ ప్రైస్ కమీషన్ రికమండేషన్సు సి. ఎమ్స్. కాన్ఫరెన్స్‌లో చర్చకు వచ్చినప్పుడు గోధుమలకు సంబంధించి ప్రొక్యూర్‌మెంటు ప్రైస్ తగ్గించాలని చర్చకు వచ్చిన సందర్భంలో, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వాదన చెప్పడం జరిగింది. ఈ రేటు ప్రాక్టికల్‌గా లేదని వున్నారు. కాస్టు ఆఫ్ ప్రొడక్షను గృహ్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరం వుంది. ఆరకంగా చేయడము లేదనే మాట చెప్పడం జరిగింది. కాస్టు ఆఫ్ ప్రొడక్షను గురించి పరిశీలన చేయడానికి ఒక కమిటీని.....

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ప్రతి సంవత్సరము పెరుగుతుందేగాని తగ్గడము లేదు. ప్రభుత్వానికి చేతకావడము లేదు...

(శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అందువల్ల ఉత్పత్తి పెరుగాలంటే రైతుకు గిట్టుబాటు ధర యివ్వాలి, లేకపోతే గాదు...

(శ్రీ) పి. వి. కె. రావు :—ధరలు పెరిగితే వుత్పత్తి పెరుగుతుంది అంటే యిదేమి గొడవ?

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—రెండవది, వినియోగదారుడి విషయము. ధరలు పెరుగుతుంటే కారణముచేత, వారికి వచ్చేటటువంటి రాబడివిబట్టి ధరలు ఎక్కువగా వుండే సందర్భము వుంటే, వారికి రిలీఫ్ యివ్వడలచుకుంటే, స బ్సి డి ఇవ్వవలసివస్తుంది. ఆ రకంగా చేస్తేనే న్యాయము చేసినవారము అవుతాము, కాని వుత్పత్తి దారుడికి గిట్టుబాటు ధర లేకుంటే వుత్పత్తి పెరుగుతుందంటే సా ధ్య ము కాదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రములో యీ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే, 67-68 వార్మల్ యియర్‌లో 6 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశాము. ప్రొడక్షన్ కాస్టు మిల్లర్ లెవీ వున్నటువంటి సీరియస్ 68-69 లో డ్రాట్ కండిషన్స్

ఫ్లడ్సు రావడము, డామేజ్ కావడము జరిగింది. ఈ సంవత్సరము అనావృష్టి పరిస్థితి వచ్చింది. దానికితోడు మెట్ట ప్రాంతాలలో మెట్ట ధాన్యము దెబ్బతిన్నది. జొన్నలు 1-10 పైసలు, 1.20 పైసలు పున్నది. కే. జి. కాని బియ్యానికి ఎక్కువ డిమాండు వుంది. కంజమ్ప్షన్ పేటర్న్‌నుబట్టి కొన్ని యిబ్బందులు వుంటాయి. అక్కుళ్ళు కోస్తా జిల్లాలవారు వాడుతారు. అయితే అదే మొత్తములో 3 వ భాగము వీక రేజ్ తగ్గించారు. హైహీల్డింగ్ వైరైటీ సూపర్‌ఫైన్ వెరైటీ చేశారు. పంట ఎక్కువ అవుతుంది. ధర ఎక్కువ వస్తుందని, ప్రతి ఒక్కరు అక్కుళ్ళు డిమాండు చేస్తున్నారు. ఆ జిల్లాలలోనే ఫేర్ ప్రైస్ షాప్స్‌కు గాకుండా ఈ జిల్లాలలో స్థానికంగా పండించే కోర్స్ రైస్‌కన్న అక్కుళ్ళు కావాలనే డిమాండు వుంది. ఈ హైయిల్డింగ్ వెరైటీ, సూపర్‌ఫైన్, 25 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తే, కోర్స్ రైస్ 146 లు. మన రాష్ట్రములో ఫేర్ ప్రైస్ షాప్స్‌లో డిస్ట్రిబ్యూషన్‌కు సూపర్‌ఫైన్ పుపయోగించరు, మరి యీ ధరలు పెరుగుతున్నాయి, పేదవిధంగా అదుపులో పెట్టాలంటే ఒక మార్గము ఉత్పత్తిని రైతుకు సంబంధించినంతవరకు అవసరమైనది వుంచి, మిగతాది నేషనలైజ్డు అనండి. ఎఫ్.సి.ఐ. అని పేరు పెట్టండి, కంజ్యూమర్స్ యూనిట్ అనండి, ఏమైనా వారిదగ్గిఱ ముండి తీసుకవచ్చి, రెగ్యులేట్ చేసి ప్రతి జిల్లాకు అందజేసే పర్పాటు చేయాలి.

లేదా రెండవది వారి దగ్గర ఉన్న సర్‌ప్లస్ అంతా తీసుకుని మార్కెట్‌లో చాలినంత స్టాకుఉంచి హోల్‌సేలులో ధరలు పెరిగితే ధరలు అదుపులోపెట్టడానికి అవకాశం ఉంటుంది. కాని సఫిషెంట్ బఫర్ స్టాక్ లేనప్పుడు ఇది ఆపరేట్ చేయడానికి అవకాశంలేదు నేషనలైజుచేసిన ప్రోడక్సుకు పర్మిట్ చేసినా ఒక్కొక్క ప్రొడ్యూసరు నుంచి తీసుకుని సరయిన ధరకు సప్లయిచేయడానికి హోల్‌సేల్‌కు సంబంధించినంతవరకు ఆపరేట్ చేసే విధానం చూస్తేతప్ప యీ ధరలు అదుపులో పెట్టే అవకాశంలేదు. ఏపయినా చేసినప్పటికి ఇంపాక్టుగా ఉంటుంది. తరువాత ప్రొడ్యూసరు లెవి మిల్స్ లెవి అని ఉన్నాయి. మిల్ లెవికి వివరీతమయిన స్టాఫ్ కావాలి. దీనివలన క్రిటిసిజము ఉన్నది, హరాస్‌మెంటూ ఉన్నది. చానిమంచి ఆశించినంత క్వాంటిటి రాలేదు. యీ పరసెంటేజి లెవి లేకుండా నంబర్ ఆఫ్ వర్కింగ్ డేస్ విషయం వి. వి. రాజుగారు ఎగ్జామిన్ చేశారు. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా వెయ్యి టన్నులు ఉంటె వి. రిజిస్టరుతో 100 ట. 200 ట. ఎంటర్ చేయవచ్చు మిపర్ విజనుకష్టం. మిల్ లెవి ఫెయిల్ అవుతుంది. మొదటినుంచి పంటవచ్చినప్పటి నుంచి తీసుకుంటె ఉన్న రేటుకంటె 6-100 రూపాయలు ఎక్కువగా ఉన్నప్పుడు వారు మార్కెటు రేటుకంటే పది రూపాయలు నష్టపడితె మిల్ లెవి ఇవ్వాలంటె ఇంకొక రూపాయా వారికి ఇస్తే తప్ప ఇవ్వడానికి అవకాశం లేదు. రాయిలసీమ షార్ట్ ఫాల్ ఉన్నది, వారు నష్టపడితె అవసరమయిన జిల్లాలలో యీ విధానం వలన ప్రతి చోట రేటు ఎక్కువగా ఉండదు కాబట్టి యీ ఎక్కువ రేటు వారికి ఇచ్చేట్లుగా ఉండాలని గమనించాము. చాలినంతగా బఫర్ స్టాక్ చేకరించడానికి ఏవిధానం బాగుంటుంది, ఎడ్మినిస్ట్రేషన్ చార్జెస్ తగ్గించడానికి అవకాశం ఉంటుందా అనేది పరిశీలనలో ఉన్నాయి. ఇది జూలై నెల. అన్ని పరిశీలనలో ఉన్నాయి

రాబోయే క్రాప్ గురించి యీ సెషను ఆఖరులో 14 న ప్రతిదానిగురించి ఒక పాలసి స్టేట్ మెంటు సభవారికి ఇస్తాను ముందు తీసుకోదలచిన చర్యలగురించి ఒక స్టేట్ మెంట్ సభవారికి ఇస్తాను. ఫెయిర్ ప్రయిస్ షాప్స్ సప్లయిచేస్తున్నది అక్కడక్కడ అందడంలేదన్నారు. ఎనిమిది వేల షాప్స్ ఉన్నప్పుడు మొత్తం అజమాయిషి చేయడానికి చెక్ చేయడంలో స్థానికంగా ఉన్న శాసన సభ్యులు ప్రజలు కూడ ప్రదర్శించుకుంటె బాగుంటుంది. అంతా ఉద్యోగులే చేయాలంటె కష్టము. తగినంత స్టాఫ్ లేదు. అవకాశాలు కూడ లేవు. కొన్ని జిల్లాలలో ఫెయిర్ ప్రయిస్ షాప్స్ లేవన్నారు.

శ్రీ ఎ.వి.కె. రావు :—మా జిల్లాలలో లేవన్నారు. 400 ఉన్నాయన్నారు.

శ్రీ సి. వెంచ్. సుబ్బారాయుడు :—రంగదాసుగారు లేవన్నారు. 500 టన్నులు అలాట్ చేశాము...

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—ఎల్లారెడ్డిలో ఫెయిర్ ప్రయిస్ షాప్సు లేవని చెప్పాను.

శ్రీ సి. వెంచ్. సుబ్బారాయుడు :—ప్రతి జిల్లాకు అలాట్ మెంటు ఉన్నది. ఏ జిల్లాకు ఎంత అలాట్ చేశారో ఏజిల్లాలో ఎన్ని ఫెయిర్ ప్రయిస్ షాప్సు ఉన్నాయో స్టేట్ మెంటుకూడ ఉంది. అవసరాలను బట్టి ఆయా కలక్టరులకు అధికారాలు ఇచ్చారు. రాబోయేవి గడ్డురోజులున్నాయి. ఇప్పటికి వర్షాలు చాలినంతగా లేవు. చెరువులలో నీరు చాలినంతగా లేదు. రాబోయే నాలుగుమాసాలకు ప్రభుత్వం నిలువలు సేకరించడానికి అంతా చేయవలసినది చేస్తున్నది, ప్రొక్యురుమెంటు చేస్తున్నది. జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాము. వర్షాలు సమయానికి రానందువలన ఆరియాక్షను కనబడుతున్నది. సంవత్సరం పొడుగునా ఒకేరీతుకు సప్లయిచేయాలంటె చాలినంత ధాన్యం సేకరించాలి. అవసరమయితె రయితులకు అదనంగా రెండు రూపాయలు ఇచ్చి చాలినంత ధాన్యం సేకరించాలని శ్రీ కృష్ణగారు ఇతర సభ్యులు ఇచ్చిన సలహాలు అన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడెడ్ సిస్టం అమలుచేయాలని లేకపోతె ప్రొడ్యూసింగ్ లెవి మిల్ లెవి నంబర్ ఆఫ్ డేస్ ప్రకారంగా చేయాలా అనేది పరిశీలిస్తున్నాము అవన్నీ పరిశీలించి తరువాత శాసనసభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ వి. కృష్ణ :—వారు ఇచ్చిన ఫిగర్సుకు వారు చెప్పినదానికి ఎక్కడా పొంతన కుదరడంలేదు, 65-69 లో 88 లక్షల టన్నులు, 69-70 లో 40 లక్షల టన్నులు, 70-71లో 48 లక్షల టన్నులుఉంటె ప్రొడక్షను మూడు సంవత్సరాలలో పది లక్షలు పెరిగింది. 88 లక్షలమంచి 48 లక్షలకు పెరిగింది. ప్రొడక్షను పెరిగి ధరలు కూడా పెరిగాయి తమరు సరిగా అర్థంచేసుకోవాలి. పంటలు పెరిగితె ధరలు పెరుగుతాయా అది జాగుండలేదు. 69-70లో 38 శాతం ప్రొక్యురుమెంటు, 70-71లో 40 లక్షలు ఉన్నప్పుడు 8.8 శాతమే. టార్జట్ ఏ సంవత్సరంలోకూడ ఫుల్ ఫిల్ కాలేదు. మనం తిరిగి ఇది చర్చించడానికి ఒక క్లియర్ కట్ పాలసితో ఉండాలని కోరుతున్నాము.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :—4 6 లక్షలు అనేది చెప్పారు. ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతున్నది. కోర్సు రైనుంచి మామూలు రైసుకు స్విచ్ ఓవర్ కావడం ఉన్నది. 46 లక్షలు అంటే డామేజ్ అయిన కారణంచేత మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవడం ఇవన్నీ డిసెంబరులో నేను చెప్పాను. బ్రేడ్ ఎకౌంట్ క్రింద ఆరు లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ అయినాయి. యన్. జి ఓస్. స్టాయికువలన స్మగ్లింగ్ అయిందని చెప్పాము. మునదగ్గర 20-25 శాతంవరకు నిలవ ఉండేది అది....

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వ పాలసికూడ కారణం దీనికి. 6 లక్షలు ఎగుమతి కావడానికి అవకాశం ఇచ్చింది ప్రభుత్వంకాదా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ప్రభుత్వం ఇచ్చింది. అప్పుడు మీరందరూ అనుమతి ఇవ్వాలని గౌరవసభ్యులు అపోజిషనునుంచికూడా చెప్పినటువంటివారే కదా.

Sri C. E. Morris :-Mr. Speaker, Sir. May I ask the Honourable Minister of Civil Supplies whether the statement given on this paper includes the daily supplies of four Oil Companies in the Twin Cities. He has spoken only of the Indian Oil Company supply made to the market but has not mentioned the other three. I take it that the other three, during the acuted shortage days, were supplying their quota to the local market. There is no shortage on their account. Am I right?

Sri Challa Subbarayudu:—Yes.

Sri C. E. Morris :—Here again, he says that there was acute shortage from 24th to 26th June not from 15th to 20th. May I know the quantity that went out to the local market and the quantity given to the consumers from 24th to 26th. Here again you say that on 4th and 5th the Indian Oil Company received waggons and they therefore released 50k. litres on 4-7-1972 and 40 k. litres on 5 7-72 and this is in addition to the supplies of those three other companies. So, the Twin Cities on 4th and 5th, got the full supply. Then May I ask why there were crowds falling on one another, asking for one litre of kerosene oil. On 6th again there was no waggon supply and therefore, the Indian Oil Company did not release kerosene stock to the market But I ask you one thing Sir. What has happened to the stock of the Caltex, Burmah-Shell and Esso? On the 7th however, the Indian Oil Company received 70 k. litres of kerosene oil and the entire quantity was released to the wholesale dealers in the twin cities. Therefore, on the next day the position had eased. When you say "had eased" I take it that they got the full supply. But still we see people running about streets, trying to beg about ½ litre to litre of oil. May I ask how much of these 70 K. Liters were distributed to the consumers? Here again you say that as on 18-7-72, the stock position has considerably increased and there are no complaints from any quarters of the City. I beg to state that rationing is still continuing in spite of the flattering statement made by you.

Thank you.

Sri Ch. Subbarayudu :—We require about 80 K. Litres, out of wich, 50 K. litres is met by Indian Oil Company and 30 by the other sister concerns. Unfortunately due to the shortage of tank waggons, the Indian Oil Company had to get from Madras. That is why as and when waggons are not available, this shortage is felt and whatever quantity is available with other sister concerns we have asked and they were sparing addiftinoal quantity to what they used to issue during those periods. But yesterday and day before yesterday, the Indian Oil Company has received sufficient quantities of stocks and I am told just before two hours that they have released stocks of 100 K. Litres into the market. Now as at present, there is no scarcity or there is no trouble with regard to kerosene. But now and then, not only with regard to Hyderabad, but in Vijayawada also, due to waggon shortage this difficulty is being felt. We have taken up this issue with the Corporation and the Ministry whenever I went. When the waggons are not available, they should make alternative arrangement to transport it by Vans. We are pursuing that matter and we will see as far as possible that such things will not occur.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా మినిస్టరుగారు ఇప్పుడు ఏమీ స్కేర్సిటీ లేదని అంటున్నారు. ఈవేళ కిరసనాయిలు స్కేర్సిటీ చాలా ఉంది. వాకు కిరసనాయిలు కావాలంటే దొరకడంలేదు. వేగన్సు ఎందుకు దొరకడం లేదు, అక్కడ ఏమైనా స్ట్రయికు ఉందా ? బీటరు కిరసనాయిలు రెండు రూపాయలంటే బ్లాకులో దొరుకుతున్నది. ఏ పస్తుకైనా బ్లాకుమార్కెట్టులో దొరుకుతున్నాయి. వైట్ మార్కెట్టులో దొరకడంలేదు. మీరు బ్లాకుమార్కెట్టు చార్లకు పట్టి చేస్తున్నారా ? ఎప్పుడూ ధరలు పెరగడమేకాని తగ్గడం లేదు. రైతులదగ్గర మీరు డైరక్టుగా తీసుకొని చేయండి. ఇప్పుడు ఎఫ్. సి. ఐ. వచ్చింది. ముఖ్యంగా తెలంగాణా ఏరియాలో జొన్నలు తింటారు. అవికూడా రేటు బాగా పెచ్చుగా ఉన్నవి.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—ఇప్పించండి మీరు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అది ఈ పరిభుత్వానికి చేతకాదని వెంటనే రిజైన్ చేయమని అంటున్నాను. చేతకాని ప్రభుత్వం అని డిక్లేర్ చేయండి. డిక్లేర్ అయిపోయిందికూడా. బాధ్యతగల మినిస్టరు మాట్లాడినప్పుడు మీరు ఇప్పించండని అంటే అర్థం ఏమిటి ? మీ మినిస్టరుపదవి నాకు ఇవ్వండి నేను చేసి చూపిస్తాను.

Mr. Speaker :—There must be some order in the House. That is not the way.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా టాంకు వేగన్సు గురించి మనకే కాదు ఇతర రాష్ట్రాలకు కూడా స్కేర్సిటీ ఉంది. ఫుడ్ గ్రెయిన్సు 60 వేల టన్నులు యు. ఎస్. ఏ నుంచి వచ్చాయి. Myself and our Chief Minister repeatedly and continuously making efforts with the Railway Board and the Railway Ministry also. But we are helpless; because they are all diverted to East Bengal. That is why we have to face it for

some time to come. తరువాత చూస్తాములనే మాట ఒకటి చెప్పారు. ఎఫ్. సి. ఐ. ద్వారా ఇతర రాష్ట్రాలనుంచి కొన్పించడానికి ప్రయత్నం చేసాము. రాజస్థాన్ నుంచి 5 వేల టన్నుల చొప్పున చెప్పినట్లే ఇస్తాము మరియు 8 వేల చిల్లర టన్నులు నిల్వ ఉంది. కోర్సు గ్రెయిన్ కూడా కొన్పించడానికి ప్రయత్నం చేసాము. కాని అవకాశం లేకపోయింది.

(శ్రీ) పి. సన్యాసిరావు :—మంత్రిగారు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. గతాన్ని గురించి, భవిష్యత్తును గురించి కాని వచ్చే 5 నెలలలో ఏమి చేస్తారని చెప్పలేదు. ఇటు వర్షాలు పడడం లేదు. రెండో ప్రక్క జనంయొక్క పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఆ విషయం తెల్చలేకపోతే ఎట్లా... ఎందుకు ఈ సమావేశం. నేను మాట్లాడకపోయినా నాతో ఉన్న మిత్రులు చెప్పారు. ఈ 5 నెలల కాలం ప్రభుత్వం ఏమి చేస్తుంది. ఏమి చేయవలచుకొన్నారు? మీదగ్గర బియ్యం నిల్వలు ఎంత ఉన్నాయి. యింకా అనవసరంగా ఎక్కడనుంచి తీసుకొని వచ్చి ఈ సంవత్సరం పరిస్థితి చూస్తారు అనేది సరిగా చెప్పండి.

(శ్రీ) సిహెచ్. సుబారాయుడు :—ఇప్పుడు ధాన్యాలు కొట్లోంలో లేకపోయాయి. ధాన్యం ఉన్నది. కాకపోతే ధరలు చెప్పుచెరిగాయి. రూపాయికి కిలో అనే విధానం పెట్టేసాము కనుక ఈ విధానం క్రింద చాలినంత సప్లయి చేయడంలేదు. రాబోయే నెలలో ఈనెలలో 20 వేల టన్నులు ఇప్పుడు చేశాం. కోర్స్ గ్రైన్ 7 వేలకు, పైన్ గ్రైన్ యింతకు తగ్గకుండా యింకా ఎక్కువ అలాట్ చేస్తామని అనుకొన్నాము. ఈ వాలుగు మాసాలు యింతకు తగ్గకుండ యిప్పుడు చేస్తామనే మాట మనవి చేస్తున్నాను. ఒకరిని కూడ ఆకలి చావులతో చావనీయమని మనవిచేస్తున్నాను.

DISCUSSION ON DEFFERENTIAL LEVY SUGAR PRICE FIXED BY THE GOVERNMENT OF INDIA

Sri M. Narayan Reddy :—Mr. Speaker Sir, I beg to raise the discussion on the issue of defferential and discriminative levy price fixed by the Government of India with effect from 1-7-72 due to which the sugar industry in the South in general and the industry in Andhra Pradesh in particular received a great set-back. It is a very grave matter which should receive the serious attention of the House as well as the State Government in as much as the sugar industry is going to suffer and sustain a loss of nearly six crores of rupees on account of the reduction. The previous price rise, prior to first July was Rs. 150 per quintal. At the factory, exclusive of the taxes it stands reduced to Rs. 120-82 N.P. per quintal from 1st July. If it is considered in terms of production, Andhra Pradesh Sugar Industry produces more than three lakh tonnes every year. That has been the production of last year. If we apply this price of 70% of the levy, it comes to two lakhs 10,000 and odd. The net loss would be nearly six crores. It is not a question of nearly six crores but it is a question of the threat for the closure of the industry as a whole, affecting not only the Industrial Labour but also the Cane Growers all over the State and the consumer as well. Why this price has been reduced as alleged in accordance with the formula of the Tariff

Commission and all that. It is a complex problem for which we have to see the rational of the formula as fixed by the Tariff Commission with reference to the previous practices. For that I beg of you not only to give me some more time but also give me a patient hearing. As I submitted the other day, this has a particular background; the mechanics for reduction receding the recession there is a lot of agitation in north Indian Mills. In order to know the real situation as affecting the Southern Mills and more so the Andhra Pradesh Mills and benefit the North Indian Mills, we may have to see the placing of the location of industry and the production in these two regions. At the end of 1971 we have 229 Sugar Mills all over the country, out of which 144 are private, 74 belong to Co-operatives and 4 under Public Sector and the concentration of this Industry in North and South will be seen; in north India more than 121 i e more than half of about 58 to 60% of the Industries are concentrated in North India. In U. P. alone there are 71 factories which is more than 1/3rd of the country's Industrial Licence capacity of this industry and again out of 71 there are 57 Private Mills as against 19 in our State (8 co-operatives, 1 public Sector and 10 Private); whereas out of 71, 67 are Private Mills as against this the Southern Mills that are affected are in all 50 in all the four States including Pondichery (Fifth State). In five states the location of industry is such as to constitute only 50 industries with a production of 5 to 6 lakh tons. From the production point of view U. P. alone produces 14 lakh tons in this country. That means, the U. P. and North Indian Sugar Mills are more interested in having that highest price. First it was not necessary to give them a highest price to reduce the same price in relation to specially Andhra Pradesh. Andhra Pradesh as it is now placed, will have the lowest price and for that they have said with reference to Tariff Commission formula, the defects and falacies. I will presently submit to you Sir. This is a highly regulated industry, under Industrial Development and Regulation Act 1951 as well as under the Essential Commodities Act Before 1952 or until 1952 when there were only 139 mills there was no control either on production, distribution or movement or even price. It was free for all and nobody bothered about it. It is only after 1952 the licensing system has been introduced in the Sugar Industry which is now regarded as the second biggest in the country. Then after introducing this licensing system for the first time, fixation of price was contemplated by the Government of India and for that purpose they have appointed for the first time a Committee known as Naidu Committee in 1953 in order to go into the question of as to what price and on what principles the price of sugar should be fixed. This Naidu Committee examined the whole issue for the first time in the country as facing the industry; then they have evolved a policy. Taking Kanpur in U. P. again as the Central point of this entire Sugar Market and Industry and fixed a price and that price was applied to the entire industry in all other States giving only a lead on transport charges. Suppose in Madras where the same price was taken plus so much extra as would be enough to meet the Transport of Suger from Kanpur to Madras on an assumed basis and so much was added to them. This continued upto 1953. In 1956 when this formula was not found practical, another Committee was appointed by name 'Gopalakrishna Committee' during 1966. They modified

the formula and gave a little more price to the Sugar Industry so that they may also pass on the extra benefit to the Cane Growers as an incentive to encourage more Cane cultivation as we were having less production in those days. This continued for a few years. Then for the first time in 1958 the Govt. of India asked the Tariff Commission to examine the whole issue, the cost structure of the Sugar Industries and as well as the fair price. The word used is 'fair, the fair price to be paid to the Sugar Industry on the sale of sugar. In 1958 the Tariff Commission examined the whole question. This continued, Sir, for a few years. Then for the first time in 1959 Government of India asked the Tariff Commission to examine the whole isue: the cost structure of the sugur industries, fair price (the word used is 'fair', Sir) to be paid for the sugar industry on the sale of sugar. In 1968, the Tariff Commission examined the whole issue and submitted its report in 1959 to the Government of India. For the first time they fixed 'Zones', 'Cost Zones', dividing the country into five Zones, and then whatever factories I ft were taken as one unit, for treating cost schedule of sugar. These schedules were accepted by the Government of India in 1959. This cost-schedule worked till April, 1968, when the sugur control came.

With the control of sugar, the distribution, price, etc. came under Government of India, For the first time, when they introduced control, they also fixed the price, with reference to the cost schedules prepared and recommended by the First Tariff Commission in this regard; and this continued upto 1965-57 season, say for four years.

Then the Government of India appointed a 'High Power Commsssion' under Dr. Sen, viz., 'Sugar Enquiry Commission' or commonly known as 'Sen Commission'. This Sen Commission went into the whole structure in a very comprehensive manner taking into consideration the location, state of affair in each industry, the age of machinery, point of starting and all that. They prescribed different schedules for a more rational and scientific basis. Then also the Sen Commision revised the Zones, and divided the sugar industries into five Zones. Andhra Pradesh came in the first zone, on the basis of their accepting the cost schedule prepared by the Sen Commission. Government of India gave up the schedules of the First Tariff Commission and re-fixed the rates.

In 1966-67, the full control policy' was modified into partial de-control, of 60% under control and 40% under free sale. Representations were made by Sugar Industry in 1968, that the price-schedule prescribed or recommended by the Sugar Enquiry Commission dose not hold good at this stage of time, and that a Second Tariff Commission was essential. Then in 1968, the Tariff Commission once again went into this question. They submitted a Report in 1969, departing from previous principle with which we are presently concerned.

In 1969, the Second Tariff Commission, divided the entire industry into 15 Zones. instead of 5 Zones, as was done in the past,

The whole State of Andhra Pradesh was separately constituted and became Zone No. 13.

When they went to each State for enquiring into cost structure and fair price—that was bad to Andhra Preadesh. I do not want to go into details.

Here instead of taking all the State factories into account, they had chosen only seven factories for this purpose-two or three in Private Sector, and two-three in Co operative and Public Sector, and two-three in Co-operative and Public Sector. I must emphasis, only seven Factories in Andhra Pradesh had to determine the cost schedule as well as other important facts.

As you know, Sir, all the 19 Factories were established only after 1952, but the economies of different Sectors like Public Sector, Private Sector Co-operative Sector, and even in both the Regions, vary. The economy differs or varies even from factory to factory. This important fact was overlooked by the Tariff Commission when they submitted a cost schedule that was accepted by Government of India. Substantially they have differed with respect to the amount, and the relative charges etc. but about cost schedule and zones, Government of India have accepted the recommendations. In this acceptancy there is a fallacy, which I want to bring to the kind notice of the Industries Minister. The recommendations were accepted (the date is also important) on 20th February, 1970, and applied by Government of India, for 1969-70, 1970-71, 1971-72, i. e. the cost schedules, though highly discreminatory in so far as Andhra Pradesh was concerned, were valid only upto March, 1972 and this one point, is also important, which the Hon'ble Minister has to bear in mind very much when he takes up the matter with the Central Government.

The Government of India having accepted cost schedules of these Zones, with effect from 20th February, 1970 (this is very interesting, Sir), again revised them. But this upward revision has not been applied or taken place in respect of Andhra Pradesh, which resulted in injustice. The first revision took place on 23rd April, 1970. Within two or three months of the first acceptance of the recommendations upward revision took place. This revised cost schedule was applied to few industries in Central Uttar Pradesh, North Bihar, South Bihar, Gujrat and Maharashtra. Again on a further representation from Mysore, and Madras the Government of India again revised upward the cost schedule on 7th June, 1970. With these two upward revisions in the cost schedule by the Second Tariff Commission, the industries in the States just ment oned have received the benefit, whereas the Andhra Pradesh was already overlooked in several matters, including the first revision that took place and on another two occasions, which I have submitted. All this our Hon'ble Minister has to verify. In this connection it is interesting to note that the Industries did not submit the relevant details and did not plead with the Government of India for a revised schedule under a notion that the Courts will give what the Government have refused. They relied more on Court than on Government of India and thought that the Court will give a *de novo* hearing to their advantage.

After seeing that the production is enough in the country to meet the internal demand to the tune of 34–35 lakhs, the Government of India lifted the control on 25th May, 1971 (this is also very important, Sir)—lifted the control on price, movenmet and distribution of sugar by a policy declaration by the Food Minister. With that, in order to get procured sugar under levy-quota to extent of 60%, the Government of India entered into negotiations with All India Sugar Mills Association, for a voluntary contribution of sugar under 60% levy by giving 150 rupees per quintal ex factory, exclusive of taxes. This continued from 25th May to the end of June, 1972, for a period of more than about 13 months. Then all of a sudden (you kindly note this) there was a change in policy (I am saying policy), affecting the second biggest industry in the country ; affecting customers, agriculturists, industrialists, labour, etc. This modification or change of policy should have taken place either after the completion of season or long before. But this was done in the middle of season, due to which entire calculation went wrong.

The State Government is not in a position to take any initiative or seek legal remedy. It is very unwise to revise this policy in such a manner because one of the basic principles under Tariff Commission formula is that it is based on the sugar recovery and duration of the season. At the same time, the installed capacity of industries, age of machinery, plant value, depreciation, interest on capital, have to be taken into consideration. In point of time the industries in Andhra Pradesh came in 1952. From that point of view it would not incur any loss.

The second important factor that was overlooked in Sen Commission's recommendations is this : unless the factory is able to crush more than 250 tons per day, they have declared that it would not be an economic unit and it would not be in the national interest to continue such units unless they modernize and expand their units in such a way as to be able to crush 1250 tons. From that yard-stick, half the factories in the country and 90% of them in Northern India are uneconomic units. Therefore, my simple submission is, in order to sustain the industry which has become uneconomic due to default of modernization or rationalization of their industry, it is not wise to ask other industries elsewhere to pay for it This is not a policy which is conducive for the higher production of sugar which is already in short fall. This is a very serious matter from three or four aspects; firstly the total production in the country is going to suffer; secondly the industry in Andhra Pradesh in particular and in the southern States in general would not only receive a set-back but they may even close down, putting the cane growers and their families in great jeopardy. Cane cannot be preserved like paddy or rice. It has tobe consumed and crushed soon after it is harvested. Thirdly we will lose revenues. Fourthly, the State has invested several crores of rupees in the co-operative sector, in eight factories which have already huge accumulated losses ; and they would receive further set back and they would not be able to rehabilitate themselves. And lastly, labour also will be affected. Therefore, I would suggest to our Minister that this matter should be taken up at the highest level, because this is a serious matter, and I think, more serious than any other problem that is facing us or that we are discussing in this August House. For this,

we must do whatever we can to remove imbalance and discrimination and rectify the injustice done. You will kindly appreciate that cost of production is conceded by the Minister for Industries, viz. Rs. 147 per quintal ex-factory. If that is the case, how can this industry continue or even start in the next season with levy price of 122.82 nP. It is impossible. The industry would never open and we will be all affected. Therefore, I would beg of the hon. Minister for Industries to see that the matter is taken up for reconsideration at the earliest, and he should also assure us that before the close of this session he would inform you about the progress made in the matter.

Thank you.

(శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి):—అధ్యక్షా, పంచదార లెవి ధర తగ్గించడం అనే విషయం మూలుగుతూ ఉన్న నక్కపై తాటిపండు పడ్డట్టుగా యున్నది. గత రెండు మూడు సంవత్సరాలుగా రైతుకు యిచ్చే ధర గిట్టుబాటుగా లేదని ఆ ధర యిచ్చే అవకాశం ఫాక్టరీకి లేదని ఆ కంట్రోవర్శి మన రాష్ట్రంలో కొనసాగుతూనే యున్నది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా షుగర్ ప్రొడక్షన్ జరిగినట్లయితే ప్రతి సంవత్సరం అది తగ్గిపోవడం, లోగడ నాలుగు సంవత్సరాల క్రితం ఉత్పత్తి అయిన పంచదార అంతా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అవుతుంది? దీనిలో చాల భాగం మనం పరాయిదేశాలకు ఎగుమతి చేయవలసి ఉంటుందనే దృష్టితో ఆలోచించడం జరిగింది. కాని ఆ తరువాత, క్రమేణ మన కన్‌సంప్షన్ పెరగడం, మన ప్రొడక్షన్ తగ్గుతూ రావడం, ఉన్నటువంటి నిలవలు క్రమేపి తరిగిపోయి, ఈ సంవత్సరం వచ్చేటప్పటికి ప్రొడక్షన్ మన దేశంలో వినియోగానికి సరిపోక తక్కువ అవుతుంది అనే ధోరణిలో ఆలోచించడం జరుగుతూ ఉన్నది. ఈ ఉన్నటువంటి 150 రూపాయల ధరను ఆసరాగా తీసుకొని రైతుకు 100 రూపాయలవరకు యివ్వవచ్చునని ఆరూపేణ ఆలోచించినప్పుడు 78 రూపాయలు కూడ యివ్వడానికి అవకాశం లేదని మిల్లర్స్ చెప్పడం ప్రభుత్వం చాల ప్రయత్నం చేసి నిస్సహాయ స్థితిలో రైతుకు ఎక్కువ యిప్పించలేకపోవటువంటి పరిస్థితిలో ఉండడం మనమందరం ఎఱిగి ఉన్న విషయం. 78 రూపాయలు ఉత్పత్తి ధర లెక్క కట్టి కేన్‌కు ధర యిప్పించేటట్లయితే క్రమేపి ప్రతి సంవత్సరం చెరకు వేస్తున్నటువంటి ఏరియా తగ్గిపోవడం, ఆవిధంగా మనకు ఉన్న పంచదార ఉత్పత్తి తగ్గిపోవడం కూడ చూస్తున్నాము. అసలు పరిశ్రమలు తక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఏదో కొద్దిగా 19 ఫాక్టరీలు మాత్రమే ఉన్నటువంటి ఈ పంచదార పరిశ్రమ మొత్తం మీద మూతపడి. మూలపడిపోయే పరిస్థితి ఈ రోజున కనిపిస్తున్నది. ఈ రోజున కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఈ యాటిట్యూడ్ చాల అన్‌రియలిస్ట్‌గా ఉన్నదని చెప్పకతప్పదు. వారు యిస్తున్న ధర వివిధమైన ప్రొడ్యూస్‌కు చూసినప్పటికి మనకు భారత దేశంలో అట్టడుగున ఉండే విధంగానే ఉన్నది. మనకు ధాన్యం విషయంలో కూడ ఏ యితర రాష్ట్రానికంటె తక్కువ ఉన్న విషయం మనం గ్రహిస్తూనే ఉన్నాము. ఆ విషయంగా మనం కేంద్రప్రభుత్వంతో పోట్లాడటం జరుగుతూనే యున్నది. షుగర్ పైప్ విషయం చూసినట్లయితే—ఈ రోజున యిచ్చిన షెడ్యూల్‌లో, యిది

భారత దేశంలో అట్టడుగు 120 రూపాయల ధర ఫిక్స్ చేసి మన ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూపించడం, అభిమానించడం లేకపోగా ప్రత్యేకించి డిస్క్రిమినేట్ చేసి చూపించడం జరుగుతున్నది. ఈ పంచదార ధర ఉత్పత్తి పైన పడ్డే దిగుబడి పైన, క్రిమ్ చేసే రోజుల పైన ఆధారపడి టారిఫ్ కమిషన్ నిర్ణయం చేసినదని మనకుచెప్పడంజరిగింది. మనకువచ్చే దిగుబడి చూసినప్పటికి మనం అన్నిరాష్ట్రాలకంటె, చాలరాష్ట్రాలకంటె తక్కువలో ఉన్నాము మనకంటె పైనఉన్నటువంటి మద్రాసుగాని, మహారాష్ట్రగాని మైసూరుగాని పీటన్నిటికి మనకంటె ఎక్కువధర యివ్వడంజరిగింది. మనం ప్రొడక్షన్ బేస్ లెక్క వేసుకొని చూసుకొన్నప్పటికి ఆ రాష్ట్రాల అన్నిటికంటె తక్కువగా ఉండడం అనేదిజరిగింది. టారిఫ్ కమిషన్ వారు మొత్తం 19 ఫ్యాక్టరీలలోఉన్న ప్రొడక్షన్ యావరేజ్ లెక్కలు చూడకుండా రాండమ్ శాంపిల్స్‌గా 7 ఫ్యాక్టరీస్ తీసుకొని ఈ నిర్ణయంచేయడం మనరాష్ట్రానికి జరిగిన అన్యాయానికి ముఖ్యకారణం మనరాష్ట్రంలో ఎక్కువరోజులు వర్క్‌చేసిన ఫ్యాక్టరీలు, ఎక్కువ దిగుబడివున్న 7 ఫ్యాక్టరీలు తీసుకొని మనరాష్ట్రానికి ఆపద్ధతిగా యావరేజెస్ చాలఎక్కువగా వస్తున్నాయని కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ తక్కువ అవుతున్నదనే దృష్టితో చూసినట్లుగా కనిపిస్తున్నది. ఈరోజున మనకుఉన్న పెద్ద ఫ్యాక్టరీలు చాల తక్కువఅవడం, కొత్తగా పెట్టుకొన్నటువంటి కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్, 1000 టన్నులు రోజుకు ఎక్కింగ్ కెపాసిటి కలిగిన ఫ్యాక్టరీలు, కనీసం రెండున్నరకోట్ల రూపాయలు పెట్టుబడి పెడితేగాని రానివరిస్థితులలో లోగడ ఎప్పుడోస్థాపించిన పెద్దఫ్యాక్టరీలు, రోజుకు 5 వేలటన్నులను ఉత్పత్తిచేసేఫ్యాక్టరీలను వారు శాంపిల్స్‌గాతీసుకొని వాటికిఉన్న మెషినరిధర చాలతక్కువ అవడంవల్ల వాటిపై ఉన్న పడ్డిగాని డిప్రిషియేషన్‌గాని చాలతక్కువగా ఉండడంవల్ల తక్కువగా ఉన్నటువంటివానిని వారు బేసిస్‌గా తీసుకొని వర్క్‌అవుట్‌చేసి మనరాష్ట్రానికి అన్యాయం చేయడంజరిగింది. ఒకవేళ ఉత్పత్తి తక్కువతో చేయగలిగినప్పటికి అది మనకు నష్టంగా పరిణమించరాదు. అది ఒకవిధంగా మనరాష్ట్రానికి లాభంగా ఉండాలి. కాని పరాయిరాష్ట్రాలు తక్కువఉత్పత్తిచేసే వాటికి ఎక్కువ ధరయిచ్చి మనం ఎంతోనిపుణతతో, తక్కువఉత్పత్తి ఖర్చుతో ప్రొడ్యూస్‌చేస్తున్నాము కనుక చానిధర తగ్గించడం సరైన విధానంకాదు. ఈనాడు భారతదేశంఅంతటికి ఒకటే లెవ్రైస్ ఉంచడం జరుగుతూయున్నది. మనదగ్గర 122 రూపాయలు వారు ప్రొక్యూర్‌చేసినప్పటికి పరాయిరాష్ట్రాలలో 150 రూపాయలకుప్రొక్యూరు చేసినప్పటికి అన్నిటికి ఒకేధర ఉంచడం జరుగుతూయున్నది. మనదగ్గర 122 రూపాయలు వారు ప్రొక్యూర్‌చేసినప్పటికి పరాయిరాష్ట్రాలలో 150 రూపాయలకుప్రొక్యూరు చేసినప్పటికి అన్నిటికి ఒకేధర ఉంచడం జరుగుతూయున్నది. ఆ విధంగా చూసినప్పుడు మనకుజరిగే అన్యాయం చాల ఘోరంఅని చెప్పకతప్పదు. మన రైతుకుగిట్టుబాటు కానటువంటి ధర. ఈధర పెంచడంకోసం కనీసం 150 రూపాయలు యావరేజుగా ఉంటుందని లెవి పైరిస్‌మ లెక్క వేసుకొని వారికి 89 రూపాయలనుంచి 95 రూపాయలవరకు ధరయివ్వమని మనం అందరం ఒత్తిడి చేయడం ప్రభుత్వం అవిమయంగా కొంత యినిమి యే టీవ్ తీసుకొనడం, కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్ అన్నీ చానికి ఒప్పుదలఅవడం మనమందరం ఎఱిగియున్న విషయం. 150 రూపాయలధర ఉంటుంది అనేదృష్టితో 85 రూపాయలచొప్పున

కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్ వారు యివ్వడానికిముందుకువచ్చినప్పుడు ఈమధ్యకాలంలో వచ్చిన రివిజన్‌వల్ల కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్‌కు కోటిరూపాయలచొకా నష్టంవచ్చే అవకాశంయున్నది. ఈ ఒక్కసంవత్సరమే దరిదాపు 4 కోట్ల రూపాయలు షుగర్ యిండస్ట్రీకు నష్టం వచ్చే అవకాశము యున్నది. ఈ సంవత్సరము నాలుగుకోట్లుమాత్రమే కారణమేమంటే యిప్పటికి 50 పర్సెంట్ మనం అమ్మివేసి వుండడంవల్ల మిగతా 50 పర్సెంట్‌కు నాలుగుకోట్లు నష్టంవచ్చేట్లుగా ఉంది. ఇదేపరిస్థితిగనుక కొనసాగినట్లయితే, వచ్చేసంవత్సరం ఎనిమిది కోట్ల రూపాయలు మనకు నష్టంవచ్చేపరిస్థితిఉంది కాబట్టి మనం దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరంఉంది. టారిఫ్ కమిషన్‌వారు తీసుకున్నటువంటి ఉద్దేశంగాని, వారుతీసుకున్న లెక్కలుగాని, సరియైనవి కావనేవిషయం ప్రభుత్వానికి తెలుసు, అందరికితెలుసు. ఈరూపేణా ఏదోఒకటి, యీమిల్లర్సు యీఉత్పత్తిదార్లు యీపరిశ్రమికవేత్తలు వారికికావలసిన రిప్రజెంటేషన్ టారిఫ్ కమిషన్‌కుగాని కేంద్రప్రభుత్వానికిగాని చేస్తున్నారులనే దృష్టితోప్రభుత్వం యిన్నిరోజులు అలసత్వంతో వుండడం జరిగింది. కాని ఆ రూపేణా జరిగే నష్టం మొత్తం రాష్ట్రానికి మన కోఆపరేటివ్ షుగర్ ఇండస్ట్రీకి రైతులకు అందరికి జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వం ఏదో ఎవరో కొద్దిమంది పైవేటు ఉత్పత్తిదారులు లేదా ఫ్యాక్టరీస్ వారు తీసుకుని దీనినిగురించి చేస్తారు అనే దృష్టితో గాకుండా ప్రభుత్వం ముందుకువచ్చి యీ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌కుజరిగే నష్టాన్ని దృష్టిలోపెట్టుకుని, రాష్ట్రానికి జరిగే నష్టాన్ని దృష్టిలోపెట్టుకుని, ప్రొడ్యూసర్స్‌కు జరిగేనష్టాన్ని దృష్టిలోపెట్టుకొని కేంద్రప్రభుత్వంవద్ద తిరిగి యీవిషయాన్ని తోడిగట్టివత్తిడి తీసుకువచ్చి దానిని రివైజు చేయించవలసిన అవసరమున్నది. అసలు మనకువున్న పరిశ్రమలే తక్కువ. ఉన్నటువంటి యీఒక్క చక్కెర పరిశ్రమకూడ యీవిధంగా మూతపడితే యీవిధంగా నష్టంవచ్చినట్లయితే దీనివలన రాష్ట్రానికి తీరనిలోటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. కాబట్టి యీవిషయంగా మన రాష్ట్రప్రభుత్వంవారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ప్రక్కనున్న మద్రాసు రాష్ట్రానికి యిచ్చినట్లు ఆమేరకుకూడ మనకు యివ్వలేదు. మద్రాసురాష్ట్రం విషయంలో టారిఫ్ కమిషన్ వారు తీసుకున్నటువంటి లెక్కలుచూస్తే వారికివున్న టోటల్ ఫ్యాక్టరీస్ యావరేజెస్ వారి రాండమ్ శాంపుల్స్ యావరేజ్ చూస్తే సరిపోయేటట్లుగావుంది. మనవిషయంలో డెయిలీ యావరేజ్ క్రషింగ్ కెపాసిటీ దాదాపు 400 టన్నులు లేడావుంది. 400 టన్నులు ఎక్కువఉత్పత్తిచేసుకునే విధంగా ప్రొడక్షన్ ఉంటుందనే దృష్టితో వారు యీ లెవీ పైసా తగ్గించడం జరిగింది. తిరిగి దీనిని రివైజుచేయించి పవిధంగానయినప్పటికి రు. 150 లకు తక్కువగాకుండా లెవీపైసాస్ వుండేటట్లుగా ప్రయత్నంచేస్తేతప్ప ప్రయోజనములేదని, లేకపోతేమనకు తీరనినష్టం జరుగుతుందని ప్రభుత్వంవారు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి దీనిని రివైజుచేయించవలసినదిగా మనవిచేస్తున్నాము.

(Sri K. Ramanatham in the Chair)

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా ! కేంద్రీ ప్రభుత్వం లెవీ ప్రైస్ నిర్ణయించడంలో ఆంధ్రకు అన్యాయం చేశారు అనడంలో రెండవ అభిప్రాయంలేదు. అయితే, ప్రభుత్వం వారు- కాంగ్రెసు పక్షంవారు- చాలా త్వరగా రియాక్టు అయ్యారు యీ సమస్యపై. దీనిపై ఇప్పుడు నారాయణరెడ్డిగారు, రామనాధం గారు యిద్దరు సభ్యులు మాట్లాడారు. వారు యీ సమస్యకు సంబంధించి రెండు యాస్పెక్ట్సుపై మాట్లాడారు. ఒకటి- సెంట్రల్ గవర్నమెంటువారు మన యెడల పక్షపాత వై ఖరి పహించారు; రెండు- ప్రొడ్యూసర్సకు లేవు ప్రొద్దున యీ రూ. 78 కూడా టన్నుకు ఖరీదు యివ్వరు దానివల్ల ఇండస్ట్రీకి దెబ్బ తగులుతుంది. అదీ మొత్తంపై వారు చెప్పింది. కాని, వారిద్దరూ కూడా అన్యాయం చేసింది ఏమిటంటే— తినేవారి మాట మాత్రం వారు మరచిపోయారు. ఇప్పుడు తినే వారికి ఘోరమైన అన్యాయం, యీ పాలసీ విషయంలో జరుగుతున్నది. 60 పర్సెంటు లెవీ షుగర్ తీసుకుని, ప్రయివేటు వర్తకుల దగ్గర లేక కో ఆపరేటివ్ ఫ్యాక్టరీస్ దగ్గర తీసుకుని 40 పర్సెంటు ఫ్రీ మార్కెట్‌కు వచ్చే పద్ధతిగా చేస్తున్నారు. ఈ 40 పర్సెంటు కూడా కె. జి. మూడు రూపాయలు అమ్ముతున్నారు వారు. గవర్నమెంటువారు రెండు రూపాయలు అమ్ముతున్నారు. రూపాయి డిఫరెన్స్ ఉంది. 40 పర్సెంటు మీ యిష్టం వచ్చినట్లు అమ్ముకోండి; ఏ రేటు అయినప్పటికీ ఫర్వాలేదు, మూడు రూపాయలు కాకపోతే నాలుగు రూపాయలు అమ్ముకోండి అని వారికి లైసెన్సు ఇచ్చారు. మాకు 60 పర్సెంటు పడేస్తే మేము యితర రాష్ట్రాలకు పంపడానికయితేనేమి ఇతర దేశాలకుపంపడానికయితేనేమి ఇక్కడ అమ్మడానికయితేనేమి మేము వాడుకుంటామ; మీరు మాత్రం ఆ 40 పర్సెంటు మీ యిష్టం వచ్చిన రేటుకు అమ్ముకోండి, మాకు 60 పర్సెంటు పడేస్తే చాలు. మా పల్లం మేము గడుపుకుంటామనేది సెంట్రల్ గవర్నమెంటు పాలసీ. ఇది శుద్ధతప్పుడు పాలసీ అని నా అభిప్రాయం. దీనిని ఎందుకని మన కాంగ్రెసు వ్యతిరేకించడం లేదో నాకు అర్థంకావడంలేదు. దీనిపై మంత్రిగారు ఏమి చెప్పబోతారో వినవలసివుంది. 40 పర్సెంటు ప్రయివేటు వర్తకులకు వారి యిష్టం వచ్చిన ధరకు అమ్ముకోమని లైసెన్సు యివ్వడంలోనే ప్రభుత్వం యొక్క యాంగిల్ తెలిసిపోతున్నది. ప్రభుత్వం యొక్క దృక్పథం తెలిసిపోతుంది. ఆ యాంగిల్ గురించి దృక్పథం గురించి ఆలోచించమని నేను అనవలసివస్తున్నది. అయితే ప్రభుత్వానికి ఆతృత వుండవలసినదే, మన స్టేటు యొక్క ఇంటరెస్టు మన ఇండస్ట్రీస్‌ను అభివృద్ధిపరచుకోవడం, మన కల్టివేటర్స్ యొక్క బాగోగులు చూడవలసిందే; అందులో అనుమానమేమీలేదు. దానితో పాటుగా ప్రయివేటు యజమానుల యెడల వారి అప్రోచ్‌ని కూడ ఖండించకపోతే, స్ట్రాంగ్‌గా ఖండించకపోతే, దానిని అడ్వాంటేజ్‌గా తీసుకుని వారు ధరలు విపరీతంగా పెంచి ప్రజానీకాని కాబందులుగా పీక్కు తింటున్నారు. ఈ సంవత్సరం ప్రయివేటువారు 2,98,900 టన్నులు క్రష్ చేశారు కో ఆపరేటివ్ అండ్ గవర్నమెంటు- 74,861 టన్నులు చేశారు. అంటే రెండు రెట్లు ఎక్కువ వారు క్రష్ చేశారు. సరుకు వారివద్ద వుంది. కాని ప్రయివేటు యజమానులు

కో ఆపరేటివ్ సంస్థలు యిచ్చినట్లుగా రూ. 85, రూ. 90 రైతులకు యివ్వమంటే మాత్రం యివ్వడం లేదు. ఒక్క ప్రయివేటు యజమాని వద్ద నుండి మీరు ఆ విధంగా యిప్పించగలిగారా? 40 పర్సెంటు వారి యిష్టం వచ్చినట్లుగా అమ్ముకోవడానికి మీరు అవకాశం యిచ్చారుగాని, వారిని కేకేసి ఏమయ్యా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీవారు రూ. 85 లు యిస్తున్నారు; మీరెందుకు ఇవ్వరు? కోట్లకొద్ది మీరు సంపాదిస్తున్నప్పుడు రైతులకు ఆ విధంగా ఎందుకు ఇస్తారు? అవేమైనా అడిగారా? అది అమలుజరిపించారా? ఎందుకు వారిని మీరు అడగలేకపోతున్నారు? ఎందుకు అమలుజరిపించలేకపోతున్నారు? వారి కేసును యిక్కడ యింత స్ట్రాంగ్‌గా నారాయణరెడ్డిగారుగాని, రామనాధంగారుగాని, మంత్రిగారుగాని ఎందుకు ఆర్గ్యూ చేయవలసివస్తున్నది? రైతులకు యివ్వవలసినదానిని గురించి వారు ఎందుకని ఒక్కమాట మాట్లాడరు? అదే వారి క్లాస్ కారెక్టరును, వైజాన్ని తేలియజేస్తున్నది. అది మీతప్పకాదు. ఆ క్లాస్ కారెక్టరే అంత.

శ్రీ కె. వెంగళరావు :— ఈ ఆర్గ్యుమెంటు అంతా కూడా రైతులకు లాభం చేకూరాలనే, వారి క్షేమం కోరకే.

మిస్టర్ వైస్ చైర్మన్ :—లెవీ ప్రైస్‌కు కనస్యూమర్ ప్రైస్‌కు రిలేషన్‌షిప్ వుందా, లేదా అనేది కూడా చెప్పండి.

శ్రీ వి. సత్యనారాయణ :— ఈ లెవీ ప్రైస్ యింత తక్కువగా ఇస్తున్నప్పుడు కొనుక్కునేవాడికి రెండు రూపాయిలకే దొరుకుతుందని వూహించకండి. లెవీ ప్రైస్ ఏ విధంగా వున్నా ఆ రేటు అట్లాగే మెయిన్ టెయిన్ అవుతుంది. అందుచేత నేను మనవిచేసేదేమంటే—రైతు యాంగిల్ నుంచి మనం ఆలోచించాలి; కొనుక్కునివేసేవాడి యాంగిల్ నుంచి మనం ఆలోచించాలి. రైతుకు యీ సంవత్సరం 85 రూ.లు ఎందుకు ఇప్పించలేకపోయినారు? ప్రయివేటు యజమానుల పెట్టుబడి ఆరుకోట్లు అయితే, ఏడు ఫ్యాక్టరీస్ లాభాలు 22 కోట్లు వుంది. వారికి అన్ని లైసెన్సులు యిస్తున్నప్పుడు రైతాంగానికి 85 రూ లు యివ్వమని మీరు ఎందుకు చెప్పలేకపోతున్నారు? వారిచేత 85 రూ లు ఎందుచేత యిప్పించలేకపోతున్నారు. ఇప్పటికైనా ఆత్మపరీక్ష చేసుకోండి. మిల్లు యజమానుల యెడల అంత స్ట్రాంగ్‌గా మీరు ఎందుకు వుంటున్నారో ఆలోచించుకోండి. నిజమే కేంద్ర ప్రభుత్వంవారు ఆంధ్రరాష్ట్రాన్ని చిన్నచూపు చూశారు. ఒరిజనల్‌గా కూడా, క్రాప్ ప్లానింగ్‌లో, సౌతిండియాలో వున్న భూమి చెరుకు పంటకు చాలా ప్రశస్తమైనదని గతంలో నిర్ణయించారు. నార్తరన్ ఇండియా సాయిల్‌కు సదరన్ ఇండియాలో వున్న సాయిల్‌కు చాలా డిఫరెన్స్ వుంది. మన సాయిల్ షుగర్ రేట్‌కు సూటబుల్‌గా ఉంటుంది. దురదృష్టవశాత్తూ, సౌతిండియాలో, ముఖ్యంగా మన ఆంధ్రరాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రీని ఎంకరేజ్ చేయడం విషయంలో సెంట్రల్ గవర్నమెంటు ఎప్పుడూ సవతి తల్లి ప్రేమే చూపుతున్నది. మహారాష్ట్రలో, ఉత్తరప్రదేశ్‌లోనూ, బీహారులోనూ జాగా డెవలప్ చేశారు. ఎక్కువ దిగుబడివచ్చి లాభాలు సంపాదించే రైతాంగం ఆర్థికంగా నిలబడడానికి వీలయిన యీ చరిత్రమలు సెంట్లలు గవర్నమెంటు చిన్నచూపు చూసింది. ఇపుడు

లెవీ నిర్ణయించడంలోకూడా అన్యాయం జరిగింది. ఈ అన్యాయాన్ని మన మందరమూ ఎదుర్కోవలసినదే. దీనివల్ల రైతులకు నష్టం రావడమేగాని, యజమానులు లాభపడతారు. రైతాంగానికి, పంచదార కొనుక్కొనేవారికి ఉపయోగపడేవిధంగా చేయాలి. మార్కెట్‌లోకి వెడితే పంచదార రెండు రూపాయలకు దొరికేటట్లుగా ఉండాలి. రైతులకుకూడా ప్రయివేటు యజమానుల చేత 85 రూపాయలు యిప్పించగలగాలి. ఈ రెండు కండిషన్లు పెట్టకుండా మీరూ మేమూ అంతా కలిసి సెంట్రలు గవర్నమెంటుమీద ఒత్తిడిచేయాలి. మనకు అన్యాయం జరిగిందనేదాంట్లో రెండవ అభిప్రాయంలేదని మనవిచేస్తున్నాను. ఈ దృక్పథమే మంత్రివర్గానికి, కాంగ్రెసు సభ్యులకూ కూడా ఉండాలని కోరుతూ నేను సెలవుతీసుకొంటున్నాను.

Sri M. Narayana Reddy:—The hon. Member has referred to me not once but more than once. He has misunderstood the whole case. The motion tabled by me confines itself to differential in levy price. I would be guilty of irrelevance if I concentrated on thelevy price and consumer price. If my hon. friend bring in a motion about levy price and consumer price I shall be the first one to suppor it. That is not germane or relevant to the present discussion.

(శ్రీ) వి. పాలవెల్లి (చోడవరం):—అధ్యక్షా, ఈనాడు మిత్రులు నారాయణ రెడ్డిగారు తెచ్చిన మోషను ఆంధ్రప్రదేశ్‌లోవున్న చక్కెర ఉత్పత్తిదారులకయితే నేమీ, చెరకు ఉత్పత్తిదారులకయితేనేమి కలుగుతున్న ఆందోళనను వ్యక్తం చేయడానికి మాత్రమేనని నేను వినియంగా మనవిచేస్తున్నాను. ఈ విషయంకూడా వారు యిప్పుడే క్లారిఫై చేశారు. కనుక్కామరుకు ఏమాత్రం గిట్టుబాటుధర ఉండాలనేది వేరు విషయం. కానీ, 1-7-72 నుంచి భారతప్రభుత్వంవారు నిర్ణయించిన లెవీ పైసా వలన ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం జరిగింది, ఆ నిర్ణయించిన విధానంలోపభూయిష్టంగా ఉంది, కాబట్టి దానిని సవరించి న్యాయం జరిగేటట్లుగా చూడాలనే అభిప్రాయాన్ని మనం స్పష్టంగా వ్యక్తంచేసుకుంటూ భారత ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి యీ అవకాశం వినియోగించుకోవాలని నేనుకొంటున్నాను అయితే, మన రాష్ట్రంలో 19 షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. ఈ పైసా నిర్ణయించడంవల్ల వీటిలో 4 కోట్ల రూపాయలు నష్టంవస్తోంది. కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీలలోనే సుమారు కోటిరూపాయలు నష్టం వస్తుంది. కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీలు ఎటువంటి అధ్వాన్న పరిస్థితులలో వున్నాయో మనకు తెలుసు. వాటి మీద యీ విధింపు వేసినట్లయితే గోరుచుట్టుమీద రోకలిపోటువలే అవుతుంది. ఆ పరిశ్రమ సంపూర్ణంగా దెబ్బతిని సర్వనాశనం అయిపోవడానికి దారితీస్తుందనడంలో సందేహంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం దృఢమైన, నిశ్చితమైనవై ఖరి అవలంబించాలి, లేకపోతే పరిశ్రమ దెబ్బతింటుంది. ఉత్పత్తిదారులుకూడా నిరాశ చెందుతారు. ప్రభుత్వం అస్థవ్యస్థమైన విధానం అనుసరించి దృఢవైఖరి లేకుండా సంవత్సరం మధ్యలో మార్పులు చేస్తే యీ పరిశ్రమ తనకాళ్లపై తాను నిలద్రొక్కుకొని ముందుకుపోవడానికి ఎక్కడ అవకాశం ఉంటుంది? మనకు యిబ్బందులు చాలా ఉన్నాయి. క్రొత్తగా పర్యవేక్షణచేసిన యీ పరిశ్రమలో అనేక ఖర్చులు పెరుగుతాయి. విపరీతమైన ఋణగ్రస్థమైన పరిస్థితిలో ప్రతి ఫ్యాక్టరీలోనూ

కనిపిస్తోంది. ఏ ఫ్యాక్టరికీ లాభం లేదు. ఇస్తుడు యీ విధానం అవలంబించడం వల్ల ఆందోళన ఎక్కడ ఉంది, ఎందుకు వచ్చించేది తెలుసుకోవలసియున్నది. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయిన పంచదారకు ప్రభుత్వం నిర్ణయించినదర 122.72 రు.లు మధ్యప్రదేశ్‌లో 168 77 రు లు. ఎందుకు ఈ విధంగా చేయవలసి వచ్చింది? వారు టారిఫ్ కమీషను వేశాము, వారు తీసుకున్న నిర్ణయాలసుకారం చేశాము అన్నారు. ఇంతకుముందు మాట్లాడిన వెంటనే యీ విషయమై స్పష్టంగా తెలియ పరచారు. ఇక్కడ లెక్కల పరిగణనలో తీసుకున్న పైఖరితోనే లోపం ఉన్నది. అది పునరాలోచన చేసి లెక్కలు కట్టించవలసిన అవసరమున్నది. ఇది అందరికి తెలిసిన విషయమే. ఒక ఫ్యాక్టరిలో కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ దేనిని బట్టి ఆధారపడి ఉంటుంది? ఫ్యాక్టరీ పనిచేసిన దినాలనుబట్టి, వచ్చిన రికవరీనిబట్టి ఉంటుంది దానినిబట్టే ధర నిర్ణయించవలసి వుంటుంది. పనిచేసే దినాలు హెచ్చుగా వుండి, రికవరీ హెచ్చుగా వుంటే అక్కడ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా తక్కువగా ఉంటుందనేది జగమెరిగిన సత్యం. ఈ చేసిన నిర్ణయం ప్రకారం ఎక్కడ హెచ్చు రికవరీవస్తున్నదో ఆ ప్రాంతాలలోని ఫాక్టరీస్‌కు ఎక్కువ ధర యిచ్చి తక్కువ వున్న ఆంధ్ర వీరియాలో అన్ని రాష్ట్రాలకంటే చాలా స్వల్పంగా ధర యివ్వడం మనలను అవమానపరచడమేనని నేను భావిస్తున్నాను. వారు యీ ధరలు నిర్ణయించేటప్పుడు మన ప్రభుత్వంతో ఎందుకు కన్సల్టు చేయలేదు? మన రాష్ట్రంలోని పరిస్థితులేమిటనేది, మన పరిశ్రమలు ఏవిధంగా వున్నాయనేది వారు పరిగణనలోకి తీసుకుంటే యీ తప్పు వారు చేసి ఉండరు. ఇటువంటి మౌలికమైన, ఒక రాష్ట్రంలోని కోటానుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన నిర్ణయం తీసుకోబోయే ముందు మన ప్రభుత్వాన్ని వారు తప్పనిసరిగా కన్సల్టు చేసే విధానం అవలంబించేట్లుగా ఒత్తిడి తేవాలని నేను మన పరిశ్రమల మంత్రిగారిని కోరుతున్నాను. వారు యీ విషయం పత్రికలలో రాగానే మనకంటే హెచ్చు ఆవేదనతో ముఖ్యమంత్రిగారితోకూడా కలిసి ఉత్తరువులుకూడా జారీ చేశారని తెలిసింది. ఈ నాడు యీ సభ వారు చేసిన కార్యక్రమానికి మద్దతు యిస్తూ, వారి చేతులను బలపరుస్తూ, వారు యింకా ధైర్యంగా సావకాశంగా వెళ్ళి మనకు న్యాయమైన ధర లభించేట్లు కృషి చేయాలని వెంటనే వారు ఢిల్లీలో సంప్రదింపులు సాగించి యీ శాసనసభ పూర్తయ్యేలోపలనే యీ ఉత్పత్తికి గిట్టుబాటు ధరలను నిర్ణయించేటట్లుచేసి శాసన సభకు తెలియజేయాలని కోరుతున్నాను. వారి చర్యలు తప్పకుండా ఫలితానికి వస్తాయని ఆశిస్తున్నాను. లేకపోతే మాత్రం వచ్చే సంవత్సరం మన ఫ్యాక్టరీలు మూసివేయవలసిన పరిస్థితి వస్తుంది. 70 రూపాయలకు తోలమంటే రైతులు తోలడంలేదు, వారికి నష్టం వస్తోంది. ఉత్పత్తి ఖర్చులు పెరిగాయని రైతులు మొత్తుకొంటున్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఆ రేటును 75 రూపాయలకూ 85 రూపాయలకూ కూడా పెంచిన ఘటనలు ఉన్నాయి. వచ్చే సంవత్సరం యిదే ప్రతిపాదికగా తీసుకుంటేమాత్రం ఏ రైతు కూడా ముందుకురాడు. ఇది దుర్భర మైన ఆవేదనను కలిగిస్తోంది కాబట్టి ప్రభుత్వంవారు సత్వరంగా సంప్రదింపులు చేసి తగు నిర్ణయం తీసుకొని సభవారికి తెలియజేయవలసిందిగా హృదయపూర్వకంగా కోరుతూ చేసు పెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. వి. రమణ :— అధ్యక్షా, పంచదార ఫాక్టరీ కార్మికులకు కనీస వేతనాలు ఉండాలనే డిమాండు ప్రభుత్వం అంగీకరించిన విషయమే. ఇది సర్వత్రా ఉన్న అభిప్రాయం కూడా. పంచదార ఫాక్టరీలకు చెరుకు ఉత్పత్తి చేసే రైతులకు కనీస ధర అయినా దొరకాలని వారు అడగడంలో అన్యాయం ఏమిటి? మనం ఆ విధంగా ఎందుకు నిర్ణయించలేకపోతున్నాము? టన్నుకు వంద రూపాయలు ఉండాలని కనీసధరగా ప్రభుత్వం అంగీకరించింది, వాయిదా కోరుతున్నారు. కానీ కేంద్రంలో అధికారం ఉంటడం వల్ల, రాష్ట్ర ప్రభుత్వంలో ఏ అభిప్రాయం ఉన్నప్పటికీ కూడా అమలు చేయడం సాధ్యంకాని పని అవుతోంది. ఒకే సంస్థలో పని చేస్తున్న ఫ్యాక్టరీ వర్కర్సుకు కనీస వేతనాలు యిచ్చే పద్ధతి ఒప్పుకున్నప్పుడు ఆ ఫ్యాక్టరీకి చెరకును తయారుచేసే రైతాంగానికి కనీస ధర—న్యాయమైన ధర ఉండాలనేది కూడా వారికి వర్తింపచేసినట్లయితే యీ తేడా వుండేది కాదనుకుంటున్నాను. 80 రు. లు మంచి ధర రూపాయలవరకూ కూడా యిచ్చిన పరిస్థితులున్నాయి. ఫ్యాక్టరీలు లాభసాటిగా రన్ అయ్యే పరిస్థితి వున్నట్లయితేనే సాధ్యమవుతుంది. కానీ—సెంట్రలు గవర్నమెంటులో పంచదార ధర నిర్ణయించేటప్పుడు యిక్కడ 8 —90 రూపాయలు యిచ్చినా లెక్కలలోకి రావడంలేదు కేంద్ర ప్రభుత్వం 78.70 రూ.లు ధర నిర్ణయిస్తున్నది కాబట్టి ఆ ధర మాత్రమే వారు లెక్కలోనికి తీసుకొని దానినుగుణంగా పంచదార ధర నిర్ణయించడం జరుగుతోంది. రికవరీని బట్టి లెక్క సమస్య వచ్చినప్పుడు—ఒక స్టేజిలో మాత్రమే రికవరీ బాగుంటుంది. ప్రారంభంలోకాని, అంతములోకాని రికవరీ పడిపోతుంది. ఏవరేజీ లెక్క యింకొక విధంగా ఉంటుంది. కనీసధర నిర్ణయించి దానిని ప్రాతిపదికగా పంచదార ధర నిర్ణయం చేసినట్లయితే యీ విధమైన చిక్కులురావు. ఇదివరకు ఏమి జరిగింది అనేది ఎట్లా ఉన్నా, క్రిందటి సంవత్సరం ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చూచినా ఇట్లా ఉన్నాయి—కేరళ రాష్ట్రంలో క్రితం సంవత్సరం రూ. 123 20 లు ఉంటే యీ సంవత్సరం రూ. 152.98 లు నిర్ణయించారు. బీహార్‌లో రూ. 144 లు ఉండేది ఈ సంవత్సరం రూ. 169.08 లు చేసారు. ఉత్తర ప్రదేశ్‌లో రూ. 157 లు ఉండేది ఇప్పుడు రూ. 183 77 లు చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పెరగడానికి బదులు తరగింది. ఇందుకు కారణం ఏమిటంటే టారిఫ్ కమిషన్ తీసుకున్న లెక్కల పద్ధతి. మనకు 19 ఫాక్టరీలుంటే ఫాక్టరీలను మాత్రమే వారు తీసుకున్నారు. ఆ విధంగా తీసుకున్న 7 ఫాక్టరీలలోను రికవరీలు ఉన్నాయి. క్రషింగ్ కెపాసిటీ ఉంది. వాటినే లెక్కకు తీసుకోవడంవల్ల ఫిగర్స్ బూస్టు ఆఫ్ అవాయి. తక్కిన 12 ఫాక్టరీలలోను డిస్ ఎడ్వాంటేజీలున్నాయి. యీ రకంగా లెక్కలు తీసుకోవడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. మద్రాసులో బాగా తక్కువ రికవరీ వచ్చేవాటిని లెక్కకు తీసుకోవడంవల్ల వారికి బాగా వచ్చింది. నాలుగు ఫాక్టరీలను మాత్రమే తీసుకొని నిర్ణయించడంవల్ల ఆ రకంగా ఆరగడానికి కారణమైనది, ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి ప్రాయడం జరిగిందని తెలుసు. దీనిపై వత్తిడి తీసుకువచ్చి ఆంధ్ర దేశంలో కనీసమైన ధర వచ్చేట్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇంతవరకు ఈ వేదికపైన

పరిశ్రమల మంత్రిగారు ప్రకటన చేసారు. దానిని అమలు చేయించడానికి చర్యలు తీసుకోకపోతే తప్పనిసరిగా ఉత్పత్తి పడిపోతుంది. చెరుకు ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫ్యాక్టరీల పరిస్థితి కూడా మరొక రకంగా తయారవుతుంది. దీనిని అమలు చేయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. వెంకట్రావు:—అధ్యక్షా, టారిఫ్ కమిషన్ వారు ఫిక్స్ చేసిన రేట్లు చూస్తే చాలా దురదృష్టకరమని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నంతవరకు రూ. 122.82 లు ఐతే మధ్య ప్రదేశ్‌కు సంబంధించి రూ. 139.77 లు అంటే క్వింటాలుకు రూ. 61 లు భేదం ఉంది అన్న మాట. చక్కెర పరిశ్రమ విపత్కరమైన పరిస్థితిని ఎదుర్కొనబోతున్నదని చెప్పవలసివుంది. సహకార రైతాంగానికి వినియోగదారులకు రాబోయే కష్టాలను గుర్తించి వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు ప్రభుత్వంవారు అభినందనీయులు. ఈ ప్రైస్ రివైజ్ చేయాలని కోరడం మంచిదే కాని అంత మాత్రం చేత చాలదు. కేంద్ర ప్రభుత్వంవారు ఏమీ కోరినా మనం చేస్తున్నాము, బియ్యం ఎక్కడికి తరిలించుమంటే అక్కడకు తరలిస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో ఫ్యాక్టరీలు మూత పడతాయని పరిశ్రమ నశిస్తుందని కేంద్ర ప్రభుత్వం వారిని మనం ఇంప్రెస్ చేయవలసిఉంది. అంతేకాదు. చక్కెర పరిశ్రమకు సంబంధించినంతవరకు పవర్సును రాష్ట్ర ప్రభుత్వం తీసికొని ఈ పరిశ్రమకు సంబంధించి ఒక ఆటోనమస్ బాడీని క్రియేట్ చేస్తే బాగుంటుంది. లేకపోతే పరిశ్రమ సర్ వైవ్ కావడమే కష్టమని మనవిచేస్తున్నాను. వ్యవసాయ ఖర్చులు చాలా పెరిగాయి. ఫర్టిలైజర్ల ధర పెరిగింది. గత సంవత్సరం రూ. 156 లు లెవీ ప్రైస్ ఉన్నప్పుడే రైతుకు రూ. 85.90 లకు పెంచడానికి పోయిన ప్రభుత్వం మిల్లర్సును పిలిపించి సమావేశం జరిపి వారిని బ్రతిమాలి ఒప్పించడం మనకు తెలియదనికాదు. రూ. 122 లంటే రూ. 72 లు కాదు, రూ. 60 లు ఇవ్వడానికి కూడా సిద్ధపడరు. ఇదివరలో చాలా మంది రైతులు ఫ్యాక్టరీవారు చెరుకును డ్రా చేసుకోకపోతే తగలపెట్టిన సంఘటనలున్నాయి. సరైన ధర రాకపోతే చెరుకు ఎవరూ వేయరు. వేసినా బాగిరీ వంటి వాటికి డైవర్ట్ చేస్తారు. చక్కెర ప్రజలకు దొరకని స్థితి వస్తుంది. చివరకు మిల్స్ కూడా క్లోజ్ చేసుకోవలసి వస్తుంది. ఇదేమీ సంతోషించతగిన పరిస్థితి కాదు. ఎంతో మంచి ఉద్యోగాలు కోల్పోయి జీవనోపాధి లేకుండా పోతారు. ఫ్యాక్టరీవారు డ్రా చేసుకోకపోతే బ్లాక్ రంగంలోకొన్ని చోట్ల తప్ప వేరే ఎక్కడా రైతులు నష్టపోయే పరిస్థితి ఉండదు. ఇటువంటి పరిస్థితులలో చెక్కెరను ఇతర దేశాలనుంచి తెప్పించుకోవలసి వస్తుంది. ఇప్పటికే చెక్కర ధర పెరిగింది. ఇది ఒక రాకెట్‌గా తయారైనది. దొంగపర్మిట్లు తయారుచేసే ముఠా ఒకటి సిటీలో ఉందని దానిని పట్టుకున్నారని పేపర్లలో కూడా చదివాము. చక్కెర అసలు కనపడని రోజులు వస్తాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వాన్ని ఇంప్రెస్ చేసి కనీసం రు. 150 లైనా లేకపోతే ఇక్కడ రైతాంగానికి కాని వినియోగదారులుగాని ఫ్యాక్టరీల వారికి కాని అక్కడి ఉద్యోగులకు కాని తీవ్రమైన పరిస్థితి వస్తుందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ జె. వెంగళరావు (పరిశ్రమలశాఖ మంత్రి) :— అధ్యక్షా, మిత్రులు (శ్రీ నారాయణరెడ్డి గారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారు ఈ విషయం పై ఋణాత్మకంగా మాట్లాడారు. ఇతర సభ్యులు కూడా బాగా మాట్లాడారు. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో ప్రభుత్వానికి ఏకీభావం ఉంది. ఇందులో అభిప్రాయ భేదం లేదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి యీ సమస్యకి సంబంధించిన అన్ని విషయాలలోను శ్రద్ధవుందని మనవిచేస్తున్నాను. ఒక ప్రక్క ఈ పరిశ్రమ దెబ్బ తినకూడదు. రెండవప్రక్క చెరుకు ఉత్పత్తిదారులకు నష్టం కలుగకుండా కష్టపడిన దానికి తగిన ఫలితం రావాలి. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లుగా, రూ. 122 లు పెట్టినంతమాత్రంచేత వినియోగదారుకు తక్కువ రేటుకు పంచదార వస్తుందని నేను అనుకోడంలేదు. చెరుకు ఉత్పత్తిదారు విషయం తీసుకున్నా, ఫాక్టరీ యజమాని విషయం తీసుకున్నా, వినియోగదారు విషయం తీసుకున్నా, కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి ఈ తగ్గించిన రేటును మామూలు రేటుకు వచ్చేట్లు చేస్తే నే ముగ్గురికి క్షేమం అని అదే ప్రభుత్వ ఉద్దేశం అని మనవిచేస్తున్నాను. నారాయణ రెడ్డిగారు చెప్పినట్లు, టారిఫ్ కమిషన్ రికమెండేషన్ చేసేటప్పుడు ఒక్కొక్క సంవత్సరంలో ఒక పద్ధతి కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో ఆలోచించి చేసి ఉంటే బాగుండేది. సంవత్సరం మధ్యలో కొన్ని ఎగ్రిమెంట్లు అయి ఉంటాయి. రైతుకు కొంత ధర ఇస్తామని ఫ్యాక్టరీలు నిర్ణయం చేసిన తరువాత ఈ నిర్ణయం వల్ల రాష్ట్రం లోని పరిస్థితి అంతా తారుమారైనదని వేరుగా చెప్పనక్కరలేదు. రెండవ టారిఫ్ కమిషన్ రికమెండ్ చేసారని మనకు తెలుసు. రిపోర్టు ఎప్పుడు ఇచ్చింది. ఎప్పుడు అమలు చేసారు, ఎప్పుడు చేయాలి అనేది ఆలోచించకుండా సడెన్‌గా చేయడం జరిగింది. ఈ పరిశ్రమలో ఉంటున్న వార్క్, సౌత్ తగాదాల లోనికి నేను పోను కాని కష్టపడి పండించే రైతు మీద, మోడర్నైజ్ చేసిన మిల్లర్లు మీద ప్రొడక్షన్ ఎక్కువ చూపినందుకు పెనాల్టీ వేయడం మంచిది కాదని దీనివల్ల ప్రొడక్షను దెబ్బ తింటుందని మనవిచేస్తున్నాను. ప్రొడక్టవిటీ పెంచిన వారికి ఇన్‌సెంటీవ్స్ ఇవ్వాలి. దానికి బదులుగా పెనాల్టీలు వేస్తే అంతా నిరుత్సాహం ఐపోయి పరిశ్రమ మూలానికే దెబ్బ తిసే ప్రమాదం వస్తుంది. (శ్రీ సత్యనారాయణరాజుగారు చెప్పారు. తమకు తెలియనిది కాదు. రూ.150 లు క్వింటాలు ధర ఉన్న సంవత్సరంలోనే ప్రవేటు మిల్లు యజమానులు మొదట రూ. 85 లు ఇచ్చి తరువాత వచ్చిన లాభాలు 60:40 రేషియోలో ఇవ్వాలంటే అందుకే పెద్ద కష్టమైపోయింది. ఇప్పుడు 121 రూపాయల మీద యివ్వమంటే ఏమి యిస్తారో మనకు అర్థం కావడంలేదు. (శ్రీ సత్యనారాయణగారు చెప్పారు. మీరు ప్రవేటు యజమానులను పిలిపించి చెప్పారు కాని ఒప్పించలేవని అన్నారు. నేను ఒప్పించానని మనవిచేస్తున్నాను. ఇప్పుడు 85 రూపాయలు ఈనాటికి యిస్తున్నారు. చాగల్లు యిస్తున్నది, విశాఖపురం యిస్తున్నది, చెన్నూరు యిస్తున్నది. తణుకు ఉయ్యూరు 88 రూపాయల పై చిల్లర యిస్తున్నారు. మిల్లు యజమానులు ఎంత కోటీశ్వరులు అయినా కొమ్ములు తిరిగినా రైతులకు న్యాయము కల్పించడంలో వెనుకాడము. ఇది పెద్ద గొడ్డలిపెట్టు. మధ్య ఈ రేటు రాకుండా

ఉంటే కొన్ని ఫ్యాక్టరీలు 100 రూపాయలు యిచ్చేవి. బోదన్ షుగర్ ఫ్యాక్టరీ ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ వంట రూపాయలు యిచ్చేవారు. ప్రభుత్వం పర్చాటు చేసిన పార్ములా పరంగానే ఉందో దాని ప్రకారం స్టాట్యూటరీ ప్రయిస్ కాక 85 రూపాయలు యిచ్చి వచ్చిన లాభం మీద డబ్బును 60:40 నిష్పత్తిలో రైతులకు పంచిపెట్టాలనే నిర్ణయం చాలా మంచిది. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో కాస్టు ఆఫ్ ప్రొడక్షను ఎక్కువగా ఉంది. యావరేజ్ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షను పర్ క్వింటాలు 147 రూపాయలు. ఆ రేటు ప్రకారం 24 రూపాయలు ప్రొడక్షను కాస్టు పెరుగుతుంది. ఇవ్వాళ ఉన్నటువంటి స్టాక్సు మీద లెక్క వేస్తే 75 లక్షల రూపాయలు 80 లక్షల రూపాయల పై చిల్లర కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో లాస్ ఉంది. ఎందుచేతనంటే కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ అన్నీ బాగాలేవు. కొన్ని బాగా ఉన్నాయి. ఆముదాలవలస ఫ్యాక్టరీ చూస్తే ఈ సంవత్సరం 50 వేల టన్నులు క్రష్ చేసినారు. అట్లాగే కొన్ని షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందువల్ల కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ యిదే రేటు ఉంటే వచ్చే సంవత్సరం...

శ్రీ పి. శ్రీరామమూర్తి :— ఆముదాలవలస ప్రొడక్షను తక్కువయిందంటున్నారు, ఈ సంవత్సరం కేన్‌కు డిసీజ్ వచ్చి లభ్యంకాలేదు.

శ్రీ కె. వెంకళరావు :— ఈ సంవత్సరం క్రషింగ్ తక్కువ అయినదని చెబుతున్నాను. 50 వేల టన్నులు క్రష్ అయినది. నష్టము వచ్చింది. అందుచేత కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ వచ్చే సంవత్సరానికి కొన్ని ఫ్యాక్టరీలు మూతపడడం, 75 రూపాయల రేటు యిచ్చే పరిస్థితి లేదు. పైరైతూ యివ్వడు. ఈ సంవత్సరము మన అనుభవము చూస్తే, నాకున్న యిన్ఫర్మేషను ప్రకారం చూస్తే కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ కంటె ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీస్ ఖండసారి ఫ్యాక్టరీస్ 10 రూపాయలు ఎక్కువ ఇచ్చారు. వాటికి మొలాసెస్ మీద కంట్రోలు లేదు. ఫ్రీగా అమ్ముకునే అవకాశం ఉంది. వెంకటరావుగారు చెప్పినట్లు బెల్లానికి రైతులు యూజ్ చేసే ప్రమాదం ఉంది. ఇండస్ట్రీస్‌కి ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది. ఒక ప్రక్కన రైతులకు నష్టం కలుగకుండా కనీసం టన్నుకు 85 రూపాయలు వచ్చే పరిస్థితి కలిగించకపోతే వేసినటువంటి షుగర్-కేను తగ్గించే ప్రమాదం ఉంది. ఫ్యాక్టరీలకు యివ్వకుండా ఉండే ప్రమాదక ఉంది. అందుచేత ఆ రేటు నిర్ణయం చేయడం మనకు అనివార్యం జరిగింది ఈ విషయం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, అవసరం అయితే రేపు ముఖ్యమంత్రిగారు డిల్లీ వెళ్ళినప్పుడు ప్రధాన మంత్రిగారితో మాట్లాడుతారు. ప్రధానమంత్రిగారు 28 వ తేదీన యిక్కడకు వస్తున్నారు. వాకిటి నచ్చచెప్పి రాష్ట్రి సుగర్ యిండస్ట్రీకి మంచి పరిస్థితి ఉంది. ఎప్పో ఫ్యాక్టరీలు పల్లికు వెళ్లారులో, కో-ఆపరేటివ్ సెక్టారులో పెట్టాలనే అభ్యర్థతో ముందుకు వెళుతున్నాం, తెలంగాణాలో నైజాం షుగర్ ఫ్యాక్టరీతో, ఎక్కడ వచ్చినా పరే పోచంపాడు దగ్గర నైసెన్సు రాబోతున్నది, మిరియాల గూడెం దగ్గర నైసెన్సు వెట్టారు. ఈ విధముగా ఎక్కువగా షుగర్ యిండస్ట్రీ

పెట్టాలని ఉద్దేశ్యం ఉంది. పరిశ్రమను ముందుకు రావాలనే అభిప్రాయం ఉంది. ఈ నిర్ణయం మీయితే టారిఫ్ కమిషనువారు చేశారో దానిగురించి నారాయణరెడ్డి గారు బాగా చెప్పారు. మన రాష్ట్రంలో 19 ఫ్యాక్టరీలు ఉంటే టారిఫ్ కమిషను రాండం సాంపిల్ 7 ఫ్యాక్టరీలకు బాగా ఉన్నత్తి ఉండి లాభాలు వచ్చే ఫ్యాక్టరీల గురించి తీసుకున్నారు. ఉదాహరణకు ఆముదాలవలస ఫ్యాక్టరీ దగ్గర రాండం శాంపిల్ తీసుకోలేదు ఆముదాలవలస ఉన్నత్తి అయ్యే ఘుగరు క్వింటాలు రూ. 122 8 లు ఉంటే అక్కడకు 50 మైళ్ళ దూరంలో రాయఘడల ఉన్నత్తి అయ్యే ఘుగరుకి క్వింటాలు 152 రూపాయలు, అలాగా 80 రూపాయలు లేదా 50 మైళ్ళ దూరంలో ఉన్నవానికి ఉంది. ఊరుంగా చిత్తూరులో ఉన్నటువంటి ఫ్యాక్టరీ క్వింటాలు ఘుగరుకి రూ 122-50 లు యిచ్చి 50 మైళ్ళ దూరంలో ఉన్న మురాసులో రూ. 134 లు రేటు యిచ్చారు. ఎక్కడో బోధన్ షుగర్ ఫ్యాక్టరీనో, ఉయ్యూరునో, తుంకుర షుగర్ ఫ్యాక్టరీనో, ఏటికొప్పాకనో రాండం సాంపిల్ చేసి రేటు నిర్ణయం చేశారు. అందువల్ల మన పొరపాటు ఉందని ఒప్పుకోక తప్పదు. టారిఫ్ కమిషను ముందు ప్రభుత్వం తరపున కో-ఆపరేటివ్ సెక్టారు తరపునకాని, పబ్లికు సెక్టారు నుంచిగాని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ముందు మన కేసు రిప్రజెంటు చేయబడలేదని ఒప్పుకోక తప్పదు. అందువల్ల మనకు వారు వన్-సైడెడ్ జడ్జిమెంటు యివ్వడం జరిగింది ఇప్పుడు వెంకట్రావు గారు చెప్పినట్లు ఎక్కడో యూ.పీ లో మధ్యప్రదేశ్‌లో 184 రూపాయలు రేటు యిస్తే వారు ఎవరో సరిగా పండించలేదు. ఈద్దు ప్రకారం లేదు, పాత ఫ్యాక్టరీలను మాడరనైజ్ చేయకుండా ఉంటే దానికి జరిమానా ఆంధ్రప్రదేశ్ అనుభవించవలసి రావడం మంచిది కాదు. అందుకోసం దీని విషయం ప్రభుత్వం తుణ్ణంగా ఆలోచించింది. గౌరవసభ్యులు చెప్పినటువంటి విషయాలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. మొట్టమొదట రావడంతోనే వెంటనే మన ముఖ్యమంత్రిగారిచేత ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌గారికి లెటరు వ్రాయించడం జరిగింది. ప్రయిం మినిస్టరుగారి దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. వారు రేపు ఉదయం ఢిల్లీ వెళ్లబోతున్నారు. అక్కడ చెప్పడమే కాకుండా 23 వ తేదీన ప్రయిం మినిస్టరుగారు జోనల్ కౌన్సిలు మీటింగు సంకర్షంలో యిక్కడకు వస్తారు. అప్పుడు వారి దృష్టికి తీసుకు వచ్చి ఆంధ్ర దేశంలో రైతాంగానికి దీనివల్ల కలిగే నష్టం గురించి, ఈ యిండస్ట్రీకి మన రాష్ట్రంలో ఎంతో భవిష్యత్తు ఉంది, ఎన్నో ఆశలు పెట్టుకున్నాం, అటువంటి యిండస్ట్రీ దెబ్బతినకుండా ఉంచడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని వారికి నచ్చచెబుతారు. కన్‌స్యూమర్ విషయం కూడా ఆలోచించాము. సత్యనారాయణగారు చెప్పినట్లు 120 రూపాయలు అయినంత మాత్రాన కన్‌స్యూమరుకు చౌకగా రాదు. స్టాకు బాగా ఉన్నవారు అదనంగా వేసి 8 రూపాయలకు మూడున్నర రూపాయలు, 4 రూపాయలకు కూడా ధరపోవచ్చు. ఆ విధముగా వారు ఈ నష్టాన్ని గుంజుకునే అవకాశం ఉంది. దీనివల్ల ఏదో తగ్గించాం ప్రయివేటువారికి 40% వదిలిపెట్టినందువల్ల ఎక్కువగా వేసుకునే

ప్రమాదం ఉంది. ఈ విషయాలన్నీ ప్రభుత్వ దృష్టిలో ఉన్నవని వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. కాల్ అటెన్షన్ మోషను మీద అసెంబ్లీలో మాట్లాడడం, దాని తరువాత దీని మీద వెంటనే చర్య తీసుకుని కేంద్రప్రభుత్వానికి వ్రాయడం, సమాచారం చెప్పించడం యివన్నీ జరిగాయి. దీని మీద యిప్పుడు క్రొత్తగా షుగర్ ఇండస్ట్రీ విషయంలో షుగర్ యిండస్ట్రీ ఎట్లా చేయాలి, దేశం అంతటా ఏ రకంగా ఉండాలి అని భార్గవా కమిటీ వేశారు. దానిముందు ఈ విషయాలు చెప్పడానికి రిపోర్టు తయారు చేయవలసినదిగా ప్రభుత్వ ఉద్యోగస్తులను కోరడం జరిగింది. దాని ముందు ఈ విషయాలు చెట్టి, అప్పటివరకు ఆగకుండా ప్రధానమంత్రి దృష్టికి, కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి, నిర్ణయం స్టే చేసి, 150 రూపాయలగురించి పునరాలోచించే వరకు పాత రేటు ఉంచాలని కోరడానికి నిర్ణయం తీసుకుంటున్నాం. గౌరవసభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనతో సంపూర్ణంగా ఏకీభవిస్తూ, ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తమ ద్వారా వాగ్దానం చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. సత్యనారాయణ :—అధ్యక్షా. కేంద్రప్రభుత్వంతో మన పరిశ్రమకు న్యాయం కలిగించే విషయంలో ప్రయత్నం చేసే ముందు అసలు ఫ్యాక్టరీ యజమానులను పిలిచి 8½ రూపాయలు మినిమం యిచ్చి లాభంలో హాఫ్ టు హాఫ్ యివ్వడానికి నచ్చచెప్పడానికి వారి దగ్గర ఈ విషయంలో ఎటువంటి కష్టం వచ్చినప్పటికి గట్టి కృషి చేస్తున్నాం. He must tell them thus: "In the interests of our State and the industry, you must also see the interests of the cane-growers."

(శ్రీ) కె. వెంగళరావు :—నిన్న దత్తాగారితో, ప్రెసిడెంటు గారితో మాట్లాడాను. ఈ సమయంలో యిదివరకు చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి; లాభాలలో వాటా యివ్వాలని మాట్లాడాను. వారు దానికి సుముఖంగా ఉన్నారు.

7.40 p.m. (The House then adjourned till Half-Past Eight of the Clock on Friday, the 21st July, 1972)

APPENDIX

1972-73 వ్యవసాయ డిమాండు

నభాపతి మహోదయా :

సాధారణ పద్దు వివరములు

1972-73 బడ్జెట్ అంచనాలలో వ్యవసాయ రెవెన్యూ పద్దు క్రింద మొత్తం 6,23,43,500 రూపాయలు కోరడమైనది అందులో ప్రణాళికా పద్దు క్రింద 1 85,82,000 రూపాయలు, ప్రణాళికేతర పద్దు క్రింద 4 87,55,500 రూపాయలు కేటాయించబడ్డాయి.

రాయలసీమ అభివృద్ధి ప్రత్యేక పథకము క్రిందగల 13,55,000 రూపాయలు కలిసి 1971-72 ప్రణాళికలో 11,46,72,000 రూపాయలు కేటాయించబడినవి. ఈ మొత్తములో 81.65 శాతము అనగా 1,19,79,500 రూపాయలు వినియోగించబడినవి.

పథకముల ఖర్చు ఈ క్రింద వివరింపబడినది :

వరుస సంఖ్య	అభివృద్ధి పథకము	రూపాయలు లక్షలలో		శాతము
		కేటాయింపు	ఖర్చు	
(1)	(2)	(3)	(4)	(5)
1.	వ్యవసాయోత్పత్తి :			
	(i) సాధారణ పథకము	67.910	50.520	74.39
	(ii) రాయలసీమ అభివృద్ధి ప్రత్యేక పథకము	13.550	9 367	69.18
	మొత్తం	81.460	59 887	78 52
2.	భూసంరక్షణ పథకము	56 260	54.040	96.05
3.	ఆయకట్టు అభివృద్ధి .. .	9.000	5 868	65 20
	వెరసి మొత్తం	146.720	119.795	81.65

రాయలసీమ, ప్రకాశం జిల్లాల ఆవశ్యకత కనుగుణంగా రాయలసీమ అభివృద్ధి ప్రణాళిక క్రింద కొన్ని మాతవ కార్యక్రమాలు చేపట్టబడినవి. ఉదాహరణకు, కడప జిల్లాలో సబ్సిడీ క్రింద మిట్టబ్లోయర్ల సరఫరా, బోర్నెలు, చిత్తూరు జిల్లాలలో స్ప్రింకర్లు సరఫరా చేయుట, ఎరువు, విత్తనము ఒకేసారి చేసే ఆధునిక గొబ్బరులు సరఫరా చేయబడినవి. ప్రకాశం జిల్లాలో వ్యవసాయానికి వినియోగించే పాత బావులకు గొట్టాలు దించి బాగుచేయుట మొదలైనవి చేపట్టబడివని.

1972-73 సంవత్సరమున వ్యవసాయరంగములో ముఖ్య లక్ష్యమేమనగా మెట్ట, మాగాణి పైరులలో ఎకరా ఉత్పత్తి అభివృద్ధి చేయుటకు, దేశవాళీ రకాలకు బదులు అధిక దిగుబడినిచ్చే రకాలు వ్యాప్తిలోనికి తెచ్చుట, ఆధునిక పద్ధతులతో అభివృద్ధి చేయుట రెండవ ముఖ్య అంశము. నిర్ణీతమైన భూములలో పలు పంటల పథకము అమలుజేసి పరిమితి భూమినుండి ఉత్పత్తిని వృద్ధిచేయుట వలన అధికోత్పత్తి దోహదమే కాక రైతుయొక్క ఆర్థిక సుస్థిరత ఏర్పడుతుంది.

అధిక దిగుబడి వంగడాల పథకము : మన రాష్ట్రి పైర్లు వేయు విధానమునకు అనుగుణ్యంగా అధిక దిగుబడి వంగడాలు ఇమిడినవి. 1970-71 సంవత్సరములో 18.06 లక్షల ఎకరాలు, 1971-72 లో 20.84 లక్షల ఎకరాలలో వేయబడినవి. ఈ సంవత్సరము 89.03 లక్షల ఎకరాలలో వేయుటకు లక్ష్యము నిర్ణయించబడినది.

వరుస సంఖ్య	పైరు	లక్షల ఎకరాలలో		
		సాధించబడిన 70-71	సాధించిన అంచనాలు 71-72	లక్ష్యము 72-73
(1)	(2)	(3)	(4)	(5)
1.	వరి	13.40	17.43	28.65
2.	గోధుమ	0.87	0.68	1.78
3.	సంకర జొన్న	0.70	0.92	3.21
4.	,, సజ్జ	0.78	1.04	3.21
5.	,, మొక్కజొన్న	0.81	0.82	1.28
	మొత్తము	16.06	20.84	89.0

ఈ లక్ష్య సాధనకై రాష్ట్రి వ్యాప్తంగా 1972 ఖరీఫ్ పంట కాలములో ముమ్మర కార్యక్రమము అమలు పెట్టబడినది. ఇదే విధంగా రాబోవు రబీలోనూ తరువాత కూడ అమలు పెట్టబడును.

ఈ పథకము విజయవంతము కావాలంటే అధిక దిగుబడినిచ్చే వంగడముల దిగుబడి శక్తిని రైతులకు నిరూపించి వారికి నమ్మకము చేకూర్చటానికి తగిన ప్రదర్శన క్షేత్రములు వెలయాల్సి. 1972 ఖరీఫ్ పంట కాలములో రైతులకు పరపరా చేయటకు మూడువేల మెట్రిక్ టన్నుల అధిక దిగుబడి వంగడముల విత్తనాలు సేకరించబడినవి. ఈ విత్తనాలు రైతులకు అప్పుడే ఇవ్వబడుచున్నవి

ప్రత్యేకమైన విత్తనాల ఉత్పత్తికై రాష్ట్రి వ్యవసాయశాఖ 88 విత్తనోత్పత్తి క్షేత్రాలను స్థాపించినది. ఈ క్షేత్రాలు పథకాలకారిగా అభివృద్ధి చేయుచున్నవి.

రాష్ట్రములో విత్తనాల పరీక్షకై తాడేపల్లిగూడెం, రాజేంద్రనగర్ లోను విత్తన పరీక్షా కేంద్రాలు స్థాపించబడినవి. ఈ కేంద్రాలు రాష్ట్రి అవసరాలను

తీర్చగలుగుతున్నాయి. 1972లో తాడేపల్లిగూడెంలో స్థాపించిన ప్రత్తి పరిశోధన కేంద్రమునకు అధునిక సామగ్రి చేకూర్చవలసి వున్నది. అందుకు తగిన మొత్తము కేటాయించబడినది.

చిత్తూరు జిల్లాలో మదనపల్లెపురం, గుంటూరు జిల్లాలో జంగమహేశ్వరిపురం, నిజామాబాదు జిల్లాలో మాల్తుమెడలోనూ పత్తి శుద్ధి కేంద్రాలు స్థాపించబడినవి. ఈ కేంద్రాలకు అధునిక సామగ్రి అవసరమగుటచే తగిన మొత్తము ఈ సంవత్సరములో కేటాయించబడినది. ఈ యూనిట్ల నిర్వహణ ఖర్చుకై తగిన మొత్తముకూడా కేటాయించబడినది.

అధిక దిగుబడి వంగడాల ప్రాధాన్యత రైతులకు అవగాహనమయ్యేటందుకు పెద్దఎత్తున ప్రదర్శన స్థాపించుటకు నిర్ణయించబడినది. ఈ ప్రేత్యములలో పంటలు వేయుటలో నూతన మార్పులు, పద్ధతులుకూడ రైతులకు ప్రదర్శించబడును.

ఈ లక్ష్యసాధనకై ప్రథమంగా "చిరు పంచులు", (మినికిట్ పథకము) లమలుపెట్టబడినది. రాష్ట్ర వ్యవసాయ శాఖ, అఖిలభారత సమన్వయ వరి అభివృద్ధి ప్రాజెక్టువారు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుచున్నారు. ఈ పథకముక్రింద విడుదల చేయబడినవి, విడుదల ఇంకా చేయని రకాలను రైతులకు రెండు కేజీల విత్తనములను ఉచితముగాను, సబ్సిడీగా 5 రూపాయలు సబ్సిడీగా యివ్వబడుచున్నవి. రైతులు ఈ వంగడాల ప్రాధాన్యత గ్రహించిన తరువాత వారే ఈ రకాలను ఎక్కువగా వ్యాప్తిలోకి తేగలుగుతారని ఆశిస్తున్నాము. రాష్ట్రమంతటా 10 వేల మినికిట్‌లు పంపిణీలో వున్నవి. 1971-72 ఐ. ఇ. టి-1084 రకాలు అప్పుడే రైతులను ఆకర్షించినవి.

పలు పంటల విధానము :—భూమిని, నీటి వనరులను ముమ్మర సేద్యి పద్ధతి క్రింది సద్వినియోగము చేసుకొనుటకై రాష్ట్రమంతటా "పైలెట్ ప్రాజెక్టులు" అమలు పెట్టబడినవి. ఎగువ గోదావరి, కర్నూలు, కరీంనగర్ జిల్లాలలో గత సంవత్సరమునుండి అమలులో నున్నవి. ఈ ప్రాంతములో ప్రవేశ పెట్టబడిన క్రొత్త పంటల సేద్య పద్ధతి రైతులను ఆకర్షించినది. ఈ పైలెట్ ప్రాజెక్టులయందు సాధించిన ఫలితాలు పరిసర ప్రాంతాలలోకూడా అమలు పెట్టుటకు అనుగుణ్యమైనవి. ఈ పథకము 1972-73లో 50 వేల ఎకరాలలో అమలు పెట్టుటకు రూ. 2 810 లక్షలు కేటాయించబడినది.

రసాయన ఎరువులు :—గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయశాఖ చేసిన కృషి ఫలితంగా వ్యవసాయోత్పత్తికి రసాయన ఎరువులు తప్పనిసరి అని రైతులు గుర్తించారు.

1971-72 సంవత్సరములో రాష్ట్రమంతటా 9.78 లక్షల టన్నుల ఆమోనియం సల్ఫేట్, 4.46 లక్షల టన్నుల సూపర్ ఫాస్ఫేట్, 0.46 లక్షల టన్నుల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ రైతులకు సరఫరా చేయబడినవి.

వరి పంట ఉత్పత్తితో నూతన ఉన్నత స్థాయినందుకొనుటకు రాష్ట్ర వ్యవసాయశాఖ రాష్ట్ర వ్యాప్తంగా అధిక దిగుబడినిచ్చే వరి వంగడముల వ్యాప్తికి

1972-73 సంవత్సరములో 'క్రాష్ ప్రోగ్రామ్' అమలుపరుచుటకు పథకములు ఉన్నవి. ఈ పథకములు జయప్రదం కావాలంటే ఈ సంవత్సరములో భారీ ఎత్తున రసాయన ఎరువులు సరఫరా చేయుటకు కార్యక్రమము వేయబడినది. 12.50 లక్షల టన్నుల నత్రజని నిచ్చే అమోనియం సల్ఫేట్, 5.40 లక్షల టన్నుల భాస్వరము నిచ్చే సూపర్ ఫాస్ఫేట్, 0.45 లక్షల టన్నుల పొటాష్ నిచ్చే మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను సరఫరా చేయుటకు నిర్ణయించబడినది ఈ లక్ష్యాన్ని సాధించుటకు వేసిన కార్యక్రమములో కొన్ని యిబ్బందులున్నవి. ఆవి యేవనగా ఎరువులు కొరత లేకుండ రైతులకు అందచేసి మంచి ఫలసాయమును పొందునట్లు చేయుట ప్రస్తుతము ఇతర దేశములనుండి దిగుమతులు తగ్గిపోయినందువలన 'స్టెరియట్ ఫెర్టిలైజర్సు'యొక్క దిగుమతి తగ్గిపోయినది.

సస్య రక్షణ :—ఆంధ్రప్రదేశ్‌లో విశాల ప్రాంతములో అధిక దిగుబడినిచ్చే వరి రకముల విస్తరణ విరివిగా జరుగుచుండుటచే సస్యరక్షణ కూడా ఎక్కువగా చేయవలసి వుంటుంది. ఇంతేకాక సాంద్ర వ్యవసాయ పద్ధతులద్వారా పంటలు బాగా పండించాలి. అందువల్ల పైర్లు ఏపుగా చీడ పీడలు లేకుండా, ఆరోగ్యముగా ఉండునట్లు చూడవలయును 1971-72 సంవత్సరపు ఖరీఫ్ పంట కాలంలో తూర్పు గోదావరి జిల్లాలో 'హిస్పా' (శాటాకు తెగులు), నిజామాబాదు జిల్లాలో వరిమీద 'అగ్గి తెగులు' వ్యాప్తి కాకుండ సకాలంలో సస్య రక్షణ చర్యలు తీసుకొనబడినవి. ఈ తెగుళ్ళు ఇతర ప్రాంతములకు వ్యాప్తి చెందకుండాకూడా తగిన జాగ్రత్తలు తీసుకొనబడినవి సస్య రక్షణ మందులు కొనుటకు రైతులకు 4.998 లక్షల రూపాయలు సబ్సిడీ యివ్వబడినది. ఇంతేకాక రాయలసీమ అభివృద్ధి పథకమునుండి 4.81 లక్షల రూపాయలను, అనంతపురం జిల్లాలో ధనియాల పైరుపై 'బూజు తెగులు' నివారణకు, వేరుశనగపై ఆకు ముడత ఎర్రగొంగళి పురుగునకు, మామిడి, నిమ్మజాతి పండ్ల తోటలకు తెగుళ్లు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకొనుటకు కృష్ణా, కడప, చిత్తూరు జిల్లాలయందు సస్య రక్షణకు సబ్సిడీ క్రింద ఇవ్వబడింది. ఈ సస్య రక్షణ పద్ధతులను రైతులకుగాని, నిరుద్యోగులైన వ్యవసాయ పట్టభద్రులకుగాని, కాంట్రాక్టు పద్ధతిపై సస్యరక్షణ చేయదలచిన, మందుచిమ్మే మిస్టు బ్లోయర్లు కొనుటకు 50 శాతం సబ్సిడీ యిచ్చుటకు పథకములు అనులు చేయబడినవి. ఇందుకుగాను 2.850 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినది. ఆత్యవసర సమయాలలో సస్యరక్షణకై వ్యవసాయశాఖ మంచి చల్లే పనిముట్లను సమకూర్చి ఉంచినది. వ్యవసాయశాఖ 80 లక్షల రూపాయల ఖరీదైన పురుగులు, తెగుళ్ళను నివారించే మందులను నిల్వచేసి వాటి కొరత లేకుండా చేసింది. అయితే యితర దేశాల నుండి దిగుమతి కావలసిన మందుల విషయములో కొరత లేకుండా చేయుటకు వీలుపడలేదు. దేశములో తయారు చేసిన మందుచల్లే పరికరములు, మందులు, యితర దేశాల మందులతో పరీక్షించుటకుగాను ప్రయోగశాలలపై రైతులకు శిక్షణ ప్రదర్శనలు జరిపి నిరూపించ

[illegible]

సస్య రక్షణ కార్యక్రమాలకు 1972-73 సంవత్సరములో 15,827 లక్షల రూపాయలు కేటాయించబడ్డది. పెద్ద విస్తీర్ణములలో అధిక దిగుబడినిచ్చే వరి

రకములను సాగుచేయు రైతులకు యకరాకు రూ. 10 మించకుండా 100 శాతము సబ్సిడీ, మందులమీద యిచ్చుటకు ఏర్పాటు అయినది. కేంద్ర పథకములద్వారా సబ్సిడీ లేనిదెుడల వేరుశనగకు రాష్ట్ర ప్రభుత్వము సబ్సిడీ యిస్తుంది. రాష్ట్రములో సస్య రక్షణ పరికరముల మరమత్తులకు, రాష్ట్ర సస్యరక్షణ శిక్షణా కేంద్రము నడిపించుటకు, పెస్టు సర్విలెన్సు, సస్య రక్షణ మందులను పరీక్ష చేయుటకు తగిన అంత బడ్జెటు కేటాయించబడినది.

ప్రవృత్తి :—ఎక్కువ పొడవైన పింజగల సి: ఐలెండు, యం. సి. యు–5 మరియు కృష్ణ పత్తి వంగడములతో 1.05 లక్షల బేళ్ళ ప్రత్తిని ఉత్పత్తి చేయుటకు ఫారత ప్రభుత్వము ఒక ప్రత్యేక పథకము మంజూరు చేసినది.

కర్ణాటక జిల్లాలో వర్షాధారముతో లక్ష్మీ ప్రవృత్తి రకమును సాగుచేయు పథకములను కేంద్ర ప్రభుత్వము మంజూరు చేసినది. ఈ పథకము క్రింద 30,000 ఎకరములలో లక్ష్మీ ప్రవృత్తి సాగుచేసి 7,500 బేళ్ళ ప్రవృత్తి ఉత్పత్తి చేయబడినది.

ఆదిలాబాదు జిల్లాలో వర్షాధారముతో పండించే ప్రవృత్తికి 25,000 ఎకరాలలో ప్రవృత్తి రైతుకు రసాయనిక ఎరువులు వేసి సస్యరక్షణ పద్ధతులతో ఎకరా దిగుబడిని ఎక్కువచేయ పిలౌతుందని సిఫార్సు చేయబడినది. ఈ పథకము క్రింద రూ. 68,000 వ్యయము చేయబడినది.

హెచ్–4 అను పొడవు పింజగల ప్రవృత్తి ఎకరమునకు 15 క్వింటాళ్ళ ప్రవృత్తి దిగుబడిని వర్షాధారము క్రింద పండించ వీలవుతుంది. నీటి ఆధారముతోను, వర్షాధారముతోను, ఈ రకపు దిగుబడి చాల ఆకాజనకము ఉత్తేజకరముగా ఉండుట చేత 1972–73 సంవత్సరములో ఈ రకపు ప్రవృత్తిని వ్యాప్తి చేయుటకు ఉద్దేశింపబడినది. ఇంతేగాక నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద నీటివసతితో అత్యంత పొడవైన పింజగల యం. సి. యు–5 ప్రవృత్తి రకమును వ్యాప్తిచేయుటకు కేంద్ర ప్రభుత్వము రూ. 70 లక్షల ఖర్చుతో ఒక లక్ష ఎకరములలో సాగు చేయుటకు ఈ సంవత్సరము ఒక పథకము రూపొందించినది. రాష్ట్రములోని అన్ని జిల్లాల మాగాణి భూములలో కూడ కృష్ణా ప్రవృత్తిని 28.60 లక్షల రూపాయల ఖర్చుతో 1.50 లక్షల ఎకరాలలో పండించుటకు సంకల్పించ బడినది. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పొగాకు పండించే కొన్ని భూములు చౌడువలననూ, తదితర కారణాలవల్లను పొగాకు సాగునకు అనుకూలము కాక పోవుటచే ఆ భూములలో ప్రవృత్తి పండించుటకు పథకమున్నది.

పొగాకు :—దొర పొగాకు (వర్జీనియా) అభివృద్ధి చేయు పథకము క్రింద 1971–72 సంలో 28,000 ఎకరాలలో వ్యాప్తి చేయుటకు లక్ష్యము నిర్ణయించ బడినది. వ్యాప్తి 45,986 ఎకరాలవరకు చెందినది. 1972–73 సం.లో మొత్తము మీద 36,000 ఎకరాలకు వ్యాప్తి చేయుటకు ఉద్దేశింపబడింది. వాతావరణ పరిస్థితులు అనుగుణ్యంగా వుండి, మార్కెటు పొకర్యాలు వుంటే, ఈ పొగాకు ఉత్పత్తి ఇంకా ఎక్కువ వ్యాప్తి చెందుటకు అవకాశమున్నది. ఈ పథకము క్రింద ఎర్ర భూములలో వర్జీనియా పొగాకు పండించే రైతులకు,

—వారు కొనుగోలు, సస్య రక్షణ మందులు, చేతితో మందులు చిమ్మే స్ప్రేయర్లు కొనుటకు త్రవ్వుట మొదలయిన ఖర్చులను పట్టుబడు సహాయము చేయబడును.

చమురు గింజలు :— ఆంధ్ర ప్రదేశ్‌లో పండించే చమురు గింజల పంటలలో వేరుశనగ, ఆముదము, నువ్వులు ముఖ్యము ప్రాణాళిక పథకములు, కేంద్ర పథకములద్వారా వీటి అభివృద్ధి సాధించబడుచున్నది ఈ పథకములలో తగిన సాంద్ర వ్యవసాయ పద్ధతులతోను, అధిక దిగుబడి నిచ్చే రకములతోను, చమురు గింజలు వృద్ధి చేయబడుచున్నవి వేరుశనగ ను ఎక్కువ పండించుటకు ఒక ప్రత్యేక పథకము చూడ అమలులో వుంది పురాతనము నుండి పండించే చమురు గింజల పంటలే కాక ఇప్పుడు కొత్తగా ప్రొద్దుతిరుగుడు పువ్వు కూడా ఒక చమురు గింజల పంటగా 1968 సంవత్సరము నుండి ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యాప్తి చేయబడుచున్నది. ఇంతవరకు మనం పెంచుతూ వచ్చే ప్రొద్దుతిరుగుడు పువ్వులు కేవలం శృంగారము కొరకే అయితే రవ్వా నుండి తప్పించబడిన రకములు బాగా మానే శాతము కలిగి వ్యాప్తిలో నున్న చమురు పంటలను మరిపించగలవు ప్రొద్దుతిరుగుడు గింజలలో 47 శాతం పప్పు మానే వుంటుంది కొలెస్టాల్ భాగము తక్కువ. ఈ పైరుని పర్వాంధ్రములోను, నీటి పారుదలతోను సాగు చేయవచ్చును. 1968 సంవత్సరము మన రాష్ట్రంలో వర్షాలు పంట కాలంలో తగినంత లేకపోయినప్పటికి ఈ ప్రొద్దుతిరుగుడు పువ్వు, బాగానే పైరుచేసి దిగుబడి నిచ్చినది. కర్నూలు ఎల్లా నల్ల భూములలో మొక్క జొంగా దీనిని సాగు చేయవచ్చును అన్ని జిల్లాలలో దీనిని సాగు చేయవచ్చును చాల ప్రాంతములలో వర్షాలు ఆలస్యంగా వచ్చినప్పుడు, వేరుశనగ వేసిన పైరు బాగా రాదు, అట్టి సమయములలో మరో పంటగా ప్రొద్దుతిరుగుడు పువ్వు బాగా పంట నిస్తుంది

కాబట్టి ఈ ప్రొద్దుతిరుగుడు పువ్వును, కేంద్ర సహాయముతో 1971-72 సం॥ ఖరీఫ్ పంటకాలంలో 3,000 ఎకరాలలో వ్యాప్తి చేయుటకు ప్రయత్నించబడినది. ఈ సంవత్సరము ఖరీఫ్‌లో ఒకలక్ష ఎకరములలో సాగు చేయుటకు కార్యక్రమం రూపొందించబడినది. ఈ పథకము వలన 1972-73 సం.లో 69,000 టన్నుల అధిక దిగుబడి పొందించవచ్చునని అంచనా.

చెఱకు :—చెఱకు అభివృద్ధి పథకంలోని వివిధ రకాల మేలురకపు పద్ధతుల ద్వారా 1972-73 సం.లో ఎకరా దిగుబడి ఎక్కువ చేసి అదనంగా 4 16 లక్షల టన్నుల చెఱకు ఉత్పత్తి చేయుటకు అవకాశము ఉన్నది.

శ్రీకాకుళం జిల్లాలో చెఱకు పైరునకు ఎర్రకుళ్ళు తెగులు (రెడ్ రాట్) విస్తారంగా వస్తున్నది దీని నివారణకు రాష్ట్ర వ్యవసాయశాఖ తెగులులేని వెల్ల పేళ్ళు చెఱకు రకాలను టన్నుకు రూ. 80 చొప్పున 1971-72 లో సబ్సిడీ ఇవ్వాలని ఈ పథకాన్ని 72-73 సంవత్సరంలోకూడా అమలుచేయబడుతుంది

ఉలవలు, ఎనుములు :—ఉలవ గింజలు ఎగుమతి చేయు పథకము కడప జిల్లాలో

ప్రారంభించడమైనది. వేలు రూపాయల ఖర్చుతో ఎండిన మాగాణి పద్ధతులద్వారాను 5,000 ఎకరములకు వ్యాప్తి చేయుటకు వీలున్నది.

భూసార పరీక్ష :—వ్యవసాయ శాఖ కార్యక్రమాలలో భూసార పరీక్ష ఒక ముఖ్యమైన అంశము. వ్యవసాయోత్పత్తిని ఎప్పుడపేయాలంటే, రసాయనిక ఎరువులను, భూసార పరీక్షా ఫలితములను అనుసరించి ఉపయోగించవలెనని రైతులు గుర్తించారు. ప్రకాశం జిల్లాకు బాపట్లలోని ప్రాంతీయ లేబరేటరీ పని చేయుచున్నది. మిగతా అన్ని జిల్లా కేంద్రములలో మట్టి నమూనాలు పరీక్షచేయు లేబరేటరీలు స్థాపించబడినవి.

రాష్ట్రంలోని 22జిల్లా భూసార పరీక్షా లేబరేటరీలు మరియు సంచార భూసార పరీక్షా లేబరేటరీ కలిసి 1971–72 సంవత్సరంలో 1,15,529 మట్టి నమూనాలను పరీక్షించి వాటిఫలితాలను రైతులకు అందజేయబడినవి. సంచార వాహనములో భూసార పరీక్షలు 1971 సంవత్సరము నుండి మారుమూల గ్రామాలలో రైతులవద్దనే జరుపుటవలన దీనిపై రైతులకు మంచి నమ్మకము కుదిరినది.

ఈ సంచార పరీక్షా లేబరేటరీ 1971–72 సంవత్సరములో 7,400 మట్టి నమూనాలు పరీక్షచేసి, ఇతర జిల్లా లేబరేటరీలు పరీక్షచేసిన సంఖ్యతో మట్టి నమూనాలకంటె పైచెయ్యిగా వున్నది. మొత్తము భారత దేశములోనే మట్టి నమూనాల పరీక్షలలో ప్రథమ స్థానము పొందగలిగినది.

1972–73 సం.లో 11,61,000 మట్టినమూనాలను పరీక్షచేయుట లక్ష్యంగా నిర్ణయింపబడినది.

అనంతపురం జిల్లాలోని ఇండో–ఇజ్రాయిలీ మెట్ట వ్యవసాయపథకము :—అనావృష్టికి కరువులకు తరచు నిలయమైన అనంతపురం జిల్లాలోని మెట్ట వ్యవసాయ వృద్ధిని మెరుగుపరచుటకు ప్రభుత్వము తలపెట్టినది. ఇజ్రాయిల్ ప్రభుత్వ సహాయముతో 1970–71 లో మెట్ట వ్యవసాయ వృద్ధుల అభివృద్ధికి రాష్ట్ర వ్యవసాయశాఖ కృషి చేయుచున్నది. నలుగురు ఇజ్రాయిలీ నిపుణులు మరి నలుగురు రాష్ట్ర వ్యవసాయాధికారులతో కలిసి ఉపయోగమైన అనేక సాగు పద్ధతులు అమలు పరచినారు.

ఇబ్రహీంపట్నం మరియు అనంతపురంలో మెట్టసేద్యపు అభివృద్ధి పథకం :—దేశవ్యాప్తంగా మెట్ట వ్యవసాయమును అభివృద్ధిచేయుటకు భారత ప్రభుత్వము

ఒక సాంద్ర వ్యవసాయ పథకము ప్రారంభించింది. ఈ పథకము క్రింద రెండు కేంద్రములను అనగా హైదరాబాదు జిల్లాలోని ఇబ్రహీంపట్టణము, అనంతపురం జిల్లాలోని అనంతపురంలోను స్థాపించబడినవి. ఈ పథకము ద్వారా 4 సంవత్సరములలో ఎక్కువ విస్తీర్ణములో మెట్ట వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను తొలగించుటకు, సమగ్రమైన కృషి చేయుటకు కార్యక్రమము తయారుచేయబడినది. వీటిలో ముఖ్యంగా అభివృద్ధికర పద్ధతులు, విత్తులు (వ్వు), క్రొత్త పంటలను, పనిముట్లను ప్రవేశపెట్టుట, రసాయన ఎరువుల వాడకము, పశుగ్రాసము, పంటలకు రక్షణగా చెట్లను పెంచుట మొదలయిన రంగాలలో గట్టి ప్రయత్నములు చేయబడును. ఆయా పరిశోధన కేంద్రముల సమీప ప్రాంతంలో పరిశోధన ఫలితాలను ఉపయోగించి ఈ పథకము అమలుచేయబడును. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మెట్టపైర్లకు రసాయన ఎరువులు వేయుటలో మంచి నమ్మకము ఆ ప్రాంతం రైతులకు ఏర్పడింది. రసాయన ఎరువులు వేసిన పైర్లుగడచిన సంవత్సరంలో వచ్చిన వర్షాభావాన్ని ఎరువులు వేయని పైర్లకంటె బాగా ఎట్టుకొని నిలబడగలిగినవి, ఈ అనుభవము వలన మెట్టప్రాంతంలో వ్యవసాయోత్పత్తిని ఎక్కువ చేయగలమని నిర్ధారణ అయినది.

రైతు శిక్షణ కార్యక్రమము :—ప్రస్తుతము రాష్ట్రములో రాజేంద్రనగర్, గోవన్నపాలెం, శ్రీకాళహస్తి, నంద్యాల, శాపట్ల, సూర్యాపేట మరియు కరీంనగర్‌లో మొత్తము 7 కేంద్రాలలో రైతులకు శిక్షణ ఇవ్వబడుతున్నది. కరీంనగరులో 1971–72 సం.లో శిక్షణా కేంద్రము ఏర్పాటు అయినది. 1972–73 సం.లో రాష్ట్రములో మరి రెండు రైతు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడును. భవిష్యత్తులో ప్రతిజిల్లాకు ఒక శిక్షణా కేంద్రమును స్థాపించుటకు కార్యక్రమము వేయబడినది.

భూసార రక్షణ పథకము :—ఆంధ్రప్రదేశ్‌లో వర్షము తక్కువగా కురియు ప్రాంతములలోనూ, యితర ప్రాంతములందునూ, ఇంతవరకు అమలుపరచిన భూసార రక్షణ కార్యక్రమములవలన వ్యవసాయోత్పత్తి ఎక్కువయి రైతులు ఈ కార్యక్రమములమీద శ్రద్ధవహిస్తూ చూపుచున్నారు. ఈ పథకము క్రింద గట్లు, శాతితో బద్దలవరుపు గట్లు, చిన్న వాగులకు అడ్డకట్టలు (Gully control) మొదలగునవి, చేయబడుతున్నవి. ఇంతేగాక రాష్ట్రములో చిన్న నీటివనరులుగల కొన్ని ప్రాంతములలో భూసార రక్షణ నిర్మించి నీటివి జాగ్రత్తగా వాడుకొను పద్ధతులలో రైతులకు తోడ్పడుచున్నారు.

ఈ క్రిందివి పట్టికలో 1971-72 సం॥ లో భూసార రక్షణ పథకముద్వారా

చేసిన అంశములు, 1972-73 సం॥లో సాధించవలసిన విషయములు తెలియచేయ బడినది :

నెం.	విషయము	1971-72		1972-73	
		బడ్జు రూ. లక్షలలో	చేసినపని వేల హెక్టార్లలో	చేయవలసిన ఖర్చు రూ. లక్షలలో	చేయవలసిన/ సంకల్పించిన పని వేల హెక్టార్లలో
(i)	సాగుచేయు భూములలో భూసార రక్షణ				
	(ఎ) ప్లాన్	54.04	23.65	61 86	25.00
	(బి) నీటి ఎద్దడి నివారణకు	6 84	5.64	—	—
	(సి) నీటి ఎద్దడికి గురి యగు ప్రాంతముల కార్యక్రమము	28.02	24 56	58 56	29 85
	(డి) తెలంగాణా ప్రాంతీయ కమిటీ (ప్లాన్) ...	6.84	5.75	25.00	17.65
	(ఇ) క్రాష్ ప్రోగ్రాం....	5 25	3 56	—	—
	మొత్తము ...	105 49	68.16	145.44	72 00

ఆయకట్టు అభివృద్ధి :—అయకట్టు అభివృద్ధి పథకము క్రింద క్రొత్త ప్రాజెక్టులలో త్వరితగతిని అన్ని విధముల అభివృద్ధి చేయుటకు పథకములున్నవి. మేలురకము వరి విత్తనములు, ఇతర విత్తనములు రైతులకు అందజేయుటకు ప్రాజెక్టు పథకములో ఏ విత్తనపు క్షేత్రములు ప్రారంభించబడినవి. ఇంతేగాక ఆయకట్టులోని రైతుల ఉపయోగము కొరకు నాగార్జునసాగరు ప్రాజెక్టు క్రింద నున్న ఆమరావతిలోద్ద, గరికిపాడువద్ద ఒక్కొక్క ప్రదర్శన క్షేత్రము తుంగభద్ర ప్రాజెక్టు క్రిందనున్న యమ్మిగనూరువద్ద, కనెక్లోవద్ద మరి రెండు ప్రదర్శన క్షేత్రములు స్థాపించబడినవి. రాష్ట్రములో క్రొత్త పెద్ద ప్రాజెక్టులు, మధ్యరకం ప్రాజెక్టుల క్రింద 12.70 లక్షల ఎకరాల భూమి నీటిపారుదలతో అదనంగా సాగులోకి తేబడింది. ఇందులో 8.35 లక్షల ఎకరాలు మేరకు బాగా అభివృద్ధి చేయబడింది. మిగతా 3 25 లక్షల ఎకరాలలో 1972-73 సం. లో 9 లక్షల రూపాయలు ఖర్చుచేసి ఒక లక్ష ఎకరాలు అభివృద్ధి చేయుటకు పథకములు చేయ బడినవి. భూమరమ్మత్తులకు, అప్పుల క్రింద యిచ్చే మొత్తాలుగాక పై పెట్టిన డబ్బును విస్తరణ కార్యక్రమాలకు, ప్రదర్శనా క్షేత్రాలకు ఉపయోగించబడును.

పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగుపరచుట :—అంచనాలకమిటీ సిఫార్సు లనుసరించి క్షేత్రస్థాయిలో కార్యక్రమములను సమర్థవంతముగా బాగా అజ మాయిషీ చేయుటకు వ్యవసాయ శాఖను పునర్వ్యవస్థీకరణ చేయుటకు

ప్రతిపాదనలు చేయబడినవి. దీనిక్రింద రాష్ట్రమును 4 ప్రాంతములుగా విభజించి, ఒక్కొక్క ప్రాంతాన్ని ఒక జాయింటు డైరెక్టరుకు యివ్వబడుతుంది.

ఈ విధంగా చేయుటవలన జిల్లా కలెక్టరుకు, జిల్లాలోని వ్యవసాయ సివృంధికి అభివృద్ధి పథకాలను అమలుపరచుటలో సహాయపడుటకు అవకాశము ఎక్కువగా కలదు. వారి వారి ప్రాంతాలలో వ్యవసాయ కార్యక్రమములను అమలుపరచుట వారి ముఖ్య కర్తవ్యము కాగలదు. వ్యవసాయశాఖ డైరెక్టరు కార్యాలయ మందు మాత్రము విధాన విషయములు నిర్ణయింపబడును. ఈ విధంగా చేయుట వలన, రాష్ట్ర రాజధానినుండి బహుకొద్ది విషయములలో నిర్ణయము కొరకు వేచియుండవలసిన అవసరముండదు. ఇందువల్ల ఆలస్యము లేకుండా నిర్ణయాలు తీసుకొని అమలుపరచుటవలన అధికోత్పత్తిని సాధించుటకు ఎక్కువ వీలు కలుగుతుంది.

ప్రతికూల ఋతు పరిస్థితులు :— గత సంవత్సరం మన రాష్ట్రమునకు వచ్చిన వర్షాభావ పరిస్థితులు గౌరవనీయులైన సభ్యులకు తెలిసిన విషయమే.

నిజానికి గత సంవత్సరం సకాలంలో తొలకరి జల్లులు పడినందువలన ఖరీఫ్ పంటలను అదునలో విత్తడం జరిగింది. కాని జూన్ నెల ఆఖరునుండి ఆగస్టు నెల రెండవ పక్షమువరకు వర్షాలు లేనందువలన పంటలన్నీ దెబ్బతిన్నాయి. ఆగస్టు రెండవ పక్షములో కొద్దిగా వర్షాలు పడ్డాయి. కాని ఇవి పైరుకు ఏ విధంగానూ ఉపయోగపడలేదు. ఈ వర్షాలు పడేటప్పటికే పైర్లు బాగా ఎండిపోయినవి. బాష్పీభవనమువలన చెరువులలోనూ, బావులలోనూ కూడా నీరు తక్కువగుటో, అడుగంటడమో జరిగింది. ఇందువల్ల నీటిపారుదల క్రింద సాగయ్యే పైర్లు వేయుటకు వీలులేక పోవడంగానీ, తరువాత కురిసిన వర్షాలవల్ల కొద్ది విస్తీర్ణములో మాత్రము పైర్లు వేయడానికి వీలైంది. కాని ఈ పైర్లనుండి దిగుబడి బాగా తగ్గిపోయింది. ఖరీఫ్ పంటకాలంలో ఆంధ్ర ప్రాంతములో నీటిపారుదల వసతి క్రింద 1970-71 సంవత్సరంలో సాగుచేసే విస్తీర్ణములో 1971-72 సంలో 88 శాతము మాత్రమే సాగుచేయబడినది. అదేవిధంగా తెలంగాణా ప్రాంతములో 66 శాతము మాత్రమే సాగుచేయబడింది. వర్షాధారము క్రింద సాగుచేయబడిన పంటలలో 60 నుండి 70 శాతము వరకు పూర్తిగా ఎండిపోయినవి. మిగతా విస్తీర్ణములో కూడా వర్షాభావము వలన, క్రిమికీటకాదుల వలన పైర్లు దెబ్బ తిన్నాయి. సెప్టెంబరు, అక్టోబరు నెల్లలో కురిసిన వర్షాలవల్ల రబీ పంటలను ఎక్కువ విస్తీర్ణములో సకాలములో వేయుటకు వీలు కలిగింది. కాని ఈ వర్షాలు కురియకపోతే సీటివనరులలో తగినంత పీరులేక ఆశించినంతగా ఫలసాయం రాదు.

కనుక గత సంవత్సరం ఖరీఫ్, రబీ పంటకాలములో అనుకూల వాతావరణము లేకపోవడంచేత రాష్ట్రంలోని వ్యవసాయోత్పత్తి 1970-71 సం॥ కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.

జై హింద్!

AGRICULTURE DEMAND FOR 1972-73

BUDGET IN GENERAL

Speaker Sir,

The Budget Estimates of 1972-73 provided for a gross demand of Rs. 6,23,43,500 under Revenue Account of Agriculture, of which, Rs. 1,35,88,000 are under Plan and Rs 4 87,55,500 under non-plan.

During 1971-72, under the plan, a total provision of Rs. 1,46,72,000 was made which is inclusive of Rs. 13,55,000 meant for special Rayalaseema Development Schemes. As against this, the total expenditure incurred was Rs 1,19,79,300 which works out to a percentage of 81.65. The Head of Development-wise details of expenditure are as follows:

Sl. No.	Head of Development	Rs. in lakhs		
		Provision	Expenditure	Percentage
I.	Agricultural Production :			
	(i) Normal Plan Schemes	67.910	50.520	74.39
	(ii) Special Rayalaseema Development Schemes	13.550	9.0 0	69.13
		81.460	59.887	73.52
II.	Soil Conservation on Agricultural lands	50.260	56 040	96.05
III.	Ayacut Development	9.000	5 863	65.20
	Grand Total of State Plan Schemes	146.720	119.795	81.65

Some important new Schemes were implemented under the Special Rayalaseema Development Plan which have had its relevance to the specific problems of the Rayalaseema districts including Prakasam district. To name a few., supply of Mist Blowers on subsidy for customs spraying in Cuddapah district, distribution of sprinklers on subsidy in Kurnool and Chittoor districts, and revitalisation of existing open wells by drilling on subsidy in Prakasam district are some of the important schemes that have been of direct benefit to farmers.

The main strategy of agricultural programmes for the year 72-73 is to increase the per acre productivity of irrigated and dry-crops by replacing the local varieties with the high yielding varieties and by improving the managerial capacity of farmers through adoption of improved package of practices for different crops. Another stategy adopted to increase agricultural production in a unit area is to popularise multiple cropping which, besides improving agricultural productivity would also add to the economic stability of the farmers.

HIGH YIELDING VARIETIES PROGRAMME:

High Yielding Varieties have estaolished themselves well in our cropping programmes. It is proposed to cover 39.03 lakh acres during 1972-73 under the High Yielding Varieties of Rice, Wheat, Maize, Bajra and Jowar, as against the previous years coverage of 16.06 lakhs acres in 1970-71 and 20.84 lakh acres in 1971-72.

Sl. No.	Crop	Actual achievement in 1970-71	Achievement in 1971-72 (tentative figures)	Target for 1972-73
			(in lakh acres)	
(i)	Rice	13.40	17.43	29.65
(ii)	Wheat	0.37	0.63	1.73
(iii)	Hybrid Jowar	0.70	0.92	3.21
(iv)	Hybrid Bajra	0.78	1.01	3.21
(v)	Hybrid Maize	0.81	0.82	1.23
	Total	16.06	20.84	39.03

To achieve the above targets, a crash programme has been launched throughout the State in Kharif 1972, which will be a forerunner for similar programmes in the ensuing Rabi and other seasons to follow.

To make this programme successful it is essential to supply quality seed duly supported by suitable demonstrations to convince the farmers about the high yield potential of these varieties and to popularise them. 3000 metric tonnes of high yielding varieties are produced by the Department for distribution during the kharif season 1972. The seed is already under distribution.

For producing the quality seeds, the department is maintaining 38 State Seed Farms, which are in various stages of development which has been taken up in a planned manner.

The two seed testing laboratories located at Rajendranagar and Tadepalligudem are meeting the needs of seed testing in the State. The laboratory at Tadepalligudem started in April, 1972, needs further strengthening by way of latest equipment etc., for which necessary provision has been made in the budget.

Further, the three seed processing units established recently at Mahadevamangalam in Chittoor district, Jangamaheswarapuram in Guntur district and Malthumeda in Nizamabad district also require further development. Provision to run these units is also made in the budget.

For achieving necessary impact of the High Yielding Varieties on the farmers it is programmed to lay out a number of demonstrations on an area basis with high yielding and to introduce suitable change

in the cropping patterns. One of the tools adopted in this direction is the new Minikit Programme' drawn up by the State Department of Agriculture in close co-ordination with the All India Co-ordinated Rice Improvement Project, Rajendranagar in almost all the districts of the State. wherein small quantities of some of the few released and pre-release varieties with high potential are made available to a large number of farmers in small packets of 2 kgs free of cost along with a subsidy of Rs 5 for purchase of pest cides. The new varieties which find natural favour with the farmers on the basis of their performance under field conditions would find natural spread to other farmers. About 10,000 minikits are under distribution in the State during this kharif. The new rice varieties IET 1991 and 1039 under such distribution have found great favour with the ryots already.

Multiple Cropping

For optimum use of land and water resources with intensive cropping patterns, three centrally sponsored pilot projects on multiple cropping are in operation in West Godavari, Kurnool and Krimnagar districts since last year. New cropping practices introduced in these areas have already created an impact. The results of these pilot projects will be of wide applicability to surrounding areas also. The scheme will be continued during 1972-73 with an outlay of Rs. 2.810 lakhs to cover about 20.000 acres.

Fertilisers

Fertilizers are essential for increasing agricultural production. As a result of the intensive efforts of the department during the past few years the farmers of Andhra Pradesh have become highly fertilizer minded.

During 1971-72 fertilizers were distributed to the extent of 9.78 lakh tonnes in terms of Ammonium Sulphate, 4.45 lakh tonnes of Super Phosphate and 0.45 lakh tonnes in terms of Muriate of Potash.

In view of the special drive for the high yielding varieties crash programme during 1972-73 it is Proposed to achieve a break-through in rice production for which the fertilizer distribution programme is proposed to be taken up on a much larger scale amounting to 12.50 lakh tonnes of Potassic fertilizers in terms of Muriate of Potash during 1972-73. There are certain inherent gaps in the requirements of Fertilizers and the supply position including the distribuion pattern for which Government is striving hard to stream line the arrangements and it is hoped that very soon we will achieve satisfactory results. At present, due to break in import programme, there is a shortage of straight fertilizers.

Plant Protection

The introduction of high yielding varieties in a big way also necessitates much larger attention on plant protection. Intensive Crop production Plans involve sustained efforts to maintain healthy crop population to maximise the yield potential of the high yielding varieties. During kharif 1971-72 prompt action was taken to control

Hispa on paddy in East Godavari district and Blat in Nizamabad district and a constant vigil was kept to prevent their spread to other areas. An amount of Rs. 4·983 lakhs was spent towards subsidy to farmers for purchase of pesticides. Besides this, a sum of Rs. 4 80 lakhs under Kayalaseema Development Funds was granted as subsidy for the cont cl of mildew on coriander in Anantapur district, Leaf-Webber and Red-Hairy Caterpillar on Groundnut and for prophylactic spraying of mango and citrus orchards in Chittoor and Cuddapah districts. In order to encourage contract sprayings as a part time avocation for farmers and unemployed agricultural graduates, it is proposed to provide 50% subsidy for purchase of mist blowers for those who would undertake contract spraying. An amount of Rs. 2.8 0 lakhs was actually utilised for this. Departmental stock of plant protection equipment was also made available to the farmers to undertake timely plant protection measures. The Department also maintained a buffer stock worth Rs. 80.00 lakhs of pesticides and chemicals to supplement the private trade and as such no difficulty was experienced by the farmers in getting pesticides except those which come under Foreign Import Regulations. In order to convince the farmers that indigenous chemicals are equally effective in combating pests and diseases, regular training programmes and large scale demonstrations were held quite successfully with locally manufactured equipment and chemicals.

During 1972 73 an amount of Rs. 15.027 lakhs is provided for plant protection schemes. To encourage farmers to go in for High yielding varieties it is proposed to provide subsidy of 100% on pesticides (limited to Rs. 10 per acre) where high yielding variety paddy crop is grown in large compact areas. Other schemes include subsidy on control of groundnut pets in districts where Central subsidy on control of groundnut pests in districts where Central subsidy is not available Adequate funds are also provided for the purchase and maintenance of plant protection equipment and for running the State Institute of Plant Protection and Pest Surveillance and Pesticides Testing Laboratory, Rajendranagar.

Cotton

For development of extra long and long staple cotton, Government of India have sanctioned special schemes for production of 1.05 lakh bales of cotton with varieties like Sea-Island, M. C· U.-5 and Krishna.

A scheme for development of rainfed cotton has also been sanctioned by Government of India for operation in Kurnool district under which an area of 30,000 acres has already been brought under Laxmi Cotton which gave an additional production of about 7500 bales of cotton. For increasing per acre yield of cotton in Adilabad district, ground application of fertilizers and adoption of plant protection measures have been recommended under the Intensive cultivation of rainfed cotton scheme over an area of 35,000 acres. An amount of Rs. 6 3,000 was spend under the scheme.

H4, a long staple cotton, has given creditable performance with an gverage of 15 quintals of yield per acre under rainfed conditions. It has a much higher potential, if irrigated. It is therefore, proposed

to popularise this variety both under rainfed and irrigated conditions, during 1972-73. There is also a centrally sponsored scheme for the development of extra long staple M. C. U 5 cotton variety in Nagarjunasagar Project area over 1 lakh acres for which a provision of Rs. 0.60 lakhs is shown in the current year's budget of Krishna cotton in rice follows to receive attention and it is proposed to cover an area of 1 50 lakh acres at an estimated cost of Rs 8.60 lakhs in all the districts of the State. It is also proposed to divert some areas from tobacco to cotton in Guntur and Prakasam districts, where tobacco is not recommended due to salinity of soil or other reasons.

TOBACCO :

Under the scheme for development of Flue—cured Virginia tobacco in light red soils of Andhra Pradesh an area of 45,986 acres was covered during 1971-72 as against the target of 28,000 acres. During 1972-73 it is programmed to cover a cumulative area of 36,000 acres. This target may be exceeded subject to favourable seasonal conditions and good marketing facilities. Under this scheme, incentives are provided to the farmers for the purchase of seedlings, pesticides, hand operated sprayers, digging of wells and construction of barns so as to encourage the farmers to take up the cultivation of tobacco in light soil areas.

OILSEEDS :

Among the various oilseed crops grown in Andhra Pradesh Groundnut, Castor and Seasamum are more important. For the development of these crops a number of schemes, both plan and centrally sponsored, are under implementation. These schemes envisage covering larger areas with improved and high yielding varieties with suitable package of practices. A crash programme for increasing production of groundnut is also under implementation.

Apart from these traditional oilseed crops, a new oilseed crop *viz.*, Sunflower has been introduced in Andhra Pradesh last year. The local sunflower is merely an ornamental plant. The new varieties are introduced from Russia to outbeat the traditional oilseed crops for oil production Sunflower, with 47% oil content, has a low cholesterol content and can be successfully grown both under rainfed and irrigated conditions The crop has proved its good potential in areas of scanty rainfall as it has done well in many areas of the State inspite of drought last year. Further, it can cover large areas in black soils where alternate crops are not available as for example in Kurnool District. In many areas where groundnut cannot be sown in time due to late rains, sunflower suits admirably as an alternate crop.

In order, therefore, to popularise sunflower a centrally sponsored scheme has been taken up in Kharif 1971-72 covering an area of 3000 acres. It is now programmed to cover 1 lakh acres during 1972-73.

These schemes are estimated to give an additional production of about 68,000 tonnes during 1972-73.

SUGARCANE :

Under the Sugarcane Development Scheme it is envisaged to create an additional production potential of 4.16 lakh tonnes of Sugarcane during 1972–73 which is proposed to be achieved mainly by increasing the acre yield productivity of the crop, through various development schemes.

Red-rot disease on sugarcane is prevalent in Srikakulam district. To eradicate the disease, during the year 1971-72, the State Department of Agriculture subsidised transport of disease free seed at the rate of Rs. 30 per tonne. During 1972-73 season also it is programmed to continue the scheme.

BANANA EXPORTS :

A scheme for export of banana has been launched in Cuddapah district and this will cover ultimately 5000 acres, by demonstrating improved cultural and marketing techniques.

SOIL TESTING :

Soil testing has become one of the important activities of the Department. Along with fertilizer consciousness the farmers are increasingly becoming aware of the need for soil testing to rationalise application of fertilizer for maximum results and to ensure their efficient use. It has now been possible to establish a soil testing laboratory in each of the districts, except Prakasam district which is now being served by the Regional laboratory at Bapatla.

During the year 1971–72 a total number of 1,25,529 soil samples have been analysed by the 22 District Soil Testing Laboratories and One Mobile Soil Testing laboratory The Mobile Soil Testing Laboratory provided by Central assistance in 1971 has proved very popular among farmer who are enthusiastic to see the tests conducted in their presence in remote villages.

It has analysed 7,400 samples during 71–72 which exceeds the averages of district laboratories and has recorded the highest performance in India. The mobile van tours the district to supplement the work of the district laboratories.

During the year 1972–73 it is targeted to analyse 1,61,000 samples.

INDO-FRENCH DRY FARMING PROJECT IN ANANTHAPUR DISTRICT :

Ananthapur being a chronically drought affected area has attracted much attention to improve its farming conditions. A Dry farming project in collaboration with the French Government is in operation in this district since 1970–71 to improve dry farming practices. Four French Experts are working with their counterparts in the Agricultural Department at Ananthapur. Many useful new implements and new cropping practices have been introduced in that area.

Integrated Dry Land Development Project (Ibrahimpatnam and Anantapur) :—To improve dry land farming in the country the Government of India have sponsored a country-wide Integrated Dry Land Project under which two centres are allotted for Andhra Pradesh one in Ibrahimpatnam Taluq of Hyderabad District and the other in

Anantapur Taluq of Anantapur District. This Project envisages a composite area approach to cover good areas in each centre over a period of 4 years to tackle all the dry land problems in an integrated manner including development of land through improved practices, sinking of wells introduction of new crops and implements, use of fertilizers, development of cattle fodder and farm forestry. It is located in proximity of research stations and the programme is closely linked to the research findings of that research centre. The results of first year have already aroused awarness of the new technique among the farmers particularly in the use of fertilizers in dry areas, which was to them a strange thing till now In fact the fertilized crops have withstood last year's drought much better than unfertilized crops This has opened up new vistas of increasing Agricultural production in dry areas.

Farmer's Training and Education Programme:—At present 7 Farmer's Training Centres are functioning at Rajendranagar, Gopannapallem Srikalahasti, Nandyal, Bapatla, Suryapet and Karimnagar. The farmers' Training Centre at Karimnagar was newly established during 1971-72. It is programmed to have 2 more Farmers' Training Centres establishd in 1972-73. It is part of a long-range phased programme to have one such centre for each district.

Soil Conservation Programme:—Soil and water conservation programmes in Andhra Pradesh both in low rainfall areas and also other tracts are gaining popularity as they have proved useful in increasing crop production, in the areas of implementation. Under the programme, Soil Conservation works like bunding, stone-terracing and gully control work, etc., are being taken up. Besides this, the staff also help farmers in water use management programmes under minor irrigation sources in the selected catchments.

The following table shows the progress made under the scheme during 1971-72 and the programme for 1972-73.

S. No.	Item	1971-72		1972-73	
		Expenditure (Rs. in lakhs)	Physical achievement ('000 hectares)	Provision (Rs. in lakhs)	Physical target ('000 hectares.
1.	Soil Conservation on Agricultural lands:—				
	(a) Plan	54.04	28.65	61.88	25.00
	(b) Drought relief	6.34	5.64	..	..
	(c) Drought-Prone area Programme.	33.02	24.56	58.56	29.35
	(d) Talangana Regional Committee (Plan)	6.84	5.75	25.00	17.65
	(e) Crash Programme	5.25	3.56	..	..
	Total	105.49	68.16	145.44	72.00

Ayacut Development:—The programmes under the Ayacut Development Schemes include various activities connected with rapid development of ayacut in the newly commanded project areas. 5 Seed Farms have been organised in the project areas to supply the seed requirements of improved varieties of paddy and other crops. In addition, there are 4 project demonstration Centres for the benefit of the Ayacutdars at Garikapadu and Amaravathi under Nagarjunasagar project, Yemmiganur in Thungabhadra Project and at Kanekal under the Tungabhadra Project High Level Canal. Under the different major and medium new projects in the State an area of 12.10 lakhs acres is newly irrigated. Out of this an area of 8.85 lakh acres has been developed so far. It is proposed to develop 1.00 lakh acres in 1972–73 out of the balance of 3.25 lakh acres yet to be developed. for which, a provision of Rs. 9.00 lakhs has been made in the budjet for extension work and demonstration farms which excludes land development charges, and loans advanced for land development.

Streamlining the Administration:—Proposals are afoot to reorganise administration at the field level to ensure effective and close supervision over the developmental programmes based on the recommendations of the Estimates Committee. According to this, itis proposed to streamline the departmental organisation by having four Zonal Offices in the various regions of the state headed by the Senior Officer of the rank of a Joint Director of Agriculture for each zone.

By creating these zonal offices with smaller jurisdictions incharge of Joint Directors of Agriclture, it is hoped that they will be able to guide the field staff and the District Collectors better in the implementation of various departmental programmes. Further, each Joint Director of Agriculture will be fully responsible for the actual implementation and execution of all the Agricultural Developmental programmes in his zone while the Directorate will retain its responsibility for making policy decisions and to advice the Zonal Offices in the implementation of the various programmes. This will avoid the pit-falls of remote control from the Directorate and give more freedom for zonal offices to act in discharge of their overall responsibility for attaining the different targets and is expected that this revised pattern will be helpful in improving the overall efficiency and at the same time produce immed ate results in achieving the much desired break-through in Agricultural production in the State.

ADVERSE SEASONAL CONDITIONS IN 1971–72.

Honourable Members are aware of the adverse seasonal conditions that prevailed in the State during the year 1971–72.

In fact. the agricultural year 1971–72 started with some good rains in April-May 1971 facilitating early sowings of crops in the State. Subsequently, however. the entire State experienced a continuous dry spell from the middle of June, 1971 to the second fortnight of August, 1971 due to which there was wide-spread failure of crops. Though there were some rains in the later part of August and the following months, these were not, however, helpful to improve the crop conditions as by that time the crops had already withered away.

On account of the widespread failure of rains irrigation sources outside the canal systems were badly affected Irrigation tanks throughout the State were either completely dry or received only

meagre supplies. Cultivation of irrigated crops could not either be commenced or commenced only over a fraction of the normal extent, taking advantage of the later rains but the yields from these areas were below normal. The total area brought under wet cultivation during Kharif season region-wise, was 88% for Andhra and 55% for Telangana over the previous year. 60% to 70% of the area sown under dry crops withered away and in the remaining areas also. The crops suffered much damage due to drought and pest attack.

The rains received in the months of September-October, however, helped early sowings of Rabi dry crops on an extensive scale in which there was no shortfall in area. But, due to the subsequent failure of rains in November-December, the crucial months for the normal crop growth, and due to inadequate water supplies in irrigation sources, the Rabi crops did not fare well.

Due to the adverse seasonal conditions during both the Kharif and Rabi seasons in 1971-72, it is expected that the production in the State would be less as compared to the previous year.

JAI HIND

1972-73 సంవత్సరానికి పశు సంవర్ధకశాఖ పద్దును గురించి వివరణ :—

ఆంధ్రప్రదేశ్, స్థానిక రైతాంగము యొక్క సహాయ సహకారములతో భారత దేశములో పశుగణాభివృద్ధిలో ఒక విశిష్ట స్థానము సంపాదించుకొని ఆ ప్రభ్యాతిని నిలబెట్టుకొని ముందుకు పోవలెనను ఆశయముతో పురోగమించు చున్నది. వ్యవసాయమే ముఖ్య వృత్తిగాకల రాష్ట్రమగుటచే పశుగణముల ప్రాధాన్యత తగ్గియుండలేదు. పశుగణములు ప్రజల ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో ప్రధాన స్థానము ఆక్రమించుకొన్నవి. దేశము మొత్తముమీద పశుగణముల సంఖ్యనుబట్టి మనరాష్ట్రము తెల్లజాతి పశువులలో ఏడవ స్థానము, నల్లజాతి పశువులకు రెండవ స్థానము ఆక్రమించుకొన్నట్లు తెలియనది. రాజస్థాన్ రాష్ట్రమునుతర్వాత గొర్రెల సంఖ్యలో మనదే ద్వితీయ స్థానము. కోళ్ళలో దేశము మొత్తముమీద మనదే అగ్రస్థానము. మన రాష్ట్రపు పశు సంఖ్యల విలువ 700 కోట్లు కాగా, పాడి పరిశ్రమ ఇతర పశుగణములు, కోళ్ళ పరిశ్రమ విలువ రూ. 3885 కోట్లు.

పశు సంవర్ధకశాఖ కార్యక్రమాలన్నియు, ఆధికోత్పత్తికి అనువుగా, రైతాంగముయొక్క ఆర్థిక స్థోమత పెంచేవిగాను, ముఖ్యముగా సన్నకారు రైతులు రైతుకూలీలు పురోభివృద్ధికి దోహదపరిచే విధముగా నడుపబడు తున్నాయి. ఈ పథకముల ద్వారా "శ్వేత విప్లవము" సాధించగలమను ధైర్యము, ధ్యోతకమగుచున్నది.

పశుగణాభివృద్ధి పథకములు :— విజయవాడ, హైదరాబాద్, సాంధ్ర పశుగణాభివృద్ధి పథకములు పాడి పరిశ్రమద్వారా స్థానిక రైతాంగము యొక్క ఆర్థిక స్థోమత పెంచే స్థాయిలో పని చేయుచున్నవి. విదేశీ ఆబోతులతో "క్రాస్ బ్రీడింగ్" (Cross Breeding) మరికొంత ముందు పురోగమించింది. "హోల్ స్టీన్ ఫ్రేజియన్" జాతి విజయవాడలోను, "జెర్సీ" జాతి హైదరాబాదు ప్రాంతములోను వినియోగింపబడుచున్న విషయము అందరకు తెలిసినదే! మేలిరకపు సంకరజాతి దూడలసంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. 1971, మార్చి 31 వ తేదీవరకు 15,821 దూడలు పుట్టినవి. "ఫ్రెజన్ స్విస్ జాతి" మూర్రుగోదావరి జిల్లాలో రైతుల ప్రోత్సాహమును అందుకొంది. "గరస్సీ" జాతి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ప్రవేశపెట్టబడినది. ఆ జాతి అనువుగా లేనట్లు వింటున్నాము. ఆ స్థానములో "జెర్సీ" జాతిని ప్రవేశపెట్టవలెనను విషయము ఆలోచనలో నున్నది. 1971-72 సంవత్సరములో రూ. 87,000 ఖర్చుతో రాష్ట్రములోని "సెనన్ బ్యాంకు" లన్నింటిలో వయస్సు మించిన ఆబోతులకు మారుగా సాంప్రదాయముగల వయస్సులోనున్న మేలిజాతి ఆబోతులు ప్రవేశ పెట్టబడినవి.

విజయవాడ సాంధ్రపశుగణాభివృద్ధి ప్రాంతములో 1971-72 సంవరంలో, గత సంవత్సరములోకన్నా, 27 శాతము గేదె దూడలు ఎక్కువగా పుట్టినవి. ముందు ఉదహరించినరీతిని 9 శాతము సంకరజాతి దూడలు ఎక్కువగా పుట్టినవి. వీటి ఉత్పలవలన మొత్తము 5 శాతము పాల ఉత్పత్తి అధికమైనది. కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమము అభివృద్ధికి దోహదమగునట్లు 1970-71 కన్న 1971-72 లో 32 శాతము అధికముగా తరుణ వయస్సుకు వచ్చిన మగదూడలకు విత్తులు కొక్కి చేయబడినవి (Castration). హైదరాబాదు సాంధ్ర పశుగణాభివృద్ధి

పథక ప్రాంతములో పైనుదహరించిన రీతిని సంకర జాతిదూడలు 10 శాతము, గేదె దూడలు 5 శాతము, 1971–72 లో, 1970–71 కన్న ఎక్కువగా పుట్టినవి. ఈ ఈతలద్వారా సుమారు 5 శాతము 1970–71 కన్న, 1971–72లో పాలఉత్పత్తి అధికమైనది. 1971–72 లో తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు కేటాయించిన నొమ్ములో వరంగల్ ప్రాంతములో ఒక సాంద్ర పశుగణాభివృద్ధి పథకము అమలులోనికి తీసుకొని రాబడినది. దీని ఏర్పాటుకు అంతకుముందే పనిచేయుచున్న ఘనపూర్, బచ్చన పేట, నరసంపేట, కరీంనగర్ కీలక గ్రామ కేంద్రములు సాంద్ర పశుగణాభివృద్ధి పథకములో విలీనము చేయబడినవి. 1971–72 సంవత్సరములో కర్నూలుజిల్లా కోయిలకుంట్లలో స్థాపించిన కీలక గ్రామ కేంద్రముతోపాటు, ప్రస్తుతము రాష్ట్రములో 41 కీలక గ్రామకేంద్రములు పనిచేయుచున్నవి. యివి చాలవని తెలుపు, ఆర్థిక పరిస్థితులు బాగా లేవు.

రాష్ట్రములోని ప్రభుత్వ పశుక్షేత్రములన్నియు, (State Livestock Farms) సాంప్రదాయముగల మేలిజాతి ఆబోతులు, ఎన్నుల ఉత్పత్తికై పని చేయుచున్నవి. ఆధునిక శాస్త్రీయ, విజ్ఞాన పద్ధతులకు అనుగుణంగా, దూడలలోని సాంప్రదాయపు చార పరీక్షించి నిర్ణయించే (Progeny Testing) పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వబడి, ఆ పథకములు ప్రవేశపెట్టబడుచున్నవి. ముఖ్యంగా సాంప్రదాయపు పాలచార పరీక్షించి నిర్ణయించే పథకమును 1971–72 లో కేంద్ర ప్రభుత్వముచారు 14 లక్షలతో 8 సంవత్సరముల పథకముగా మంజూరు చేసి యున్నారు. ప్రస్తుత సంవత్సరములో కర్నూలుజిల్లా బనవాసి క్షేత్రములో అమలుపరచబడుచున్నది. ఇందుమూలముగా గేదె జాతి అభివృద్ధి శాస్త్రీయ పద్ధతులలో నడపబడడమేకాక, అధిక సాంప్రదాయముకల మేలిజాతి దున్నల ద్వారా పాల ఉత్పత్తి ఏకేటా అధికమగును. ఇటువంటి పథకము మన రాష్ట్రములో అమలుపరచుట మిక్కిలి ముదావహము. ప్రభుత్వ పశుక్షేత్రముల ద్వారా 1971–72 లో 202 ఆబోతులు (దున్నలు) రాష్ట్రములోని వివిధ పథకములకు సరఫరా చేయుటయేగాక, 8,91,627 కేజీల పాలు, 11,228,198 మెట్రిక్ టన్నుల పశుగ్రాసము ఉత్పత్తి చేయబడినది.

నెల్లూరు జిల్లా, చింతలదేవిలోని పశుక్షేత్రము, అంబలోనున్న ఒంగోలు జాతి పశువులన్నింటితో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయమువారికి 1971–72 లో అఖిలభారత పశు అభివృద్ధి సమాఖ్య పశు అభివృద్ధి పథకము (All India Coordinated Cattle Development Project) క్రింద ఇచ్చివేయ బడినది. దేశవాళీ పరిస్థితులకు అనువుగా అధికముగా పాలు ఇవ్వగల ఒక సంకరజాతి పశువును వాడుకలోనికి తీసుకొని వచ్చుటకు ఈ పథకము సిద్ధోంచ బడినది.

ఒక ముఖ్య విషయమేమన 1971–72 లో కేంద్ర ప్రభుత్వమువారిద్వారా ఆస్ట్రేలియన్ ప్రభుత్వమువారు "తక్కువ కలవారికి" (For those who have less) అను పథకము క్రింద 18 హాల్‌స్టీన్ ఫ్రీజియన్ జాతి, 11 జెర్సీజాతి పశువులు ఇవ్వబడినవి. "హాల్‌స్టీన్ జాతి" పశువులు విశాఖపట్నం పాడి క్షేత్రములోను, "జెర్సీజాతి" వరంగల్ వద్దనున్న పశుపాడి క్షేత్రములోను పుంచబడినవి. ఆయా పశు క్షేత్రములలో పై నుదహరించిన జాతుల అభివృద్ధికి చర్యలు తీసుకొనబడు

చున్నవి. ఇటీయమునుగాక "బ్రౌన్ స్విస్" జాతి ఆబోతులు, అవులు, పెయ్యలు కేరళ రాష్ట్రములోని "మున్నార్" వద్దనున్న "ఇండో-స్విస్" ప్రాజెక్టు వద్దనుండి కొని, ఆబోతులు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం సెమన్ బ్యాంకులోను, అవులు పెయ్యలు కాకినాడ పాడిపశు క్షేత్రములోను వుంచబడినవి. ఈ జాతి తూర్పుగోదావరి జిల్లా వాసుల ఆమోదము పొందుటవల్ల ఆ జాతిని అభివృద్ధి చేసి ఉత్తరోత్తర "కాస్ట్ బ్రీడింగ్" విస్తృతపరచుటకు ఆవసరమయ్యే ఆబోతుల సరఫరాకుగాను ఈ జాతి నిఖార్సుగా వుండేటట్లు అభివృద్ధిచై చర్యలు తీసుకొన బడుచున్నవి.

క్రిందటి సంవత్సరము మన రాష్ట్రమును "పాలవెల్లువ" (Operation Flood) పథకము క్రింద చేర్చుకొన్నట్లు చెప్పిన విషయము గౌరవసభ్యులకు గుర్తువుండే వుంటుంది. అనతికాలములో, అనగా 1972 సెప్టెంబరులోగా ఈ పథకము అమలు అయ్యే సూచనలు కానవచ్చుచున్నవి. ప్రస్తుతము విజయవాడలో సాంద్ర పశుగణాభివృద్ధి పథకము క్రిందనున్న ప్రాంతము "పాలవెల్లువ" ప్రాంతముగా పరిగణింపబడి, అక్కడనున్న సాంద్ర పశుగణాభివృద్ధి పథకము "పాలవెల్లువ" ప్రాంతముతో కలిసిపోయేలాగున కృష్ణా జిల్లా మిగులు ప్రాంతములు గుంటూరు ఉభయ గోదావరి జిల్లాలు చివరకు "పాలవెల్లువ" పథకముకు అనువుగా వుండేలాగున మార్పు చేయబడును. ఈ పథకము క్రింద 1974 జూన్ లోగా ఒక కోటి రూపాయలు ఖర్చు అగునట్లు అఖిలభారత పాడి పరిశ్రమ సంఘము (Indian Dairy Corporation చే అంచనా వేయబడినది. ఈ సొమ్ము 80 శాతము గ్రాంటుగాను, 70 శాతము అప్పుగాను అఖిలభారత పాడి పరిశ్రమ సంఘమువారిచే ఇవ్వబడును ఈ సొమ్ముగాక, విదేశీజాతి ఆబోతుల పశుక్షేత్రము ఏర్పరుచుటకుగాను, 40 లక్షల రూపాయలు గ్రాంటుగా ఇవ్వబడుచున్నది. ఈ సొమ్ముతో విశాఖపట్నం పాడిక్షేత్రములో విదేశీ జాతుల పశుక్షేత్రముతోపాటు, ఒక "ఫ్రోజెన్ సెమన్ బ్యాంకు" (Frozen Semen Bank) ఏర్పరుచుటకు ఆలోచింపబడుచున్నది.

పశువుల దాణా సరఫరా :—1971-72లో కూడా ప్రపంచ ఆహార వ్యవస్థ దాణా గింజలు సరఫరా చేసినది. వారితో ఒప్పందము 1972 ఆగస్టుతో ముగియుటతో పారితోషికపు దాణా గింజల సరఫరా నిలిపివేయబడుతుంది. అందుచేత స్థానిక రైతాంగమే మన రాష్ట్రములోనున్న 3 మిశ్రమ దాణా కర్మాగారములకు సరిపోవునన్ని దాణా గింజలు ఉత్పత్తి చేయుటకు తగిన ప్రోత్సాహపుచర్యలు గైకొనబడుచున్నవి. విటమిలు, లవణములతో మిళితమైయున్న మిశ్రమ దాణా సరఫరాకు పాడి పరిశ్రమదారులచే కోరబడుచున్నది. వరంగల్‌లో క్రొత్తగా ఏర్పరచబడిన పాంద్ర పశుగణాభివృద్ధి పథక ప్రాంతములోని పాడిపరిశ్రమదారుల అవసరములు తీర్చుటకొరకు తెలంగాణా ప్రాంతీయ సంఘమువారు యిచ్చిన సొమ్ముతో కరీంనగర్‌లో ఒక మిశ్రమ దాణా ఫ్యాక్టరీ రూపొందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరము ఆఖరికి కరీంనగర్ ఫ్యాక్టరీ పనిచేయ ప్రారంభించును.

ప్రాజెక్టు 129 మరియు 348

(బుద్ధవరము, గుడ్లవల్లేరు, భువనగిరి మిశ్రమ దాణా కర్మాగారములు)

1.	మార్చి 31, 1972 వరకు విదేశముల నుండి దిగుమతి చేసుకున్న దాణా గింజలు	....	12,479.454 మె॥ టన్నులు
2.	దాణా గింజల ఖరీదు	....	రూ. 48,68,942.90
3.	మార్చి 31, 1972 వరకు రాష్ట్రములోని మిశ్రమ దాణా కర్మాగారములు వినియోగపర్చిన దాణా గింజలు	....	10,240.880 మె॥ టన్నులు
4.	మార్చి 31, 1972 వరకు అమ్మిన మిశ్రమ దాణా	....	32,183.076 మె॥ టన్నులు
5.	మార్చి 31, 1972 వరకు మిశ్రమ దాణా అమ్మకంతో ఉత్పన్నమయిన సాముదాయక నిధి	....	రూ. 21.31 లక్షలు
6.	మార్చి 31, 1972 వరకు సాముదాయక నిధినుండి ఖర్చు కాబడిన సొమ్ము	....	రూ. 7.88 లక్షలు
7.	లబ్ధిపొందిన పశు ఖామందులు		19,250

ఉత్పన్నమయిన సాముదాయక నిధులతో మిశ్రమ దాణా ఫ్యాక్టరీలు మరింత ద్విగుణీకృతముగా పనిచేసి రైతాంగానికి ఉపయోగపడవలెనను ఆశయముతో ఏటిష్టము చేయబడినవి. మిశ్రమ దాణా రైతాంగానికి ఎల్లప్పుడు అందుబాటులో నుండుటకు వీలుగానుండే స్థలములలో గిడ్డంగులు ఏర్పాటు చేయబడినవి. నీటి వనరులు అభివృద్ధి చేసుకొని, పశు గ్రాసపు పైరులక్రింద విస్తీర్ణము అభివృద్ధి అయ్యేలాగున పంపుసెట్లు, మేలుజాతి పశుగ్రాసపు పైరుల విత్తనపు కాండములు, రసాయనిక ఎరువులు, పాతితోటకపు పద్ధతులపై ఇవ్వబడినవి. అన్నిటికన్న ముఖ్యమైనది మొట్టమొదటిసారిగా రైతాంగానికి ఈనిల్వ నిధులనుండి తాత్కాలికముగా పశువులలోనుండే గొడ్డుమోతుతనపు వ్యాధులను నివారించే మందులుకొని, పశువుల ఆస్పత్రులలో నుంచబడినవి.

పశుగ్రాసపు అభివృద్ధి కార్యక్రమాలు :—అధిక దిగుబడి కలిగి, పుష్టినిచ్చి, పశువుల మేపుకు అనువుగానున్న మాంస కృత్తులు విరివిగా కలిగినటువంటి లూసర్న్, బర్సీమ్, పిల్లిపెసర, జనుము, రష్యన్ అలసంద, మాంస కృత్తులులేని హైబ్రిడ్ నేపియర్, వేరాగడ్డి మొదలగు పశుగ్రాసపు పైరుల క్రిందనుండే

వివిధ కార్యక్రమము అభివృద్ధిపొందే లాగున, పశుసంవర్ధకశాఖ నిబ్బందిచే సాంద్ర పశు గణాభివృద్ధి పథక ప్రాంతములలోను, కీలక గ్రామ పథకముల ప్రాంతములలో పైతాంగము ప్రోత్సహించబడుచున్నారు. ఈ విషయములో ఒక నిర్దిష్ట ధ్యేయముతో పని కొనసాగించబడుచున్నది. ఉన్న పశు గ్రాసము సద్వినియోగ పరుచుటకు "చాఫ్ కటర్లు" ప్రవేశపెట్టబడినవి, మాగుడు మేత చేసే విధానము తెలియచెప్పటయేగాక, ప్రత్యక్షముగా చేసుకొనే విధానము చూపబడుచున్నది. నల్గొండ జిల్లా, భువనగిరి ప్రాంతములోని భూమిలోను, నీరులోను కొన్ని లవణముల కొరత యున్నట్లు జాతీయ పాడిపరిశ్రమ పరిశోధనసంస్థ, బెంగుళూరుకు చెందిన ఒక నిపుణుని పరిశోధనలవల్ల తెల్సుకొనబడినది. ఆ కొరతలు పశువుల దాణాల మేపుద్వారా తీర్చబడుచున్నవి. కాకినాడ ప్రభుత్వ పశుక్షేత్రములో కాపర్, కోబాల్ట్, మొదలైన ధాతువులు పశువులకు తగిన మోతాదులో మేపుటవల్ల మామూలుగా 3 లేక 3½ సంవత్సరములకు తరుణ వయస్సునకు వచ్చే ఒంగోలు పెయ్యలు 24 మాసముల లోపలనే యెదకు వచ్చినవి.

పశు గ్రాస అభివృద్ధి పథకము క్రింద *1971-72* సంవత్సరములో ఇంతవరకు సాధించిన వివరములు

1.	పశుగ్రాసపు ప్రయోగక్షేత్రాల సంఖ్య...	1,74,567
2.	మేలిజాతి సరఫరాచేసిన గడ్డివిత్తనముల కాండముల సంఖ్య.	...2,04,56,085
3.	సరఫరాచేసిన మేలురకపు పశుగ్రాసపు పైరుల విత్తనములు.	... 55,488 కిలో గ్రాములు
4.	కొత్తగా పశుగ్రాసపు పైరుల క్రిందకు తీసుకువచ్చిన భూమి.	... 36,650.51 ఎకరాలు
5.	సరఫరాచేసిన చొప్ప నరుకు పనిముట్ల సంఖ్య.	... 556
6.	వాటిన పశుగ్రాసపు సంఖ్య	... 2,31,566
7.	వివిధ ప్రాంతములలో ఏర్పరచిన మాగుడు మేత (Silage) గోతులసంఖ్య....	46
8.	సరఫరాచేసిన రసాయనికపు ఎరువుల మొత్తము.	.... 6,689.50 కిలో గ్రాములు

పశువుల భీమా :— పశువుల భీమా ప్రవేశ పెట్టవలసినదిగా చాలా కాలముగా ఖరీదుగల పశుకామందులచే కోరబడుచున్నది. కొన్ని భీమా సంస్థలు ఈ విషయములో ముందుకు వచ్చి భువనగిరి ప్రాంతములో సన్నకారు రైతాంగము యొక్క పశువులతో పాటు కొన్ని పశువులు భీమా పథకము క్రిందికి తీసుకొనిరాబడెను. ఇంతేగాక పాల కో-ఆపరేటివ్ (సహకార) సంస్థలలో తప్పనిసరిగా భీమా చేయబడుచున్నవి.

గొఱ్ఱెల అభివృద్ధి కార్యక్రమము :—గొఱ్ఱెల అభివృద్ధి ఇటీవల చాలా ప్రాముఖ్యతకు వచ్చినది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతములలో ముతక ఉన్నికి ప్రసిద్ధిచెందిన గొఱ్ఱెల మందలుండగా, కోస్తా ప్రాంతములో మాంసముకు అనువైన మందలున్నాయి. వెనుకొండ (అనంతపూర్ జిల్లా), మహబూబ్ నగర్, చింతలదేవి (నెల్లూరుజిల్లా) లలోనున్న గొఱ్ఱెల క్షేత్రములలో గొఱ్ఱెలు అధునిక పద్ధతులతో పోషింపబడి, విత్తనపు గొఱ్ఱె పొట్టేళ్ళు పంచిపెట్టబడుచున్నవి. గొఱ్ఱెల అభివృద్ధి అధునిక శాస్త్రీయ పద్ధతులలో పోషించుట విస్తరింపచేయవలెనను తలంపుతో అటువంటి వారిని ప్రోత్సాహపరచుటకు పశు సంవర్ధక శాఖవారు 6 గొఱ్ఱెల ప్రదర్శన క్షేత్రములు, 2 గొఱ్ఱెల పర్యవేక్షక సంస్థలు, 22 గొఱ్ఱెలు మరియు ఉన్ని కేంద్రములు రాష్ట్రములో నడుపుచున్నారు. వివిధ పశు క్షేత్రములలో గొఱ్ఱెల పెంపకమునకు అనువుగా ప్రస్నచోట్ల గొఱ్ఱెలు కూడా పెంచబడుచున్నవి. ఇటువంటివి ముఖ్యముగా చింతపల్లి, మహానంది, బనపాసి, మామునూరులలో కలవు. గొఱ్ఱెలలో కృత్రిమ గర్భోత్పత్తి ప్రవేశ పెట్టుటకు, శిక్షణ ఇచ్చుటకుగాను, మండపేట స్కూల్ ఆఫ్ యానిమల్ రిప్రొడక్షన్‌లో శిక్షణా కేంద్రము పెట్టబడినది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతములు మాంసము, ముతక ఉన్ని గొఱ్ఱెల పెంపకమునకు అనువుగానున్న పరిస్థితులు పురస్కరించుకొని, వాటిని మరింత అభివృద్ధికి తీసుకొని రావలెనను ఉద్దేశ్యముతో, మామిడిపల్లి పెద్ద తరహా గొఱ్ఱెల క్షేత్రములో పెంచబడుతున్న కారిడేల్ సంకర పొట్టేళ్ళతో స్థానిక గొఱ్ఱెలను సంకరపరచుటకు నిశ్చయింప బడినది. ప్రస్తుతము గొఱ్ఱెల అభివృద్ధిగల ప్రాధాన్యతను బట్టి 1972-73 లో ప్రణాళిక పథకములక్రింద కేటాయించిన పొమ్ములమండి 2½ లక్షల రూపాయల వ్యయంతో గొఱ్ఱెల సాంద్ర అభివృద్ధి పథకముక్రింద మహబూబ్‌నగర్‌లో గొఱ్ఱెలు మరియు ఉన్ని విస్తరణ కేంద్రములు ఏర్పరచుటకు నిశ్చయింపబడినది. ఈ పథకము అమలుతో మహబూబ్‌నగర్ జిల్లాలోని గొఱ్ఱెల కాపరుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుటకు దోహదమగునమట నిర్వివాదాంశము. అనతికాలములో అక్కడే ఉన్ని విక్రయ వసరులు కల్పింపబడును. గత 2 సంవత్సరములుగా కేంద్ర ప్రభుత్వము వారి సహాయ సహకారములతో నడపబడుచున్న మామిడి పల్లిలోని పెద్దతరహా గొఱ్ఱెల అభివృద్ధి కేంద్రములో ఆస్ట్రేలియా నుండి వచ్చిన కారిడేల్ జాతి పొట్టేళ్ళతో, నెల్లూరు, బళ్ళారి జాతి గొఱ్ఱెలను సంకరపరచి అందుమండి పొందిన కారిడేల్ సంకర జాతి పొట్టేళ్ళను దేశవాళీ గొఱ్ఱెల అభివృద్ధికి రాష్ట్రీ జిల్లాలో పంచిపెట్టి వినియోగపడేట్లు యేర్పాట్లు చేయబడినవి. మామిడిపల్లి గొఱ్ఱెల కేంద్రమునకు 1971-72 లో 24 నెల్లూరు జాతి పొట్టేళ్ళు, 882 నెల్లూరు జాతి గొఱ్ఱెలు, 119 బళ్ళారి జాతి గొఱ్ఱెలు ఖరీదు చేయబడినవి.

మెట్ట ప్రాంతములలో, అనగా పచ్చికబయళ్ళు విరివిగాగల ప్రాంతములలో గొఱ్ఱెల పెంపకము లాభసాటి వృత్తికాగలదు. కాకపోతే క్రయవిక్రయ వసరులు పెద్దతరహా కబేళాలున్నచోట గొఱ్ఱెల పెంపకము రాణించగలదు హైదరాబాదులో పెద్దతరహా ఆధునిక కబేళా ఇకటి త్వరలో నిర్మించుచున్నారు. గొఱ్ఱెల అభివృద్ధి మంచి భవిష్యత్తుగల పథకములు ఏర్పాటు చేయబడుచున్నవి.

సీమ పందుల అభివృద్ధి :—సీమ పందుల పెంపకములో జాగుగా పురోగమించిన రాష్ట్రములలో ఒకటి ఆంధ్ర ప్రదేశ్. పశ్చిమ గోదావరి జిల్లా వెదవేగిలోను, కృష్ణా జిల్లా ముక్త్యాల గన్నవరములలో కలిసి రాష్ట్రములో 3 ప్రధాన సీమ పంది అభివృద్ధి కేంద్రములు పని చేస్తున్నాయి. వీటిలో యార్క్ షైర్, లాండ్ రేస్ సీమ జాతులు పోషింపబడుచున్నవి. ఇవి కాక, ఇతరులచే 1,800 సీమ పందులు 65 చిన్న కేంద్రములలో పెంచబడుచున్నవి. 1971-72 సంవత్సరములో ఒక మగసీమ పంది, 5 ఆడసీమ పందులు గల 15 యూనిట్లు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, వరంగల్ జిల్లాలలో 50 శాతము పాలితోపికము క్రింద ఇవ్వబడినవి, వాటి సంతతి గన్నవరం బేకన్ ఫ్యాక్టరీకి అమ్మబడును. ధనాభావముచే ఇంకా కొన్ని యూనిట్లు ఇవ్వటకు వీలుపడలేదు. పెద్దగా పొమ్ము మరుపు పెట్టి సీమ పందులు, వాటి పిల్లలను పోషించుట బాధ్యతతో కూడిన వ్యవహారము. అదీగాక చిన్న పిల్లలను వ్యాధులనుండి కాపాడుట అతి సున్నితమైన పని, అందులో ముఖ్యముగా మొదటి, రెండు నెలల వయస్సులో, ఈ బాధలనుండి తొలగించి, సీమ పందుల పెంపకము ప్రోత్సహించవలెనను తలంపుతో, సీమ పంది పిల్లలు తల్లి నుండి పాలుమలపగానే అనగా 2 నెలల వయస్సులో రైతాంగానికి ఒక నిర్ణీత ధరకు ఇచ్చి మరల 8 నెలల వయస్సులో గన్నవరం బేకన్ ఫ్యాక్టరీకి అమ్మేలాగున ఆలోచించబడుతున్నది. ఈ విషయము చాలా మందికి అనుకూలంగా ఉన్నట్లు తెలియగొనబడినది. గన్నవరం బేకన్ ఫ్యాక్టరీ యొక్క పురోభివృద్ధి అది విక్రయము చేసే సీమ పంది మాంసము మీద ఆధారపడియున్నదన్న విషయము చేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయములో ఇంకా అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నప్పటికి ప్రస్తుతము పరిస్థితి కొంచెము మేలుగా వుంది. సగటున దినమునకు 10, 15 సీమ పందులు వధించబడుచున్నవి. గన్నవరము సీమ పందుల ఫ్యాక్టరీ పూర్తి స్థాయికి అందుకొనే లోపున, ఫ్యాక్టరీ ఆర్థిక స్థోమత పెంచుటకుగాను, గొఱ్ఱె మాంసము సరఫరా చేయుటకు ప్రయోగాత్మకముగా నిర్ణయించబడినది.

1971-72 లోని పని వివరములు

(1) వధింపబడిన సీమ పందుల సంఖ్య	....	1,918
(2) వధింపబడిన సీమ పందుల ఖరీదు	....	రూ. 4,19,844
(3) తయారు చేబడిన సీమ పంది మాంసపు బరువు (కేజీలు)		85,674
(4) అమ్మబడిన సీమ పంది మాంసపు ఖరీదు	....	రూ. 4,85,345

మృతపశు వినియోగ కేంద్రము-కేసరపల్లి (కృష్ణా జిల్లా) :—ఇది ప్రభుత్వానికి, రైతాంగానికి లాభసాటి అయిన సంస్థ. ఎందుచేతనగా ఇది వ్యర్థము నుండి అర్థము తీయును. 1971-72 సంవత్సరములో హైదరాబాదు వద్దనున్న ఉప్పల్ చర్మము తీయు కేంద్రమును, ఖాదీ గ్రామోద్యోగ సంస్థ నుండి పశు సంవర్ధక శాఖకు బంటనగరాల ఉపయోగార్థము బదిలీ చేయుటకు ప్రయత్నములు జరుపబడినవి. ఇది జనవరి 1972-73 లో సఫలీకృతము కాగలదు.

1971–72 లో జరుపబడిన కార్యకలాపముల వివరములు

వరుస సంఖ్య	వివరములు	మొత్తము	ఖరీదు
			రూ. పై.
1.	శుద్ధి చేయబడిన చర్మములు ...	874	8,264.00
2.	శుద్ధి చేయబడిన మాసంపు పొడి ...	1,03,545 (కేజీలు)	98,190.50
3.	శుద్ధి చేయబడిన యెముకల పొడి ...	1.15,479,50 (కేజీలు)	98,228.35
4	శుద్ధి చేయబడిన క్రొవ్వు ...	4,022 (కేజీలు)	14,077.00
5.	కుక్క బిస్కట్లు	12.050 (కేజీలు)	5,268.00
6.	పిరిగిన కొమ్ములు	200 (కేజీలు)	100.00
		మొత్తం ఖరీదు...	2,19,119.85

ఈ కేంద్రములో తయారు కాబడే కుక్కల బిస్కట్లు చాలా మంది కుక్కల యజమానులచే కొనబడుచున్నవి. మృత పశు వినియోగ కేంద్రాలు ఇంకా ఎన్నియో రాష్ట్రములో తెరచుటకు అవకాశములున్నవి.

కోళ్ళ అభివృద్ధి మరియు మార్కెటింగ్ :— పెరటి కోళ్ళ పెంపకముగా బయలుదేరి ఒక భారీ పారిశ్రామిక సంస్థగా మారి అతిత్వరితగతిని అభివృద్ధి చెందిన విగభాములలో ఒకటి కోళ్ళ పరిశ్రమ. పెద్ద పెద్ద కోళ్ళ క్షేత్రములు జంట నగర పరిసర ప్రాంతములోనే గాక పట్టణ ప్రాంతములలోను, ఆయా ప్రాంతముల అవసరములకు అనుగుణ్యముగా పెలయుచున్నవి. కోళ్ళ పరిశ్రమ ప్రతివారికి అందుబాటులోనుండి వారి ఆర్థిక స్థోమత అభివృద్ధి చేయగలదన్న విషయము నిర్వివాదాంశము. ఏ జాతికి చెందినవారైనను; ఏ వృత్తి అవలంభించినవారైనను రైతుకూలీలు మొదలగువారంతా ఈ పరిశ్రమ చేపట్టవచ్చును. ఈ పరిశ్రమ కొంతవరకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించినది.

ప్రభుత్వ యాజమాన్యమున కోళ్ళ క్షేత్రములు, తెల్ల లెగ్ హార్న్, రోడ్ ఆయిలెండ్ రెడ్, ఆస్ట్రలార్ప్స్ జాతులతో కోళ్ల పరిశ్రమ చేపట్టదలచినవారికి పొదుగు గ్రుడ్లు సరఫరాచేయు నిమిత్తము నడపబడుచున్నవి. అవి ప్రదర్శన,

శిక్షణా కేంద్రములుగా కూడా పనిచేయుచున్నవి. అధిక ఉత్పత్తికి దోహదము కాగల సంకరజాతులు రూపొందింపబడుచున్నవి. రాష్ట్రములో ఈ క్రింది కోళ్ళ సంస్థలు పని చేయుచున్నవి :

1.	ప్రాంతీయ కోళ్ళ ప్రదర్శన, పరిశోధనా క్షేత్రములు	....	6
2.	కోళ్ళ పరిశోధనా సంస్థ	....	1
3.	జిల్లా కోళ్ళ ఉత్పత్తి క్షేత్రములు	....	8
4.	సాంద్ర కోళ్ళ అభివృద్ధి పథకములు	....	7

ప్రాంతీయ కోళ్ళ ప్రదర్శన, పరిశోధనా క్షేత్రములలో 1500 మొదలు 2000 వరకు గ్రుడ్లుపెట్టు పెట్టలు వుంచబడుచున్నవి. 20 మొదలు 80 వేల గ్రుడ్లు పొదగగల యంత్రములుకూడా వుంచబడినవి. మిగతా క్షేత్రములలో 1000 పెట్టలు 5,000 నుండి, 10,000 గ్రుడ్లు పొదగగల యంత్రములు వుంచబడినవి. జిల్లా కేంద్రములలో 150 మొదలు, 500 పెట్టలు వుంచబడినవి. రాష్ట్రములోని 7 సాంద్ర కోళ్ళ అభివృద్ధి పథకములక్రింద రాష్ట్ర ప్రధాన కేంద్రములలో 7 ప్రధాన వ్యాపార కేంద్రములతోపాటు 18 వ్యాపార ఉప కేంద్రములు పనిచేయుచున్నవి. ఈ కేంద్రములు ప్రయివేటు రంగములోని కోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి ఇతోధికముగా సహాయపడుచున్నవి. ఈ పథకము ద్వారా కోళ్ళపిల్లల పరఫరా, గ్రుడ్లు కొనుగోలు, అమ్మకము, కోళ్ళ దాణా, కోడి మాంసము, కోళ్ళ క్షేత్రములు నడుపులలో సాంకేతిక సహాయము అందజేయబడుచున్నవి. "ఆప్లయిడ్ న్యూట్రిషన్ ప్రోగ్రాము" క్రింద "యూనిసెఫ్" వారి సహాయముతో రాష్ట్రములోని 12 జిల్లాలలో 23 బ్లాకులలో ఈ కార్యక్రమము సాగించబడుచున్నది. ఈ పథకము ఒక నిర్దిష్ట ధ్యేయముతో గ్రామస్థాయిని, కోళ్ళ పథకములు అమలుపరచి గ్రామస్థులకు ఆరోగ్యము కలిగి పుష్టి చేకూర్చేలాగున గ్రుడ్లు దినసరిగా వాడు అలవాటు చేయుట యే ముఖ్యాంశము. మహిళామండలులు, యువజన సంఘములు ఈ పథకములో పాల్గొనుటకు ప్రోత్సాహము చేయబడినవి.

కోళ్ళను అంటువ్యాధులనుండి కాపాడుటకు పశువైద్యశాలలద్వారానూ, ప్రత్యేక నిబ్బందిచ్చారాను, కొక్కెర తెగులుకు, కోళ్ళ మశూచికమునకు టీకాలు వేయబడుచున్నవి. ఈ చర్యలవలన చాలావరకు కోళ్ళ వ్యాధులు తగ్గినవి.

ఇంకనూ కోళ్ళ పరిశ్రమలో ఎంతో పాధించవలసియున్నది. గ్రుడ్లే ప్రతి వారికి అందుబాటులోనున్న మాంసకృత్తులు విరివిగాగల ఆహారము. జాతీయ స్థాయిని ప్రజలు ఆరోగ్యము కాపాడుకోగలిగినంతగా గ్రుడ్లు ఉత్పత్తి చేయబడుట లేదు. అందుచే ఈ పరిశ్రమకు మంచి భవిష్యత్తు కలదు.

పరిపంచ ఆహార సంస్థ–కోళ్ళదాణా ప్రాజెక్టు 858.

1. 1972 మార్చి 31 వరకు విదేశములనుండి
దిగుమతి చేసుకొన్న దాణా గింజలు. 22267.220
(మెట్రిక్ టన్నులు)

2. 1972 మార్చి 31 వరకు విదేశములనుండి దిగుమతి చేసుకొన్న దాణాగింజల ఖరీదు. .... రూ. పైలు. 7,93,530-50

3. 1972 మార్చి 31 వరకు ఉపయోగించుకొన్న కోళ్ళ దాణా గింజలు. .... 2289. మె.ట.

4. పంపిణీ చేయబడ్డ కోళ్ళ దాణా .... 6,585.161 (మెట్రిక్ టన్నులు)

5. కోళ్ళదాణా అమ్మగా ఉన్నమైన సాముదాయక నిధి. .... రూ. 5,19,542-20 పైలు

6. సాముదాయక నిధినుండి మరల కోళ్ల అభివృద్ధికి ఉపయోగించిన సొమ్ము. .... రూ. 2,57,040-10 పైలు

7. లభ్దిపొందిన కోళ్ళ క్షేత్రముల సంఖ్య 210

8. కోళ్ళ వ్యాపార కేంద్రములద్వారా జరిగిన వ్యాపార వివరములు :

1.	పుట్టుకొచ్చిన గ్రుడ్లు.	....	14,27,939
2.	అమ్మబడిన గ్రుడ్లు.	....	5,58,837
3.	ఉత్పత్తికాబడిన పిల్లల సంఖ్య.	....	2,94,936
4.	అమ్మిన కోళ్ళు.	....	76,536

పాడి పశువుల కొనుగోలుకు మరియు కోళ్ళ క్షేత్రముల స్థాపనకు బ్యాంకుల ఋణసౌకర్యాలు :—రాష్ట్రములో చాలా మంది రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని అనేక పాడి క్షేత్రములు కోళ్ళ క్షేత్రములు స్థాపించారు. ఇంకా విరివిగా ప్రజలుఈ సదవకాశమును వినియోగించుకుని పాడి కేంద్రములు, కోళ్ళ పెంపక కేంద్రములు ఏర్పరచుకొని వారి ఆర్థిక స్థోమత పెంపుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది.

ఋణసౌకర్యాల వివరాలు

క్షేత్రములు	అప్పుమంజూరుకై పెట్టుకొన్న దరఖాస్తులు	మంజూరుకై సిఫారసు చేయబడిన దరఖాస్తులు	మొత్తం రూ
పాడి క్షేత్రాల స్థాపనకు	20	19	8,95,695
కోళ్ళఫారముల స్థాపనకు	19	19	10,65,700

పశు ఆరోగ్యపు చర్యలు:—పశు అభివృద్ధి, తద్వారా పాల అధికోత్పత్తి కార్యక్రమము ధ్యేయముమేరకు సఫలీకృతము కావలెనంటే అందుకుఅనువుగా పశువుల ఆరోగ్యము కాపాడే సక్రమమైన చర్యలు తీసుకొనకపోతే పథకములు ఖర్చు ప్రదము కానేరవు. అందులకే పశువులలో, గొర్రెలలో, కోళ్ళలోవచ్చు వివిధ అంటువ్యాధులు నిరోధకములో వుపయోగపడే టీకాలమందులు తయారుచేసే

లాగున హైదరాబాదులోని "వెటర్నరీ బయాలాజికల్ రిసెర్చి సంస్థ" పటిష్టము చేయబడినది. విజయవాడలోని "పశు ఆరోగ్య కేంద్రము" ఆ ప్రాంతపు పశురోగ నిర్ధారణ సమస్యలు పరిశోధించుటకుగాను, మరింత పటిష్టము చేయుటకు చర్యలు గైకొనబడినవి.

వెటర్నరీ బయాలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు:—1947 వ సంవత్సరములో చిన్న స్థాయిలో మొదలు పెట్టబడిన ఈ సంస్థ ఈ నాడు అతిపెద్దదై స్వయం సమృద్ధి సాధించుటయేగాక, ఇతర రాష్ట్రములకుకూడా "వాక్సీనులు" సరఫరా చేసే పరిస్థితికి పచ్చినది. 1971-1972 సంవత్సరములో రాష్ట్ర అవసరములను తీరుస్తూ,సుమారు 2.51 లక్షల రూపాయల ఖరీదుగల "వాక్సీనులను" ఉత్తర ప్రదేశ్, బెంగాల్, బీహార్, మహారాష్ట్రములకు అందజేయబడింది. ధనాభావంచే ఈ సంస్థ ముందుకు పెద్దగా సాగిపోవడానికి వీలులేకుండా వుంది. ముసరవ్యాధి, టీకాలమందు మన రాష్ట్రమునకు సరిపోయేటంత మనమే తయారు చేసుకొంటున్నాము. ఇదివరలోవలె బయటినుంచి కొనుటలేదు. వివిధరకముల టీకాల మందుల తయారీ గత మూడు సంవత్సరములుగా ఎట్లు అభివృద్ధి చెందినది ఈ క్రింది పట్టికలో ఇదహరించబడినది.

వరుస సంఖ్య	వాక్సీన్ పేరు	తయారు కాబడిన మందులు లక్షల మోతాదులలో		
		1969-70	1970-71	1971-72
1.	ముసరవ్యాధి మందు	1.18	31.80	55.42
2.	గొంతువాపు మందు	57.54	58.23	71,64
3.	జబ్బవాపు మందు	24.00	24.60	31.65
4.	కోళ్ళ కలరామందు	0.19	0.10	0.33
5.	గొర్రెల వ్యాధిమందు	23.37	27.27	19.08
6.	కోళ్ళలో కొక్కెరతెగులు (చిన్న పిల్లలకు)	3.57	3.74	7.18
7.	కోళ్ళలో కొక్కెర తెగులు	130.29	142.60	162.00
8.	కోళ్ళ మశూచి	10.12	10.36	13.76
9.	పిచ్చికుక్క కాటుమందు	—	—	430 M L

పిచ్చికుక్క కాటుకు ఇచ్చే వాక్సీను మనము ఇంతవరకు కేంద్ర సంస్థల నుండి కొనుక్కొంటున్నాము. మొట్టమొదటిసారిగా 1971-72 లో ఆవాక్సీను వెటర్నరీ బయాలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో తయారుచేయబడి "కసౌలీ" వంస్థవారిచే పరీక్ష చేయబడి అమందుశక్తి నిరూపించబడినది. ఇకముందు పిచ్చికుక్క కాటుమందు మన రాష్ట్రములో తయారుకావచ్చును.

మరొక్క గమనించదగిన విషయం ఏమంటే ఆఫ్రికా భారత స్థాయిని ప్రాంతీయ పరిశోధనలకు ఏర్పరచిన "సోటి గాళ్ళు" "కాలి గాళ్ళు" పరిశోధన సంస్థ ఇది వెటర్నరీ బయలాజికల్ రిసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ఆవరణలో ఏర్పరచ బడింది. ఈ సంస్థ మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములలోవచ్చే "గాలి కుంటు వ్యాధికి" కారణ భూతమైన వివిధ రకములు "వైరస్" ను తెలుసుకొంటుంది. దానినిబట్టి ఆ వ్యాధి నిరోధమునకు "వాక్సిను" తయారుచేయుటకు వీలవుతుంది. అనతి కాలములో ఈ సంస్థలో జరిపిన ప్రయోగములను పురస్కరించుకొని, రాష్ట్ర రైతాంగానికి అందరికి సకాలములో అందుబాటులో వుండే లాగున వాక్సిన్ తయారు చేయబడుతుంది. ఈ వాక్సిన్ "సోటి గాళ్ళు . కాలి గాళ్ళు" పశువులలో రాకుండా నివారించుటకు వరప్రసాదిని లాంటిదని వేరుగా చెప్ప నక్కరలేదు ప్రయివేటు రంగంలోకూడా ఈ వాక్సిను రైతాంగానికి అందజేసి అదుకోవాలని కొన్ని మందుల సంస్థలు కృషిసల్పుతున్నాయి 1971-72 లో ఈ సంస్థ ఉన్నతస్థాయికి తేబడినది. గొర్రెల వ్యాధి (Enterotoxaemia నిరోధమునకు ఇతోధికముగా మందు తయారుకాబడుతోంది. దేశములోమన్న రాష్ట్రములన్నిటికన్నా మిన్నగా ఈ మందు మన రాష్ట్రములో తయారు చేయ బడుతోంది.

ముసరవ్యాధి నిర్మూలన పథకము క్రింద అనంతపురం జిల్లాలో విజిలెన్స్ యూనిట్ చెక్ పోస్టులు 1971-72 లో పెట్టబడినవి. ముసరవ్యాధి ఆరికట్టుటకు ఒంగోలులోను, పశ్చిమగోదావరి జిల్లాలోను సంచార పశువైద్య స్క్వాడ్ (Squad) ఏర్పాటు చేయబడినది. వైన ఉపరించినవినిగాక, నిజామాబాద్. ఒంగోలులో రెండు వ్యాధి నిర్ధారక శాలలు (Clinical Laboratories) ఏర్పరచ బడినవి. 1970-71 లో ఏర్పరచిన జలగరోగ నివారణ పథకము నల్గొండ జిల్లాలోని, ముఖ్యముగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుదారులకు ఎంతగానో సహాయపడుతోంది. కొద్ది సంవత్సరములలో ఈ వ్యాధి అదుపులోనికి వచ్చునను ఆశాభావం కలుగుచున్నది. జలగరోగ నివారణ పథకము గుంటూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అమలుపరచుటకు ఎంతేని ఆవశ్యకత గలదు. ఎందుచేతనంటే ఆ ప్రాంతములోకూడా 50 శాతము పశువులు ఈ వ్యాధికి గురియగుచున్నట్లు కనుగొనబడినది. ఈ పథకములకుగాను, ఏటేటా ₹. 6 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ముందుకు పోవటానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అడ్డువడుతున్నాయి. రానున్న సంవత్సరములలో దీనికి ప్రాధాన్యత యివ్వబడుతుంది. అయినప్పటికి ఆయా జిల్లాలలో జలగరోగ నివారణ మందులు విరివిగా పశువుల ఆస్పత్రులలో వుంచబడుతున్నాయి.

1972-73 సంవత్సరములో పొంచంపాడు ఆయకట్టు ప్రాంతములో జలగ రోగ వ్యాధి నిర్మూలనకు, ప్రణాళికా కేటాయింపునుండి 1.5 లక్షల రూపాయలు ఖర్చు చేయబడుతుంది. అదే విధముగా పాడురోగ (Surra) నివారణకు అవసరమైన మందులు ఇంగ్లండు నుండి దిగుమతి చేయడమైనది ప్రతియేటా మందులు దిగుమతి చేసుకొనుటకు నిశ్చయించడమైనది రాష్ట్రములో ప్రస్తుతము ₹ 100 వివిధ రకముల పశువైద్యశాలలు కలవు. పెద్దతరహా వైద్యశాలలు లేవు.

వేసుకుంచే ప్రతి 20,000 పశుగణములకు ఒక పశువుల డాక్టరు కలదు. అన్ని రకముల పశువైద్యశాలలు కలిపి లెక్కవేస్తే ప్రతిని లేక 10 వేల పశుగణముల జనాభాకు ఒక పశువుల ఆస్పత్రిలేదు.

1969-70 సంవత్సరములో 21 O. Y. V. D. లు, తెరువబడినవి. అదే విధముగా 1970-71 సంవత్సరములోకూడా 32 O. Y. V. D. లు. 18 చిన్న తరహా పశువైద్యశాలలు, 15 గ్రామీణ పశువైద్యశాలలు రాష్ట్రమిలో తెరువ బడినవి. 1971-72 లో అదే విధముగా కొన్ని పశువైద్యశాలలు తెరువబడెనని ఆశించినప్పటికి, ధనాభావముచే సాధ్యపడలేదు.

పశు సంవర్ధకశాఖ శిక్షణా కార్యక్రమములు:—"స్కూల్ ఆఫ్ యానిమల్ ప్రొడక్షన్స్," మండపేటలో రాష్ట్రస్థాయిలో పశువైద్య పట్టభద్రులకు కృత్రిమ గర్భోత్పత్తి పశువులలో గొడ్డు మోతుతనము పరీక్ష మొదలగు వివిధ కార్యక్రమములో శిక్షణ గరపబడుచున్నది. వెటర్నరీ లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్లకు ప్రాంతీయ పద్ధతిపై హైదరాబాదు, కంకిపాడు, నంద్యాలలో శిక్షణ ఇవ్వబడు చున్నది. మిగతా కార్యక్రమములు చురుకుగా సాగిపోవుచున్నవి.

1971-72 సంవత్సరములో అమలుపరచిన శిక్షణా పథకములు.

1.	మండపేట, స్కూల్ ఆఫ్ యానిమల్ ప్రొడక్షన్స్‌లో 9 మాసముల పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులో శిక్షణ పొందినవారు	...	2
2.	మండపేటలోనే కృత్రిమ గర్భోత్పత్తి పద్ధతులు, మొదలగు వానిలో 9 వార ములు శిక్షణ పొందిన పశువైద్యులు	...	77
3.	హైదరాబాదు, కంకిపాడు, నంద్యాల ప్రాంతీయ కేంద్రములలో కృత్రిమ గర్భోత్పత్తి పద్ధతులపై ఒక నెల శిక్షణ పొందినవారు	...	141
	వెటర్నరీ లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్లు	49	
	వెటర్నరీ కాంపౌండర్లు ...	88	
	స్టాక్ మెన్ ...	4	
		141	
4.	ఇజత్‌నగర్‌లోని భారతీయ పశుపరిశోధనా సంస్థలో వివిధ రకముల కోర్సులలో తమ స్వంత ఖర్చుపై చదువుటకు పంపబడిన వైద్యులు	....	7
	National Diploma in preventive Veterinary Medicine ..	2	

National Diploma in Animal Genetics ..	—	
National Diploma in Poultry Husbandry ..	3	
Biological Products ..	1	
	7	

5. స్వంతఖర్చుపై M.V.Sc., P.H.D చదువులకు భారతదేశములోని ఇతర కాలేజీలకు వెళ్ళిన పశు వైద్యులు.	....	5
6. తమ స్వంత ఖర్చుపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయమునకు M.V.Sc. చదువుటకు వెళ్ళిన పశు వైద్యులు	....	5
7. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో B V Sc. కోర్సు చదువుటకు పంపబడిన వెటరినరీ లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్లు	....	—
8. హైదరాబాదులోని స్టాక్ మెన్ శిక్షణా కేంద్రమునకు పంపబడిన వెటర్నరీ కాంపౌండర్లు.	....	60
9. మండపేటలోని స్కూల్ ఆఫ్ యానిమల్ రిప్రొడక్షన్‌నందు 15 రోజుల రిఫ్రెషర్ కోర్సు శిక్షణ పొందిన గెజిటెడ్ ఆఫీసర్లు.	...	—
10. పెనుకొండ (అనంతపురం జిల్లా) గొఱ్ఱెల క్షేత్రములో 14 రోజులపాటు గొఱ్ఱెల పశుసంవర్ధకములో శిక్షణ పొందిన పశు వైద్యులు	....	—
11. విదేశములలో శిక్షణ పొందిన ఆఫీసర్లు.	....	2
12. విదేశములలో సెమినార్సులో పాల్గొని స్టడీ టూర్ చేసిన ఆఫీసర్లు.	....	1
13. గన్నవరములో సీమపందుల పోషణ మరియు పోర్క్ కెక్నాలజీలో శిక్షణ పొందినవారు.	....	45

Veterinary Assistant Surgeons	26	
Veterinary Compounders	18	
Private Breeder ..	1	
	45	

భారత వ్యవసాయ పరిశోధనా కౌన్సిల్ వారు సీనియర్ వెటర్నరీ సైన్స్ ప్లాక్ ఇన్ స్పెక్టర్లకు 3 సంవత్సరములలో కుదిరించబడిన B.V.Sc. డిగ్రీకోర్సు వడుపులకు వారి ఆమోదము తెల్పియున్నాము. చాలా కాలముగా ఆందోళన జరుగుతున్న ఈ విషయము పరిష్కారమైనందును చాలా సంతోషము. బహుశః ఈ కోర్సు 1972-73 లో ప్రారంభింపబడును.

రాయలసీమ అభివృద్ధి కార్యక్రమము :—రాయలసీమ అభివృద్ధి ప్రత్యేక నిధులనుండి పశు సంవర్ధకశాఖకు 11.01 లక్షల రూపాయలు ఇవ్వబడినవి. అందులో 2.027 లక్షల రూపాయలు వ్యయముగల క్రొత్త పథకములు మంజూరు చేయబడలేదు. అనగా 8.983 లక్షలకే ఖర్చు పరిమితము చేయబడినది. ఇదిగాక 1970-71 లో ఖర్చుకాక మిగిలిపోయిన 1.615 లక్షల రూపాయలు కూడా 1971-72లో ఖర్చు చేయుటకు కేటాయించబడినది. ఈ పొమ్ముతో ఈ క్రింద ఉదహరించబడిన పథకములు చేపట్టబడినవి :

1. రాయలసీమలోని పశు వైద్యశాలలు వైశాంగానికి మరింతగా ఉపయోగపడేటట్లు మైక్రోస్కోపులు, రెఫ్రిజిరేటర్లు, క్రెవిస్‌లు, మందులు ఇవ్వబడినవి.

2. కర్నూలు, చిత్తూరు, అనంతపూర్, రోగ నిర్ణయశాలలు మరింతగా పటిష్ఠము చేయబడినవి.

3. గ్రామీణ పశుగణాభివృద్ధి దృష్టిలో మంచుకొని, గొఱ్ఱె పొదేళ్ళు, కోళ్ళు, సీమ పందులు, లంబాడీ తండాలకు ఆలోతులు పంచిపెట్ట బడినవి.

4. పశు క్షేత్రములు, సెమన్ బ్యాంకులు పటిష్ఠము చేయబడినవి.

5. మార్కాపురం, గిద్దలూరు పశువుల ఆస్పత్రుల భవన నిర్మాణములు చేయబడెను.

6. కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో 10 ఉప కేంద్రములతో ఒక కీలక గ్రామ కేంద్రము ఏర్పాటు చేయబడినది.

7. రూ. 44,000ల ఖర్చుతో చిత్తూరు, కడప జిల్లాలకు సంచార పశు వైద్యశాలలు ఏర్పాటు చేయబడినవి. ఇవి స్థానిక వైశాంగానికి వైద్య సరుపాయములు కలుగజేయుటయేగాక, వ్యాధి నిరోధక టీకాలు సశాలములో రైతుల ఇంటివద్దనే చేయుటకు వీలువడును.

తెలంగాణా ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమము :—తెలంగాణా అభివృద్ధి విషయములో 1971-72 సంవత్సరము ఒక ముఖ్య ఘట్టముగా తీసుకోవాలి. తెలంగాణా ప్రాంతీయ సంఘమువారు అతి ఉదారతతో కేటాయించిన 7.005 లక్షల రూపాయలతో వరంగల్‌లో ఒక సాంద్ర పశుగణాభివృద్ధి పథకము, కరీంనగర్‌లో ఒక మిశ్రమ దాణా ఫ్యాక్టరీ స్థాపనకు పునాదులు వేయబడినవి. సకాలములో పథకములు మంజూరు కాకపోవుటచే అనుకున్న మేరకు సొమ్ము ఖర్చుచేయబడలేదు. ఈ రెండు సంస్థలు 1972-73 నాటికి పనిచేయ ప్రారంభిస్తాయి. మిగతా పథకములు అనుకున్న మేరకు పురోగమిస్తున్నాయి.

ఆయకట్టు ప్రాంతాభివృద్ధి :—ఈ పద్దుక్రింద కొత్త పథకములేమియు చేపట్టనప్పటికీ, లోగడ మంజూరు కాబడిన పథకములు మరికొంత ప్రగతిని సాధించినవి, అందులో ముఖ్యమైనవి :

1. శ్రీకాకుళం, నంద్యాల సెమెన్ (seman) బ్యాంకులు పటిష్టము చేయబడినవి.

2. సాలూరు, ఆముదాలవలస, జగ్గయ్యపేట, నంద్యాల, రుద్రూర్, మెట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ, నర్సాపూర్ కీలక గ్రామ కేంద్రములు మామూలుగా నడుపబడినవి.

3. నల్గొండ జిల్లాలోని కంపాసాగర్, పశుక్షేత్రము పటిష్టము చేయ బడినది.

4. నల్గొండ జిల్లాలోని కొండ్రుపోల్ పశువుల ఆసుపత్రి మామూలుగా నడుపబడినది.

గిరిజనాభివృద్ధి కార్యక్రమము :—1970-71 సంవత్సరములో మంజూరు కాబడిన 12 గ్రామీణ పశువైద్యశాలలు 5 చిన్నతరహా పశువైద్యశాలలు 1971-72 లో కూడా నడుపబడినవి. ఇనికాక మరో 5 చిన్నతరహా పశు వైద్యశాలలు, 6 గ్రామీణ పశువైద్యశాలలు ఈ దిగువ ప్రాంతములలో తెరుపబడినవి.

5. చిన్నతరహా పశువైద్యశాలలు :

1. పాడేరు (అచ్చంపేట తాలూకా-మహబూబ్‌నగర్ జిల్లా)
2. ముత్తనూర్ (ఉట్నూర్ బ్లాక్-ఆదిలాబాద్ జిల్లా)
3. కేరమేరి (వాంకిడి బ్లాక్-ఆదిలాబాద్ జిల్లా)
4. కొత్తగూడెం (వర్ధంపేట తాలూకా-వరంగల్ జిల్లా)
5. అశ్వాపురం (బోర్గంపాడ్ బ్లాక్-ఖమ్మం జిల్లా)

6 గ్రామీణ పశువైద్యశాలలు :

1. నార్లపూర్ (ములుగు తాలూకా-వరంగల్ జిల్లా)
2. లింగాల (అచ్చంపేట తాలూకా-మహబూబ్‌నగర్ జిల్లా)
3. నార్నూర్ (ఉట్నూరు బ్లాక్-ఆదిలాబాద్ జిల్లా)
4. ఇంధని (వాంకిడి బ్లాక్-ఆదిలాబాద్ జిల్లా)
5. మాధారం (యెల్లందు బ్లాక్-ఖమ్మం జిల్లా)
6. ఆల్లపల్లి (ఇద్దమల్లి బ్లాక్-ఖమ్మం జిల్లా)

పై వైద్యశాలల మీద 1971-72 సంవత్సరములో రూ. 1,95,400 లు ఖర్చు అయినది.

సన్నకారు, చిన్నతరహా రైతాంగము యొక్క అభివృద్ధి :— బలహీన వర్గాలు, వెనుకబడిన జాతులు, సన్నకారు, చిన్నతరహా రైతాంగము, రైతు కూలీల పరిస్థితి మెరుగుపడితేనేగాని ప్రజా సంక్షేమ రాజ్యము నిర్మించజాలమని ధ్యేయముగా పెట్టుకొన్న మన రాష్ట్రములో ఆ కార్యక్రమమునకు దోహదపడే పథకములెన్నో అమలుపరచినాము. వారి ఆర్థికపురోభివృద్ధి పశు, కోళ్ళ పథకములమీదనే ఆధారపడియున్నదన్న విషయము వేరుగా చెప్పనక్కరలేదు. అందుగాను సరియైన వనరులు కల్పించి ఆర్థికముగా తోడ్పడితేనేగాని, వారి పురోభివృద్ధి ముందుకు పోజాలదు. చిన్నతరహా, సన్నకారు రైతులు, రైతు కూలీల అభివృద్ధికిగాను, శ్రీకాకుళం, విశాఖపట్నం, కడప, నల్గొండ జిల్లాలు ఎన్నుకొనడమైనది.

కడప జిల్లాలో పాడి పశువులను సరఫరా చేసేందుకుగాను, 169 మంది రైతాంగము ఎన్నుకొనబడినారు. చిన్నతరహా రైతాంగానికి 7 మందికి బోర్డుటూరు సిండికేటు బ్యాంకు ప్రతి ఒక్కరికి రూ. 1,000 లు చొప్పున అప్పు ఇవ్వడమైనది సిద్దౌట్ తాలూకా ఉత్తర రాపూర్‌లోని 52 చిన్నతరహా రైతాంగానికి 16 గొఱ్ఱెలు, ఒక పోతేలు, 8 గొఱ్ఱె పిల్లలు ఇవ్వడమైనది. ఈ 52 మందికి కడప సహకార సెంట్రల్ బ్యాంకువారు ప్రతి ఒక్కరికి రూ. 1,400 చొప్పున అప్పు ఇవ్వడమైనది.

శ్రీకాకుళం జిల్లాలోని చిన్నతరహా అభివృద్ధి సంఘముచే 12 సమితులలో పాడి గేదెలు, వ్యవసాయమునకు పనికివచ్చు ఎద్దులు, కోళ్ళు, మరియు గొఱ్ఱెలు ఇచ్చుటకుగాను నిర్ణయించబడినది. పాడి పరిశ్రమకు 50 గ్రామములలో 498 మందికి ఆధారము లభించేలాగుననూ, 9 గ్రామములలో 407 మంది కోళ్ళ పరిశ్రమలో పాల్గొను విధమునను, 40 గ్రామములలో 384 మంది గొఱ్ఱెల అభివృద్ధిలో పాల్గొనునట్లునూ, 69 గ్రామములలో 1,600 మందికి వ్యవసాయ మునకు ఎద్దులు లభించే లాగునను, ఏర్పాట్లు చేయడమైనది. ఇవేగాక, చిన్న తరహా రైతుల అభివృద్ధి సంఘము చాలా మందికి. విజయనగరం, శ్రీకాకుళం కేంద్ర సహకార బ్యాంకులద్వారా పాడి పశువులు, వ్యవసాయమునకు పనికి వచ్చు ఎద్దులు కొనుక్కొనగలందులకు అప్పులు లభించేలాగున ఏర్పాట్లు చేయ బడుచున్నవి.

నల్గొండ జిల్లాలో చిన్నతరహా రైతుల అభివృద్ధి కార్యక్రమము నల్గొండ, సూర్యాపేట, రామన్నపేట తాలూకాలకు పరిమితమైయున్నది. ఇప్పటివరకు పెట్టుకొన్న ధ్యేయము, సాధించినది ఈ క్రింది పొందువరచడమైనది :

విషయము	ధ్యేయము	సాధించినది
పాడి పశువులు	500	190
కోళ్ళ యూనిట్లు	150	4
గొఱ్ఱెల యూనిట్లు	350	151

సన్నకారు రైతులు, రైతుకూలీల అభివృద్ధి పథకముల అమలుకు విశాఖపట్నం, నల్గొండ జిల్లాలు ఎన్నుకొనడమైనది. ఈ కార్యక్రమము క్రింద పెందుర్తి పంచాయితీ సమితిలో విజయనగరం సహకార కేంద్ర బ్యాంకువారు 26 మందికి రూ. 3,700 పాడి పశువులు కొనుక్కునే నిమిత్తం అప్పుగా పంచి పెట్టినారు.

నల్గొండ జిల్లాలో కెనారా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర సహకార బ్యాంకు, భువనగిరి అంతా కలిసి పాడి పశువులు కొనుక్కునే నిమిత్తము రూ. 99,685 లు అప్పులుగా ఇచ్చిది.

పైన వివరించిన విషయములు ఒకసారి సింహావలోకనముచేస్తే సాధించిన ప్రగతి ద్యోతకమపడమేగాక, ఇంకా సాధించవలసినది చాలా వున్నట్లుగా తెలిసి పోతుంది. ధనాభావము మనను బాధిస్తోంది. అయినప్పటికీ మన రైతాంగము యొక్క సహాయ సహకారములతో ముందుకు పోతున్నాము. ప్రస్తుత సమస్య లేమైనప్పటికి, అనతికాలములో మన ధ్యేయము అందుకొనగలమని ఆశిద్దాం.

POLICY NOTE ON THE ANIMAL HUSBANDRY DEMAND FOR THE YEAR 1972-73

Budget Estimates for the year 1972-73 provide for an expenditure of Rs. 4,45,59,400 for the Department of Animal Husbandry.

Andhra Pradesh continues to retain the significant place it has achieved in the Indian Union under Animal Husbandry sector due to the progress achieved under different Livestock Development Projects with the active co-operation and participation of the farmers.

Being predominantly an agricultural State, cattle are playing a prominent role in the socio-economic and cultural life of the people. The State is third in rank with respect to bovine population. When cattle and buffalo population is considered separately Andhra Pradesh stands 7th and 2nd respectively among the States (1966 census) while it stands next only to Rajasthan regarding sheep population possessing 80.44 lakhs comprising of both mutton and woolly type of sheep. We have the highest poultry population in the country totalling 147.15 lakhs. The estimated capital value of various Livestock and Poultry in the State is about Rs. 700 crores and the value of dairy and other Livestock and Poultry products is estimated at Rs. 335.59 crores.

The activities of Animal Husbandry Department have been oriented towards 'increased production' and economic uplift of the farmers particularly the weaker sections with particular emphasis on milk output to make "white revolution" a reality.

Cattle Development:

The two Intensive Cattle Development Blocks, Vijayawada and Hyderabad are steadily progressing and continue to serve the farmers to make a decent living. The cross breeding activity is gaining ground step by step with Holstein Fresian breed in Vijayawada area and Jersey breed in Hyderabad area. The calf crop of both the breeds is on the increase in the respective areas. Steps are being taken to dispose off the Guernsey breed from Visakhapatnam and Srikakulam districts and to introduce Jersey breed. Brown Swiss breed continues to have sway in the East Godavari

district. The farmers have fully understood the benefits of cross breeding which is evident from the fact that the number of cross breed calves is on the increase and that 15,231 calves are born up to 31st March, 1971. A sum of Rs. 87,000 was spent during the year 1971-72 for replacement of the old breeding bulls in all the 13 Centralised Semen Collection Centres in the State with young pedigreed bulls to the extent possible. The Centralised Semen Collection Centre, Rajanagaram has been strengthened with 3 Brown Swiss bulls purchased from Indo-Swiss Project at Munar in Kerala State.

During the year 1971-72 there has been a significant increase in the number of buffalo calves born in the Intensive Cattle Development Block, Vijayawada numbering to 14,359, which is about 27% increase over previous year *i.e.* 1970-71. Likewise there has been an increase in the cross breed calves produced numbering 441 against 405 produced during 1970-71 showing an increase of about 9%. There has been an overall increase in milk production of about 5% during 1971-72 over that of 1970-71. The number of castrations done during the year 1971-72 is also on the increase by 32% which goes a long way in aiding artificial insemination and production of high milk yielding strains and good draught capacity offsprings.

Similarly, there has been a very significant increase in the number of cross bred and Murrah calves in the Intensive Cattle Development Block, Hyderabad registering a percentage of increase of 10% and 5% during the year 1971-72 over that of 1970-71. 922 exotic cross bred calves and 1,452 Murrah calves were born during 1971-72 as against 837 and 1,379 born during 1970-71. Regarding milk production, there has been an increase by about 5% during 1971-72 over that of 1970-71 and that 32,387 litres of milk is being produced in the Intensive Cattle Development Block area per day as against 24,646 litres per day produced during 1970-71. During the year 1971-72 under special telangana development programme an Intensive Cattle Development Block was established at Warangal. The Key Village Centres that were functioning at Ghanpur, Buchannapet, Narasampet and Karimnagar have been merged with the Intensive Cattle

Development Block at Warangal. With the Key Village Centre established at Koilkuntla during 1971-72 there are at present 41 key village centres working in the State.

The State Livestock Farms are functioning for the production of pedigreed stock of breeding bulls while keeping the economy in view. The farms are being reorganised to adopt the system of progeny testing on line with the latest improvements in the breeding programmes. The State Livestock farms have distributed 202 breeding bulls, produced 8,91,627 kgs. of milk and 11,288,196 M.Ts. of fodder grasses.

During the year 1971-72 Progeny testing scheme in Murrah buffaloes has been sanctioned by Government of India at a cost of Rs. 14 lakhs spread over a period of 3 years to be established at the Government Livestock farm, Banavasi and is under implementation during 1972-73.

The Scheme envisages the production and supply of progeny tested Murrah bulls to the various semen banks in the State which will ensure buffalo development on scientific lines for a greater increased milk output in the progeny from year to year. This is a long felt need and I am glad to inform the Hon'ble Members that we have succeeded in bringing this Central Scheme to our State.

By progeny testing is meant, the assessment of the breeding value or the transmitting ability of a bull on the basis of the actual performance of his daughters while comparing their performances in order to assess the value of the bulls as progeny tested bulls. As such it is possible to select the best and then achieve a fairly high rate of genetic gain per year through genetic selection.

The Government Livestock Farm, Chintaladevi with all its stock of Ongole breed of cattle was handed over to Andhra Pradesh Agriculture University for running an All-India Co-ordinated Project of Cattle Development for evolving cross bred cattle suitable to the environment with high milk yield.

A notable feature of the achievement during the year 1971-72 is the receipt of 13 Holstein and 11 Jersey

